# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

★★★★★

గురువారము, 31 ఆగష్టు, 2000
వాల్యూం –VI నంబరు –4
శకసంవత్సరము – 1922, భాద్రం – 9

THURSDAY, THE 31th AUGUST, 2000
VOL -VI, NO.4
9 - BHADRA, 1922 - S.E.

#


**శాసనసభ సచివాలయము**
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.


## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

సభాపతి : శ్రీమతి కె. ప్రతిభా భారతి

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. వి. శర్మ |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( మూడవ సమావేశము : పదహారవ రోజు )

**గురువారము, 31 ఆగష్టు, 2000**

**సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

## విషయ సూచిక


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

2. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

3. జీరో అవర్

4. 2000 – 2001 సం. నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు)
( గ్రాంట్ల కొరకు అభ్యర్థన )

5. ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్

రాష్ట్రంలో వరద పరిస్థితి గురించి.

6. ప్రకటన

కార్య క్రమ సలహా సమితి నిర్ణయము గురించి

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

రాజంపేట నియోజకవర్గంలో పంచాయతీ రోడ్లను తారు రోడ్లుగా చేయుట

ప్రశ్న నెం. 41 (733–జె )

సర్వశ్రీ కాగిత వెంకటరావు(మల్లేశ్వరం), పి. బ్రహ్మయ్య(రాజంపేట్), పి. రఘునాథరెడ్డి(నల్లమడ): గౌరవనీయులయిన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(ఎ) రాజంపేట నియోజక వర్గంలోని పంచాయతీ రోడ్లకు తారు వేసే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా?

(బి) (1) ఆర్ అండ్ బి రోడ్డు నుండి మామడపల్లి (2) బ్రాహ్మణపల్లి నుండి వరదాయపల్లి (3) లేబాక 'ఎక్స్' రోడ్డు నుండి మారడపల్లి రోడ్లను ఆ ప్రతిపాదనలలో చేర్చారా?

(సి) అయితే, ఆ పనులు ఎప్పుడు మొదలు పెడతారు, అవి ఎప్పటికి పూర్తవుతాయి?

**గనులు, భూగర్భ శాఖ మంత్రి ( శ్రీ పి. శ్రీనివాసరెడ్డి).**

(ఎ) లేదండీ.
(బి) లేదండీ.
(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ కాగిత వెంకటరావు:- అధ్యక్షా, మంత్రిగారు అవునండీ, అవునండీ అని సమాధానం చెప్పారు. నాబార్డు నిధులక్రింద ఇంతవరకు ఎన్ని దఫాలుగా ఎన్ని కోట్ల రూపాయలు శాంక్షన్ అయింది? ఎన్ని కిలోమీటర్లు కవర్ అయింది? కృష్ణా జిల్లాలో నాబార్డు సహాయం క్రింద ఎన్ని రోడ్లు ఎక్కడెక్కడ తీసుకున్నారు? మల్లేశ్వరం నియోజక వర్గంలో తీసుకున్నారా, లేదా?

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:- అధ్యక్షా, ఇది కడప మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన ప్రశ్న అయినప్పటికి వారు రాష్ట్ర వ్యాప్తంగా నాబార్డు నిధుల క్రింద ఎన్ని రోడ్లు తీసుకున్నారని అడిగారు. ఆర్.ఎ.డిఎఫ్. క్రింద నాలుగు విడతలుగా రాష్ట్రంలో 708 రోడ్లకు మంజూరు చేస్తే అందులో 4,221 కిలోమీటర్ల రోడ్లు కవర్ అయింది.

డా. ఎం.వి. మైసూరారెడ్డి (కమలాపురం ):- అధ్యక్షా, నాకు తెలిసినంతవరకు రాజంపేట నియోజక వర్గానికి సంబంధించిన ప్రశ్న ఇది. మొదటి ప్రశ్నకు రాష్ట్రం మొత్తం మీద మంత్రిగారు సమాధానం చెబుతున్నారు. ఇదే సాంప్రదాయం అన్ని ప్రశ్నలకు అన్వయిస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు.

మేడమ్ స్పీకర్:- ప్రశ్నకు సంబంధించి జవాబు చెప్పండి.

శ్రీ పి. శ్రీనివాసలరెడ్డి:- ప్రశ్న కడప జిల్లాకు సంబంధించినది మాత్రమే అయినా గౌరవ సభ్యులు అడిగారు కాబట్టి నేను మొత్తం చెప్పాను. కడప జిల్లాలో 34 రోడ్లు శాంక్షన్ అయ్యాయి. ఇంకా 15 రోడ్లు పూర్తి కావలసి వున్నది. ఈ రోడ్ల మీద ఏడు కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది.

శ్రీ పి. బ్రహ్మయ్య:- అధ్యక్షా, కడప జిల్లాలో ఇంతవరకు ఎన్ని రోడ్లు పూర్తి అయ్యాయనే విషయాలన్నీ చెప్పారు. కడప జిల్లా విషయంలో గత అసెంబ్లీ సమావేశంలో 20-7-1999న ఇచ్చిన ఒక ఎస్యూరెన్స్ వున్నది. దాని ప్రకారం ప్రిన్సిపల్ సెక్రటరీ, పంచాయతీరాజ్ వ్రాసిన మెమో పంపుతున్నాను. ఆ ఎస్యూరెన్స్‌లో 7 రోడ్లు వున్నాయి. అవి రాజంపేట నియోజకవర్గానికి వర్తిస్తాయా? ఈ 7 రోడ్లను నాబార్డు నిధులలో మంజూరు చేసి పూర్తి చేస్తారా? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ పి .శ్రీనివాసరెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు బ్రహ్మయ్యగారి ప్రశ్నకు సంబంధించి రాజంపేట నియోజక వర్గంలో వారికి 7 రోడ్లకు ఎస్యూరెన్స్ ఇచ్చారని చెప్పారు. ఈ 7 రోడ్లలో ఒక రోడ్డు ఆర్.ఐ.డి.ఎఫ్-6 క్రింద ప్రతిపాదించడం జరిగింది. మిగతా ఆరు రోడ్లు నెక్స్ట్ ఫేజ్‌లో తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. రఘునాథరెడ్డి:- కడప జిల్లాలో ఎన్ని రోడ్లు నాబార్డు నిధుల క్రింద తీసుకున్నారు? ఎన్ని కోట్లు విడుదల అయ్యాయి? ఎప్పటిలోగ పూర్తి చేస్తారు?

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి(బాలకొండ):- అధ్యక్షా, అక్కడ రోడ్లు నాబార్డు సహాయం క్రింద టేకప్ చేయాలని ఈ ప్రపోజల్స్ పంపించడం జరిగిందని మంత్రిగారు చెప్పారు. నాబార్డు సహాయం క్రింద పంపించే ప్రపోజల్స్‌కు గైడ్‌లైన్స్ ఏమిటి? రోడ్లు ప్రాధాన్యతనుబట్టి నాబార్డుకు పంపుతున్నారా, లేక రాజకీయ ఒత్తిడులవల్ల నాబార్డుకుపంపుతున్నారా? నాబార్డు గైడ్‌లైన్స్

ఏమిటి? ఈ సంవత్సరం నాబార్డు సహాయం క్రింద టేకప్ చేయడానికి బడ్జెట్ ఎంత వున్నది? రెండవది రాష్ట్ర ప్రభుత్వం రాబోయే రెండు సంవత్సరాలలో 1000 కంటే ఎక్కువ జనాభా వున్న ప్రతి ఒక్క గ్రామానికి రెండు సంవత్సరాల లోపల తారు రోడ్డు ప్రొవైడ్ చేస్తామన్నారు. కడప జిల్లా రాజంపేట నియోజక వర్గంలో అనేక గ్రామాలకు తారు రోడ్లు లేవు. అందుచేత ఈ కార్యక్రమాన్ని చేపట్టడానికి నాబార్డు సహాయం తీసుకుంటున్నారా? లేకుంటే ఆ కార్యక్రమాన్ని రాష్ట్ర బడ్జెట్ ద్వారా టేకప్ చేస్తారా?

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:- రాజంపేట నియోజక వర్గానికి సంబంధించి గౌరవ సభ్యులు బ్రహ్మయ్యగారు చెప్పిన 7 రోడ్లు ఆ యొక్క గైడ్‌లైన్స్ ప్రకారంగా తీసుకోవడం జరిగింది. రోడ్లు ప్రాధాన్యతనుబట్టి తీసుకోవడం జరుగుతుందే తప్ప రాజకీయ ప్రాధాన్యత కాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గౌరవసభ్యులు గైడ్‌లైన్స్ గురించి అడిగారు. క్రొత్త రోడ్లు తీసుకున్నప్పుడు ఎక్కువ గ్రామాలుకవర్ అయ్యే విషయం పరిగణనలోకి తీసుకుంటారు. రెండవది సుమారు 5 వేల జనాభా కలిసేటట్లుగా ఆ గ్రామంలో వున్న రోడ్లకు ఈ గైడ్‌లైన్స్ క్రింద ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. రాజంపేట నియోజక వర్గంలో దీని క్రింద వచ్చిన 7 రోడ్లలో ఒక్క రోడ్డు ఆల్‌రడీ ఆర్.ఐ.డి.ఎఫ్-6 క్రింద ప్రపోజ్ చేశారు. మిగతా బ్యాలెన్స్ రోడ్లు నెక్స్ట్ ఫేజ్‌లో తీసుకోవడం జరుగుతుంది.

ఉ. 8.40

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు ప్రాధాన్యతలు ఏవిధంగా ఉండాలనే విషయంలో గైడ్‌లైన్స్ ఫిక్స్ చేసుకున్నామని ఒక ప్రక్క అంటూ, మరొక ప్రక్క స్థానిక సభ్యులు బ్రహ్మయ్య గారు ఇచ్చిన ఏడు రోడ్లలో ఒక రోడ్డు తీసుకున్నాం, ఇంకా ఆరు రోడ్లు రాబోయే రోజుల్లో తీసుకుంటున్నామని అంటున్నారు, ఆ ఏడు రోడ్లు ఏవి? వాటిలో బ్రహ్మయ్యగారు చెప్పిన రోడ్డే ప్రభుత్వానికి ప్రాధాన్యతగా కనిపించిందా? గైడ్‌లైన్స్‌లో ఫిక్స్ అయిందా? ఆ ఏడు రోడ్లలో ఏ వూరిలో ఏరోడ్డు తీసుకున్నారో చదవండి.

శ్రీ పి .శ్రీనివాసరెడ్డి:- రాజంపేట నియోజకవర్గానికి సంబంధించి వారు ప్రతిపాదించి ఏడు రోడ్లలో ఆర్ఐడిఎఫ్-6 క్రింద బొబ్బిలి టు టంగుటూరు సి.బి. రోడ్డు , మంటపల్లి వయా గుండూరు రోడ్డు -లెంగ్త్ 3.2 కి.మీ.

డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి (పులివెందుల):- నాకు తెలిసినంతవరకు రాజంపేట నియోజకవర్గంలో బొబ్బిలి అనే ఊరు లేదు.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:- బొబ్బిలి కాదు, మంటపల్లి వయా గుండూరు - తారు రోడ్డు పొడవు 3.2 కి.మీ . అని ఆ రోడ్లు చదువుతాను. రాజంపేట నియోజకవర్గంలో బాంబే ఎన్.ఎల్.ఆర్. ఆర్ అండ్ బి నుంచి బ్రాహ్మణపల్లి వరకు, వి.బి ..రోడ్డు టు ఇబ్రహీం పేట, సి.బి.రోడ్డు మంటపల్లి వయా గుండూరు, రాజంపేట-కదిరి రోడ్డు టు వరదాయపల్లి, రాజంపేట టు చిట్వేల్ రోడ్డు, అతిరాల రింగ్‌రోడ్డు, లేబాక ఎక్స్ రోడ్ టు మారడపల్లి వయా ఎర్రచెరువుపల్లి, ఎం .ఐ రోడ్ కి.మీ 35/6 టు బాలక్రిష్ణాపురం టు టి.వి. పురం .

## మహబూబ్‌నగర్ జిల్లాలో అక్రమ గనుల త్రవ్వకం

క్వశ్చన్ నెం . 42 (46)

సర్వశ్రీ డా .ఎం .వి.మైసూరా రెడ్డి(కమలాపురం), జె.సి దివాకర రెడ్డి(తాడిపత్రి), కె.ఆర్. సురేష్‌రెడ్డి, శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి(వెంకటగిరి), శ్రీ కన్నా లక్ష్మీనారాయణ(పెదకూరపాడు): గౌరవ నీయులైన గనులు మరియు భూగర్భశాఖా మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) ప్రభుత్వ ఉత్తర్వులు ఖాతరు చేయకుండా మహబూబ్‌నగర్ జిల్లాలో అక్రమంగా గనుల త్రవ్వకాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్న విషయం నిజమేనా?

బి) ప్రభుత్వం కోట్లాది రూపాయలు నష్టపోతున్నప్పటికీ ప్రభుత్వ అధికారులు వీటి గురించి ఏ చర్య తీసుకోవటం లేదన్న విషయం కూడా నిజమేనా?

సి) అయితే ఈ అక్రమ త్రవ్వకాలను నిరోధించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**గనులు, భూగర్భ శాఖ మంత్రి ( శ్రీ పి. శ్రీనివాసరెడ్డి).**

ఎ) లేదండీ
బి) లేదండీ
సి) ఈప్రశ్నకు తావు లేదు.

డా.ఎం .వి .మైసూరారెడ్డి:- మేడమ్, పాపం మంత్రిగారు అన్నీ లేదండీ, లేదండీ అని అంటున్నారు . పిల్లి కళ్లు మూసుకుని పాలు త్రాగుతూ ప్రపంచం చూడలేదని అనుకున్నట్లు ఉంది. అక్రమ మైనింగ్‌తో ఖజానాకు గండి అని రైల్వే యార్డు ప్రక్కన క్వార్ట్జ్ మెటీరియల్ అంతా తోలినది ఫోటోలతో సహా 25.12.98 నాడు ఈనాడు పేపర్లలో వచ్చింది. తలకొండపల్లి మండలం,చీపునూతల గ్రామ పరిధిలోని బయ్యన్నపలుగు ప్రాంతంలో నాణ్యత గల క్వార్ట్జ్ సర్వే నెం .22 భూమిలో త్రవ్వకాలకు పర్మిషన్ తీసుకున్నారు. తీసుకున్న ఆ సర్వే నెంబర్ కాకుండా ఎక్కడైతే ఖనిజం బాగా వుందో అక్కడ వంద ఎకరాల్లో ఖనిజాలను మైనింగ్ చేస్తున్న మాట వాస్తవమా? ఆ ఖనిజాలు అరబ్, మలేషియా దేశాలకు అక్రమంగా ఎగుమతి చేస్తున్న మాట వాస్తవమా? అయినచో ఖజానాకు ఏమాత్రం గండి పడింది?

శ్రీ పి.శ్రీనివాసరెడ్డి:- గౌరవసభ్యులు ఏ జిల్లా అని చెప్పలేదు. గౌరవ సభ్యులు లేదండీ అని నేను అన్నానని అన్నారు, పెద్ద ఎత్తున అక్రమంగా మైనింగ్ కొనసాగుతున్న విషయం నిజమేనా అని అడిగారు, దానికి లేదని చెప్పాను. గౌరవ సభ్యులకు మనవి చేసేదేమంటే, ఎక్కడైనా అక్రమంగా మైనింగ్ జరిగినట్లుంటే వాటి మీద వెంటనే చర్య తీసుకుంటున్నాము . గౌరవ సభ్యులు వారి దృష్టికి వచ్చినవి ఈ సభలో తెలియజేస్తే అలాంటి వాటి మీద చర్య తీసుకోవడం జరుగుతుంది.

డా .ఎం . వి .మైసూరారెడ్డి:- నేను మహబూబ్‌నగర్‌కు సంబంధించి ప్రశ్న వేశాను. అందులో రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన మంత్రి బంధువులను, అనుచరులను మైనింగ్ తీసుకునే దాంట్లో సభ్యులైన మాట వాస్తవమేనా? నేను ఇంతకు ముందు చెప్పిన అక్రమ రవాణా మీద చర్యలు తీసుకున్నారా? ఎవరి మీద చర్యలు తీసుకున్నారు? పెద్ద ఎత్తున జరగలేదని అన్నారు, చిన్న ఎత్తున జరుగుతున్నట్లే లెక్కాచారం అవుతున్నది. చిన్న ఎత్తున జరుగుతున్నా, ప్రభుత్వ ఖజానాకు నష్టం, నష్టమే కదా. వీటికి సమాధానాలు చెప్పాలి. మంత్రిగారు ఈ సమాధానం గురించి సక్రమంగా స్టడీ చేసివచ్చినట్లు లేదు.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు స్పెసిఫిక్‌గా చెప్పారు, తప్పనిసరిగా విచారణ జరిపి చర్య తీసుకోవడం జరుగుతుంది .

డా .ఎం .వి.మైసూరారెడ్డి:- నేను స్పెసిఫిక్‌గా అడిగిన దానిమీద సమాధానం రాలేదు. సాక్ష్యాలు వున్నాయి, అక్రమంగా మైనింగ్ జరుగుతున్నదా, లేదా? అక్రమంగా పెద్ద ఎత్తున ఎక్స్‌పోర్టు అవుతున్నదా, లేదా అనే సమాచారం కూడా మంత్రిగారు చెప్పలేక పోతే ఎలా?

శ్రీ పి .శ్రీనివాసరెడ్డి:- అధ్యక్షా, మేము లీజులను గ్రాంట్ చేసే సమయంలో ఏరియా బౌండరీస్‌ను ఫిక్స్ చేస్తాము. ఈ ఫిక్స్ చేసిన ఏరియాల్లోనే గాకుండా వేరే చోట్ల మైనింగ్ చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం . ఇప్పటివరకు యిలాంటి కేసులు బుక్ చేశాం . కొంత పెనాల్టీ వసూలు చేశాము. సభ్యులు స్పెసిఫిక్‌గా ఒక ఏరియా గురించి చెబుతున్నారు, అయితే వేగ్‌గా కాకుండా ఏమంత్రిగారి బంధువులో చెప్పినట్లయితే అది కూడా విచారణ చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

డా .ఎం .వి .మైసూరారెడ్డి:- విదేశాలకు ఖనిజాలు ఎగుమతి అవుతున్నాయా లేదా అని అడిగితే, ఆ సమాధానం కూడా మంత్రిగారి వద్ద లేకుంటే ఎలా? మహబూబ్ నగర్ జిల్లాలో మైన్స్ వున్నాయా? లేదా?

శ్రీ పి .శ్రీనివాసరెడ్డి:- మహబూబ్‌నగర్ జిల్లాలో మెటల్ వగైరాలతోబాటు క్వార్ట్జ్ ఫెల్సిఫర్ లభ్యమవుతున్నాయి, అక్కడ నుంచి లీజుకు తీసుకున్న వ్యక్తులు వ్యాల్యూ అడిషన్ చేసి ఎగుమతి చేసిన మాట వాస్తవమే .

ఉ.8.50

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి: గనుల శాఖామాత్యులు గారు గనుల లీజు ద్వారా రాష్ట్రానికి ఆదాయం పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారు అనడంలో ఏ మాత్రం అనుమానం లేదు. ఇటీవల జిల్లాల వారీగా పర్యటించి, శాసనసభ్యుల్ని ఆహ్వానించి, సమావేశాల్ని ఏర్పాటుచేశారు. చాల సంతోషం . కాని ఆదాయం పెంచాలనే ఆతురతలో మహబూబ్‌నగర్ జిల్లాలో అతి విలువైన ఫిలీసీఫర్ క్వార్ట్జ్ అనే ముడి పదార్థాన్ని కల్వకుర్తి వద్ద ఒక కంపెనీకి, కొత్తకోట వద్ద ఒక కంపెనీకి, బాలానగర్ రైల్వే స్టేషన్ ప్రక్కన మరొక కంపెనీకి అతి తక్కువ ధరకు లీజుకు ఇచ్చిన సంగతి యదార్థమేనా, కాదా? అలాగే,ఇప్పుడే మైసూరారెడ్డిగారు చెప్పారు. అయినా, నేను ఇప్పుడు అడగబోయే ప్రశ్నకు అయినా మంత్రిగారి ద్వారా జవాబు ఇప్పించవలసిందిగా కోరుతున్నాను. చంద్రబాబునాయుడిగారి గ్రామం అయిన నారావారిపల్లిలో పుట్టి, నెల్లూరు జిల్లాలో మా ప్రాంతం వరకు ప్రవహించే స్వర్ణముఖి నదిలో స్వర్ణ తుల్యమైన ఇసుకను మద్రాసు నగరానికి తరలిస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? దీని వల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి పడటమే కాకుండా, నదీ పరివాహక ప్రాంతంలో భూగర్భజలాలు అడుగంటి, ఆ ప్రాంత రైతులకు అన్యాయం జరుగున్న సంగతి ప్రభుత్వానికి తెలుసా? అయినచో, ఏ చర్యలు తీసుకోదలిచారా?

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి: మహబూబ్‌నగర్‌జిల్లా లో క్వార్ట్‌జ్ మరియు ఫిలిసీఫల్ లీజు విషయంలో గౌరవ సభ్యులడిగారు. బాలానగర్ మండలం, గుంటాపూర్ అనే గ్రామంలో క్వార్ట్‌జ్ అండ్ ఫిలాసీఫర్‌కు రెండు ఎకరాలను లీజుకిచ్చాం వసుంధర మినరల్స్‌కు . అదే విధంగా రెండవ లీజు బురుగుల విలేజ్, షాద్‌నగర్ మండలంలో ఆరున్నర ఎకరాలను జి.తాటేశ్వర్ అనే వ్యక్తికి లీజుకిచ్చాం . అదే విధంగా మూడవ లీజును బాలానగర్ మండలం, గౌతాంపూర్‌లోనే 5 ఎకరాల 25 గంటలను వసుంధర మినరల్స్‌కు ఇచ్చాం . నాలుగవ లీజును అదే గ్రామంలో వసుంధర మినరల్స్‌కు 2 ఎకరాలను లీజుకిచ్చాం . ఇక వారు రెండవ ప్రశ్న

వేశారు . ఇసుక విషయంకు సంబంధించి వేరే ప్రశ్న వేస్తే బాగుంటుంది . ప్రస్తుతం ఇసుకకు సంబంధించిన మైనింగ్‌ను పంచాయితీరాజ్‌కు బదిలీ చేయడం జరిగింది. కాబట్టి ఇసుక వ్యహారం ప్రస్తుతానికి మైనింగ్‌శాఖతో ఎటువంటి సంబంధం లేదు.

డా.ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్): అధ్యక్షా, అక్రమ త్రవ్వకాల వల్ల మహబూబ్‌నగర్ జిల్లాకు రావలసిన వాట సక్రమంగా రాకపోవడం వల్ల నష్టం జరుగుతున్నది. మహబూబ్‌నగర్ జిల్లాను, కర్నూలు జిల్లాను విడదీసేది తుంగభద్ర నది .తుంగభద్ర నదిలో అర్ధ భాగం మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించింది అయినా, మహబూబ్‌నగర్ జిల్లాలో ఇసుక మైనింగ్ విషయంలో ఒక బ్లాకెంట్ బ్యాన్ పెట్టేశారు. మంత్రిగారు చెప్పారు, స్వయంగా మా జిల్లా మంత్రిగారు కూడ ప్రకటించారు. ఇసుక ఫెర్రింగ్ చేయవద్దని చెప్పారు . అయితే కర్నూలు జిల్లాలో పర్మిషన్ ఇవ్వడం వల్ల అక్కడ ఆక్షన్ వేసుకోవడం వల్ల, ఆ ప్రాంత గ్రామాలకు సీనరేజ్ సెస్ వస్తుండటం వల్ల ఆ గ్రామాలన్నీ డెవలప్ అవుతున్నాయి. అయితే ఇక్కడి పట్టా భూముల్లోకి అవతల వాళ్లు వచ్చి ఇసుకను తరలించుకుపోతున్నారు. దాని వల్ల మహబూబ్‌నగర్ జిల్లాకు నష్టం జరుగుతున్నది. జిల్లాకు నష్టం జరుగుతన్నది. మీరు ఒక జి.ఓ ఇష్యూ చేశారు . జిల్లాపరిషత్ ఛైర్మన్‌ను మిగతా వారిని మెంబర్స్‌గా వేశారు. అయితే ఇప్పుడు జిల్లా పరిషత్ ఛైర్మన్‌లు లేరు కనుక, కలెక్టరుకో, డి.పి.ఓ కో ఎవరికో పర్మిషన్ ఇచ్చారు . అయితే మీరిచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్ వల్ల వాళ్లు బ్లంట్‌గా రిజక్టు చేస్తున్నారు. కాబట్టి ఈ నష్టాన్ని వెంటనే పూడ్చడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారు? ఉదాహరణకు, సరళా సాగర్ అనే రిజర్వాయరు ఉంది . అందులో 2 టి.ఎం .సి .ల వరకు నీటిని నిలువ చేసుకోవచ్చు . అయితే ఈ శాండ్ సిల్ట్ వల్ల, మడ్ సిల్ట్ కాదు, పూడికల వల్ల ..752 టి.ఎం .సి .ల నీటిని కూడ ఈనాడు నిలువచేసుకోలేకపోతున్నాం . కాబట్టి ఇటువంటి ప్రాంతాలను ఐడింటిఫై చేసి, శాండ్ ఫెర్రింగ్ చేయడానికి మీరు అవకాశం ఇస్తారా? మంత్రిగారిని సెలవు ఇవ్వమని కోరుతున్నాను . సంబంధిత కలెక్టరుకు కాని, సంబంధిత అధికారికి కాని వెంటనే మీరు ఇన్‌స్ట్రక్షన్స్ జారీ చేస్తారా?

శ్రీ పి .శ్రీనివాస రెడ్డి: నేను ఇప్పుడే చెప్పాను. సాండ్ కు సంబంధించి ప్రస్తుతానికి పంచాయితీరాజ్‌కు బదలాయించడం జరిగింది. మైన్స్ మినిస్టర్‌గా అక్కడ తీసుకోవలసిన చర్యలు ఏమీ ఉండవు . పంచాయితీరాజ్‌కు అప్పగించిన తరువాత జిల్లా లెవల్‌లో కమిటీని వేశారు. ఆ కమిటీ ఆ జిల్లాకు సంబంధించి సాండ్ వేలం వేయాలా వద్దా అని నిర్ణయం తీసుకుంటుంది.

డా.ఆర్ .రవీంద్రనాథ్ రెడ్డి: కమిటీలు లేనప్పుడు ఏమి చేయమంటారు?

మేడమ్ స్పీకర్: మీరు స్పెసిఫిక్‌గా అడిగితే, మంత్రులు జవాబు చెప్పడానికి వీలుంటుంది.

డా.ఆర్.రవీంద్రనాథ్‌రెడ్డి: నేను స్పెసిఫిక్‌గానే అడిగాను. సరైన సమాధానం రానంతవరకు క్వశ్చన్ వేయడంలో అర్థం ఏమీ లేదు. మీరు పంచాయితీరాజ్ శాఖకు బదిలీ చేశామన్నారు . ఇప్పుడు జిల్లా పరిషత్ ఛైర్మన్లు లేరు . కాబట్టి డి.పి.ఓ .లకు అధికారం ఇచ్చామన్నారు. అయితే మీరు ఒకసారి మా జిల్లాకు వచ్చి, లారీలన్నింటిని సీజ్ చేసి, ఇసుకను ఫెర్రింగ్ చేయవద్దని ఒక బ్లాకెంట్ బ్యాన్ ఇష్యూ చేశారు. అదే విధంగా మా జిల్లా మంత్రిగారు కూడ జిల్లాలో ఎక్కడా ఇసుక ఫెర్రింగ్ చేయవద్దని క్లియర్‌గా చెప్పారు. దానిని ఆధారంగా చేసుకుని డి.పి.ఓ .లు గాని, ఇతర అధికారులు గాని పర్మిషన్ ఇవ్వడానికి భయపడుతున్నారు. దాని వల్ల జిల్లాకు నష్టం జరుగుతున్నది. సాండ్ ఉన్న గ్రామాలకు దాని వల్ల సీనరేజ్ సెస్ రాకపోవడం వల్ల ఈనాడు కనీసం కరెంట్ బిల్లులు కూడ కట్టుకోలేని పరిస్థితి ఉంది. మరోప్రక్క ఇటువంటి గ్రామాల నుండి కర్నూలు నుండి వచ్చిన వాళ్లు ఇసుకను తన్నుకుపోతున్నారు, తీసుకొనిపోతున్నారు. కాబట్టి దాని మీద మీ ఇన్‌స్ట్రక్షన్స్ ఏమిటి?

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులకు మీ ద్వారా ఇంతకు ముందే తెలియపరిచాను. ఇసుక ఫెర్రింగ్ అనేది మైనింగ్ శాఖతో సంబంధం లేకపోయినప్పటికీ, చెపుతున్నాను. జిల్లా పరిషత్ ఛైర్మన్ అధ్యక్షతన ఒక కమిటీని వేయడం జరిగింది.

అందులో జాయింట్ కలెక్టరు మెంబర్‌గా, డి.పి ఓ కన్వీనర్‌గా, ఆ జిల్లాలో ఉండే ఒక సర్పంచ్ , మండల పరిషత్ అధ్యక్షుడు, ఎ.డి.ఎం . లు సభ్యులుగా ఉంటారు.అయితే జిల్లా పరిషత్ ఛైర్మన్ ఇప్పుడు లేరు కాబట్టి ఆ జిల్లాకు సంబంధించి న కలెక్టరులే స్పెషల్ ఆఫీసర్లుగా ఉన్నారు కాబట్టి, ఆ హోదాలో వారు కమిటీతో చర్చించి, ఆ యొక్క ఏరియా లీజుకివ్వాలా, వద్దా అని నిర్ణయం తీసుకోవడం వారి పరిధిలోకి వస్తుంది. కాబట్టి దాని గురించి మళ్లీ గవర్నమెంట్ నుండి స్పెసిఫిక్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వవలసిన అవసరం లేదు . జిల్లా లెవల్‌లో నిర్ణయం తీసుకోవడానికి అవకాశం ఉంది.

SRI K.R. SURESH REDDY : Madam Speaker, the question pertains to illegal mining. మినిస్టర్‌గారు జరగడం లేదని చెప్పారు. అయితే గతంలో జరిగిన అవకతవకల గురించి పేపర్‌లో వచ్చిందని చెప్పాం . ఆ పేపర్ కట్టింగ్‌ను మినిస్టర్‌గారికి పంపిస్తాం . దానిపైన విచారణ జరిపి , ఎన్ని రోజుల్లో మాకు సమాధానం చెపుతారు? అది ఒకటి. రెండవది, మహబూబ్‌నగర్ జిల్లా ఈ రాష్ట్రంలో చాల వెనుకబడిన జిల్లా . అక్కడ మైనింగ్ జరిగితే, దాని నుండి కొంత పర్సంటేజ్ సీనరేజ్ రూపంలో సెస్ వస్తుంది, దానిని ఆ జిల్లా అభివృద్ధికి కేటాయించడానికి అవకాశం ఉంటుంది. అయితే ఇల్లీగల్ మైనింగ్ వల్ల ఆ జిల్లాకు రావలసిన వాటా రావడం లేదు .ఈ రోజున మీరు అఫీషియల్‌గా సెస్‌ను ఏదయితే ఆ జిల్లాకు కేటాయిస్తున్నారో, ఆ అమౌంట్ ఎంత? What is the amount per year that is collected from Mahaboobnagar Dist. మూడవది, since the district is the most backward one, ఆ జిల్లాకు మీరు అలాట్ చేసే వాటాను పెంచడానికి ప్రతిపాదన ఏదైనా ఉందా? మీరు వసూలు చేసే సీనరేజ్‌లో నుండి ఆయా స్థానిక సంస్థలకు ఇచ్చే వాటాను పెంచడానికి ఏదైన ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఉందా?

ఉ .9.00

శ్రీ పి.శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, సురేష్‌రెడ్డిగారు మాట్లాడుతూ, న్యూస్ పేపర్ కట్టింగ్ గురించి చెపుతూ ఒక స్పెసిఫిక్ ఇష్యూ పైన ఏన్ని రోజుల్లో చర్య తీసుకొంటారు అని అడిగారు . త్వరలోనే అంటే 15 రోజుల్లో విచారణ జరిపి, దానిపైన తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియపరుస్తున్నాను. రెండవది, మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి గత 5 సంవత్సరాల ఆదాయాన్ని పోల్చుకుంటే, మేజర్,మైనర్ మినరల్స్ కలుపుకొని, 1996-97 లో 92 లక్షల 45 వేలు రూ.లు ఆ జిల్లాకు మైనింగ్ డిపార్టుమెంట్ ద్వారా వచ్చింది. 1997-98 1 కోటి 5 లక్షలు, 1998-99లో 1 కోటి 77 లక్షలు, 1999-2000 లో 1 కోటి 87 లక్షలు, ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి ఆగష్టు వరకు 86 లక్షల,17 వేల రూ.లు ఆ జిల్లాకు ఈ మైనింగ్ ద్వారా వసూలు చేయడం జరిగింది. స్థానిక సంస్థలకు మాత్రం మేజర్ మినరల్స్‌తో సంబంధం ఉండదు. కేవలం మైనర్ మినరల్స్ నుండి వచ్చిన ఆదాయాన్ని మాత్రమే స్థానిక సంస్థలకు పంచడం జరుగుతుంది. 37.5 శాతం గ్రామ పంచాయితీకి, 37.5 శాతం మండల పరిషత్‌లకు, 20 శాతం జిల్లా పరిషత్‌లకు ఆ విధంగా ప్రపోర్షనేట్‌గా ఆదాయాన్ని పంచడం జరుగుతుంది

శ్రీ కె.ఆర్ .సురేష్‌రెడ్డి: మినిస్టర్‌గారు ఎంత పర్సంటేజ్ అలాట్ చేస్తున్నదీ చెప్పారు . అలాట్ చేస్తామంటున్నారు కాని చేయడం లేదు . గత రెండు సంవత్సరాలుగా మీరు ఎంత అలాట్ చేశారో డిటేల్స్ చెప్పండి.

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, మేజర్, మైనర్ మినరల్స్‌కు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 26 కోట్ల రూపాయలు ఈ పద్దు క్రింద గ్రామ పంచాయితీలకు, స్థానిక సంస్థలకు బదిలీ చేయడం జరిగింది.

శ్రీ ఎన్. నర్సింహయ్య(నక్రెకల్): అధ్యక్షా, గనుల త్రవ్వకం ద్వారా కోట్లాది రూపాయల ఆదాయం వచ్చే విషయంలో దుర్వినియోగం అవుతున్న విషయం వాస్తవం కాదని ఒక వైపు నుండి మంత్రిగారు సమాధానం ఇస్తున్నారు. కాని నల్గొండ జిల్లాకు సంబంధించి ప్రత్యేకంగా ఈ ఇసుక తరలింపులో అనేక రకాల అవకతవకలు జరగడం వల్ల మధ్యదళారీలు బాగుపడుతున్నారు.

సర్పంచ్‌లను మెంబర్స్‌గా పెట్టామనే సాకుతో అధికారులు కూడ అవకతవకలకు పాల్పడుతున్నారు. మా జిల్లాలోని షాసీనాబాద్ మండలంలో యల్లయ్య అనే సర్పంచ్ మీద 107 సెక్షన్ క్రింద కేసు పెట్టించారు. ఇసుకను వేరేవాళ్లు తరలిస్తున్నందుకు ఆయన మీద కేసు పెట్టారు. ఇసుక మైనింగ్‌లో బ్యాన్ పెట్టామని చెపుతున్నారు. కాని మా జిల్లా నుండి వందలాది లారీల ఇసుక హైదరాబాద్‌కు పోతున్నాయి.

రెండవది, లోకల్ బాడీస్‌కు రావలసిన అమౌంట్ రాక అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా? అవినీతి విషయంలో వార్తా పత్రికలు పెద్దఎత్తున హైలైట్ చేస్తూ వార్తలు వ్రాయడం జరిగింది. 'దేశం దొరలకు ముగ్గురాళ్ల ధారదత్తం' ,' 73 మంది కార్మికుల సస్పెన్షన్, మంగంపేటలో ఉద్రిక్తత' ,' కొణిజర్ల కొరండం రాళ్లు రాజస్థాన్‌కు రవాణ', ' అక్రమ త్రవ్వకాల్లో అధికార పార్టీ నేతల అభయ హస్తం ', ' రాజస్థాన్ మార్కెట్‌లో అమ్మకాలు, రాజమార్గాల ద్వారా రవాణా' అని 'ఈనాడు' పత్రికలో వచ్చాయి.

మేడమ్ స్పీకర్: అది పంపించండి.

శ్రీ ఎన్.నర్సింహయ్య : 'తూర్పు ఏజెన్సీ ప్రాంతం నుండి శ్రీలంకకు పోయిన రంగు రాళ్ల వ్యాపారం, పట్టించుకోని ప్రభుత్వం, దళారీల పాలవుతున్న కోట్లాది రూపాయలు'. ఈ విధంగా వ్రాయడం జరిగింది. గనుల అవినీతిని వెలికి తీస్తామని మంత్రిగారు చెపుతున్నారు. గనుల్లో విపరీతమైన అవినీతి జరుగుతున్నది. 11 జిల్లాల్లో బంగారం, వజ్రం నిక్షేపాలు ఉన్నా, అధికారుల నిర్లక్ష్యం వల్ల సరైన ఆదాయం రావడం లేదని మంత్రిగారే ఒకప్పుడు అన్నారు. ఈ అన్నింటి మీద మంత్రిగారు స్పెసిఫిక్‌గా ఏమైన చర్యలు తీసుకొంటారా? కోట్లాది రూపాయాల ఆదాయం రాకపోవడం వల్ల, ఆ మేరకు ప్రజల మీద భారం వేస్తునారు , ప్రజల్ని క్రుంగదీస్తున్నారు.

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్(డోర్నకల్): లోగడ ట్రైబల్ ఏరియాకు చెందిన శాసనసభ్యులతో మంత్రిగారు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసినపుడు మంత్రిగారి దృష్టికి, వాళ్ల ఎం .డి . దృష్టికి తీసుకొనివెళ్లడం జరిగింది. మా నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ జరుగుతున్నది, దయచేసి విజిలెన్స్‌ను పంపించి, వెరిఫై చేయించమని చెప్పాను. దానిని వాళ్లు మరచిపోయినట్లున్నారు. అక్రమ లీజుదార్లపై వీరికి ఎందుకు అంత ప్రేమో అర్థం కావడం లేదు . మీరు మీ విజిలెన్స్‌ను పంపించి, వెరిఫై చేయించేందుకు చర్యలు తీసుకొంటారా?

రెండవది, గ్రామ పంచాయితీలకు ప్రభుత్వం నుండి రావలసిన సెస్ జమ కావడం లేదు. గత అయిదేళ్ల నుండి జమ కావడం లేదు. దయచేసి వాటిని ఇప్పిస్తారా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : మేడమ్ స్పీకర్, ఈ క్వశ్చన్‌తో సంబంధం లేకపోయినప్పటికీ, మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను.ఇసుక క్వారీయింగ్‌ను పంచాయితీరాజ్‌కు బదలాయించిన తరువాత, ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ అనే సిస్టమ్ పెట్టారు . దాని వల్ల లా అండ్ ప్రాబ్లమ్‌తోపాటు అనేక రకాలైన ప్రాబ్లమ్స్ వచ్చాయి. దాని గురించి మేము డిడిఆర్‌సిల్లో కూడ చర్చించడం జరిగింది. దీనివల్ల పోలీసు డిపార్టుమెంటు కూడ ఇంటర్‌ఫియర్ అయి, రన్నింగ్ రేస్ పెట్టవలసివన పరిస్థితి ఏర్పడింది. ఆ సిస్టమ్ మార్చాలని చెప్పి గుంటూరు జిల్లా కలెక్టరు ప్రభుత్వానికి ఏదైనా ప్రతిపాదన పంపించారా? పంపిస్తే, దాని మీద మీరు ఏమి యాక్షన్ తీసుకొన్నారు? గుంటూరు జిల్లాలో అన్ని రీచెస్‌కు ఈనాడు ఆక్షన్ జరగకపోవడం వల్ల కోట్లాది రూపాయల నష్టం వస్తున్నది. కంట్రాక్టర్లందరూ రింగ్‌గా తయారయి, ప్రభుత్వానికి రావలసిన కోట్లాది రూపాయల ఆదాయానికి

గండి కొడుతున్నారు . అది మంత్రిగారి దృష్టికి వచ్చిందా? వస్తే దాని మీద ఏమి చర్యలు తీసుకున్నారో తెలియచేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పి.రాములు(అచ్చంపేట్): మహబూబ్‌నగర్ జిల్లాలోని నా నియోజకవర్గం అచ్చంపేటకు సంబంధించి వంగూర్ మండలంలోని దిండిచింతపల్లి గ్రామంలో గతంలో ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పట్టాలివ్వడం జరిగింది . అట్టి భూమిని ఈ మధ్య కాలంలో కొంత మంది గనుల యజమానులకు, ఆ భూమిని సర్వే చేయించి,పేదలకు ఇచ్చిన పట్టా భూమిని క్యాన్సిల్ చేసి, లీజుకు ఇచ్చిన మాట వాస్తవమేనా? ఇచ్చినట్లయితే అది నిబంధనల మేరకే జరిగిందా? ఒకవేళ ప్రభుత్వం ఆ పట్టా భూముల్ని క్యాన్సిల్ చేసినట్లయితే, వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరిగిందా? ఒకవేళ ప్రభుత్వం ఆ భూమిని లీజుకిచ్చినట్లయితే, ఆ భూమిలో ఎటువంటి నిక్షేపాలు ఉన్నాయో, వాటన్నింటికి సంబంధించి లీజుకివ్వడం జరిగిందా?

మహబూబ్‌నగర్ జిల్లా కరవుకాటకాలకు నిలయం . అయితే అటువంటి జిల్లాలో ఇసుక తరలింపుపై నిషేధాన్ని విధించినందువల్ల నష్టం జరుగుతున్నది. వందలాది లారీలు డిండి రివర్ నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేయడం జరుగుతున్నది . అధికారులకు మేము తెలియచేస్తే, వారిలో ఎటువంటి స్పందన లేదు . అక్కడ ఎ..డి.ఎం .ఉన్నా, అతను కూడ ఏమీపట్టించుకోవడం లేదు . వందలాది లారీల ఇసుకను శ్రీశైలం ప్రాజెక్టు దగ్గరకు తీసుకొనిపోతున్నారు . దాని మీద ఏలాంటి సెస్ రావడం లేదు. దయచేసి వీటికి సమధానం చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు నర్సింహయ్యగారు, రెడ్యానాయక్‌గారు, లక్ష్మీనారాయణగారు జనరల్‌గా అడిగారు. ఈ క్వశ్చన్ మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించినది . కాబట్టి వారు ఇంకొక విధంగా అడిగినట్లయితే, వారి ప్రశ్నలకు సమాధానం చెపుతాను .
ఉ.9.10

అదే విధంగా గౌరవ సభ్యులు రాములు గారు ప్రత్యేకంగా పట్టా గురించి అడిగేరు. ప్రత్యేకంగా భూమిని లీజుకి ఇచ్చే ముందు పట్టాదారు కన్‌సెంట్ తీసుకున్నాక గాని లీజుకి ఇవ్వడం జరగదు. పట్టాదారు కన్‌సెంటు లేకుండా ఇవ్వడం జరగదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- అధ్యక్షా, మళ్లీ మేము క్వశ్చను వేయడం, అది రావడం జరుగుతుందో లేదో తెలియదు. ముఖ్యంగా, క్వశ్చనుకు ఆన్సరు పంపుతారేమోనని అడుగుతున్నాను. గుంటూరు జిల్లాలో ఇసుక క్వారీల గురించి పేపర్సులో చాలా ' వరస్ట్' గా రాశారు. దాని మీద ప్రభుత్వాన్ని కూడా కలెక్టరు గారు క్లారిఫికేషను అడగటం జరిగింది ప్రభుత్వం నుంచి రెస్పాన్సు లేదు. డిడిఆర్‌సి మీటింగులో శ్రీహరి గారున్నారు. యాక్షను తీసుకోమన్నారు గాని తీసుకోలేదు. ఆక్షన్సు జరగడం లేదు. '' ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్‌డ్ '' సిస్టం పెట్టాక '' లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెం '' ఏర్పడి ఎంతోమంది రౌడీలు, గూండాలను కాంట్రాక్టర్లు ఆశ్రయించి, పోలీసులు కూడా ఇంటర్‌ఫియరై, రన్నింగ్ రేస్ పెడుతున్నారు. ఎవరైతే పరుగెడుతున్నాడో వారి వెనక పరుగెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరి ఈ విషయం ప్రభుత్వం దృష్టిక వచ్చేక ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ పి . శ్రీనివాసరెడ్డి :- గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్న గుంటూరు జిల్లాకు సంబంధించింది. మరియు ఇసుక అనేది మైనింగ్‌కు సంబంధించి కాదని చాలాసార్లు చెప్పాను. అయినప్పటికీ దానిని గురించి వేరే సమాధానం గౌరవ సభ్యులకు పంపుతాను.

శ్రీ పి రాములు :- అధ్యక్షా, నాకు సరైన సమాధానం రాలేదు. సూటిగా అడుగుతున్నాను. అక్రమ ఇసుక పై రూ. 500 లేక 600 పెనాల్టీ వేసి అధికారులకు విడిచిపెడుతున్నారు. దానిని వారు రూ.6000 లేక 7000 లకు అమ్ముతున్నారు. ఈ విధంగా ఎన్ని లారీలను సీజ్ చేశారు? ఎంతమందికి పెనాల్టీలు వేశారు? ఎన్ని లారీలు కోర్టుకు వెళ్లాయి? అదే విధంగా ...

మేడమ్ స్పీకర్ :- మీ ప్రశ్న మంత్రి గారికి పంపించండి.

## సత్యం కమిటీ సిఫారసుల ప్రతికూల ప్రభావం

ప్రశ్న నెం . 43 (747)

సర్వశ్రీ డి . ఉమామహేశ్వరరావు(నందిగామ), గద్దె బాబూరావు(చీపురుపల్లి), శీతంశెట్టి వెంకటేశ్వరరావు(ఎల్లవరం), ఎన్. ఆంజనేయులు(ఎల్లారెడ్డి), శ్రీమతి పి. వరలక్ష్మి, శ్రీ ఎ.వి. సూర్యనారాయణరాజు(రాజోల్) : గౌరవనీయులైన చేనేత, జౌళి పరిశ్రమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ. సత్యం కమిటీ సిఫారసుల అమలును ఉద్దేశిస్తున్న బిల్లుపై జోక్యం చేసుకుని, లోక్‌సభలో ఆ బిల్లును ప్రవేశపెట్టకుండా చూడాలని ముఖ్యమంత్రిని ప్రార్థిస్తూ, ఆంధ్రప్రదేశ్ చేనేత ఐక్య కార్యాచరణ సమితి నుండి రాష్ట్ర ప్రభుత్వానికి ఏదైనా విజ్ఞప్తి అందిందా?
బి. కమిటీ సిఫారసులను అమలు పరచినట్లయితే, అది చేనేత పరిశ్రమ అంతరించి పోవడానికి దారి తీస్తుందన్న మాట నిజమేనా?
సి. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

### చేనేత జౌళి పరిశ్రమల శాఖమంత్రి ( శ్రీ పడాల భూమన్న)

ఎ. అవునండీ.
బి. సత్యం కమిటీ అని పిలువబడే జౌళి పరిశ్రమ విధానంపై నిపుణుల కమిటీ నివేదిక, భారత ప్రభుత్వం నుండి అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వాలకు అందలేదు. అయితే, కమిటీ చేసిన కొన్ని సిఫారసులను, పేరు పొందిన చేనేత నిపుణులకు, వారి ఉద్దేశాలను తెలుసుకోడానికి గానూ పంపడం జరిగింది.
సి. భారత ప్రభుత్వం నుండి అధికారికంగా సత్యం కమిటీ నివేదిక అందిన తర్వాత, చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ డి ఉమామహేశ్వరరావు :- అధ్యక్షా, సత్యం కమిటీ చేసిన సిఫారసులను సభకు తెలియజేస్తారా? ఎందుకంటే చేనేత కార్మికులు ఆందోళన చేస్తున్నారు. ఆ వివరాలు తెలియజేయాలని కోరుతున్నాను. హేండ్లూమ్సు క్రింద 11 వస్తువులను రిజర్వు చేశామని అంటున్నారు. ఆ 11 ఐటెమ్సు ఏమిటో కూడా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పడాల భూమన్న :- అధ్యక్షా, సత్యం కమిటీ రిపోర్టు కాటన్ టెక్స్‌టైల్స్ పోలసీ గురించి ఉంది. అది సెంట్రల్ గవర్నమెంటు పరిధిలోని అంశం . అయితే సత్యం కమిటీ రిపోర్టు అధికారికంగా రాలేదు. అయితే దానిలో చాలా రికమండేషన్సు చేశారు. ఆ రికమెండేషన్సులో 2 రికమెండేషన్సు వీవర్సుకు హానికరంగా ఉన్నాయని, వీవర్సు కమ్యూనిటీ ఆందోళన చేస్తున్నారు.

ఆ రెండు అంశాలు ఏమిటంటే, ఒకటి ఆ 11 వస్తువులు హేండ్లూమ్సుకు రిజర్వు చేసిన ఆర్టికల్సు. వాటిని తీసివేయాలన్నది ఒక అంశం . రెండవది, నూలు మిల్సు హేంకీ యార్న్‌ను కంపల్సరీగా 50 శాతం ప్రొడ్యూస్ చేయాలన్న ఆబ్లిగేషన్ ఉంది. దానిని కూడా తీసివేయాలన్నది . ఈ రెండు సిఫారసులు వీవర్సుకు హానికరంగా ఉన్నాయని, they are considered to be detrimental to the interests of the weavers అని ప్రకటించి ఆందోళన చేస్తున్నారు.

శ్రీ గద్దె బాబూరావు :- అధ్యక్షా, ఈ ప్రశ్న చాలా ముఖ్యమైనది. ఎందుకంటే వెనుకబడిన జిల్లాలైన శ్రీకాకుళం వంటి జిల్లాలలో చాలా పెద్ద గ్రామాలలో ఈ చేనేత కార్మికులు గ్రామం అంతా ఉన్న మాట వాస్తవం . భారతదేశంలోనే ప్రఖ్యాతి గాంచిన ఖాదీ, నూలు శ్రీకాకుళం, పొందూరు, బొంతల కోడూరు, మురపాక, ఆలీసగరం, అప్పాపురం, పాతకుంకం, కేశవరాయనిపాలెం వంటి గ్రామాలలో ఈ కార్మికులకు ప్రధానమంత్రి గారు ఆర్థిక, మౌలిక సదుపాయాల కోసం రూ.447 కోట్ల స్కీము నిన్న ప్రకటించారు. చాలా సంతోషం . దానికి " దీన్‌దయాళ్ హాత్‌కార్గా ప్రోత్సాహన్ యోజన " అని పేరు పెట్టి రూ.447 కోట్లు ఇచ్చారు. మీ ద్వారా మంత్రి గారిని అడిగేది, వారు చెప్పిన సమాధానంలో సత్యం కమిటీ రికమెండేషన్సు ప్రకారం 2 అంశాలు పూర్తిగా చేనేత కార్మికులకు హానికరంగా ఉన్నాయన్నారు. దీనిలో 11 వస్తువులను హేండ్లూము క్రింద 1985 సెంట్రల్ యాక్టు ప్రకారం ఉపసంహరించుకోవాలని చెప్పారు. ఇది వాస్తవమే. అయితే 1985 సెంట్రల్ యాక్టు అమలు చేస్తే కార్మికుల భవిష్యత్తు పూర్తిగా నాశనం కావడానికి సిద్ధంగా ఉంది ఇప్పటికే నష్టపోయారు. మీరు చెప్పేది, కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంది, అధికారికంగా మాకు రాలేదన్నారు. అంటే ప్రిలిమినరీ గా దాని సంగతి తెలిసిందా? అధికారికంగా ఎప్పుడు తెస్తారు? తీసుకురావడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? రెండవది, ఈ కార్మికులకు ఇన్సూరెన్సు స్కీము ఇంతకుముందు నుండి అడుగుతున్నారు. దానిని రూ.50 వేలకు పెంచాలన్న ప్రతిపాదన మీ వద్ద ఉన్నది. అది అమలు చేస్తున్నారా? చేయకపోతే ఎప్పుడు చేస్తారు? తర్వాత హేంకీ యార్న్ గురించి చెప్పారు. 1985 సెంట్రల్ యాక్టు ఏవైతే పవర్ మిల్సు ఉన్నాయో అవి 50 శాతం ప్రొడ్యూస్ చేయాలన్నది వాస్తవమేనా? సత్యం కమిటీ ఈ నిబంధనను సడలించిందా? ఆ విధంగా చర్యలు తీసుకుంటున్నారా? తీసుకోకపోతే వెంటనే తీసుకుని చేనేత కార్మికులను ఆదుకుంటారా? శ్రీకాకుళం, విజయనగరం వంటి వెనుకబడిన జిల్లాలలో వీరు దుర్భర జీవితం గడుపుతున్నారు. ఈ సత్యం కమిటీ రిపోర్టును కేంద్ర ప్రభుత్వం నుంచి వెంటనే తెప్పించుకుని హేంకీ యార్న్ గురించి, 11 వస్తువుల గురించి చర్యలు తీసుకోవాలని, ఇతర రాష్ట్రాల మాదిరిగా సేల్సు టాక్సు రాయితీ ఇవ్వడానికి గాని తగ్గించడానికి గాని చర్యలు తీసుకుంటారా? లేకపోయినందువల్ల పక్కనే ఉన్న రాష్ట్రాలలో ఖాదీ పాట్నూలు గజం రూ.200 అక్కడ ఇస్తూ వుంటే మనకున్న పరిస్థితుల వల్ల చేనేత కార్మికులు తయారు చేసినందు వల్ల గజం రూ.300 లేక రూ.400 కు అమ్మవలసి వస్తోంది. మీకు తెలుసు, ఎలక్ట్రిక్ బల్బు మీద పాట్నూలు నేస్తే పోగు తెగిపోతుంది. దానిని తెల్లవారుజామున కిరసనాయిలు దీపంతో నేస్తేనే బాగా వస్తుంది. అటువంటి నైపుణ్యం కలిగిన కార్మిక కుటుంబాలు ఉన్నాయి.. వారిని ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పడాల భూమన్న :- అధ్యక్షా, ఈ సత్యం కమిటీ రిపోర్టులో రెండు రికమెండేషన్సును నిలుపుదల చేయడానికి మొత్తం తెలుగుదేశం ఎంపీలు అక్కడ ప్రధానమంత్రి గారి వద్దకు, టెక్స్‌టైల్ మంత్రి గారి వద్దకు రిప్రెజెంట్ చేసి హానికరమైన ప్రొవిజన్సును ఇంప్లిమెంటు చేయవద్దని, చేసే ముందు స్టేట్ గవర్నమెంటు అభిప్రాయాలు తీసుకోవాలని, వారికి విన్నవించడం జరిగింది. దాని కారణంగా ఇంతవరకూ ఆ రిపోర్టును ఇంప్లిమెంటేషను కొరకు పార్లమెంటుకు సమర్పించలేదు. ఇంకో విధంగా చెప్పాలంటే, ఈ 2 అంశాలను ఇంప్లిమెంటు చేయాలని ఆశ్వాసన ఇచ్చారు. మరో విధంగా ఈ రెండు అంశాలను అధికారికంగా నిలుపుదల చేశారు.

ఉ. 9 .20

ఇంకొకవైపు హ్యాండ్‌లూమ్ సెక్టారును ప్రొటెక్ట్ చేయడానికి, ప్రమోట్ చేయడానికి పెద్దలెవెల్లో దీన్‌దయాళ్ కమిటీ రిపోర్టును బేస్ చేసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నిన్ననే ఒక పెద్ద స్కీమును ఎనౌన్స్ చేశారు . హ్యాడ్‌లూమ్ వీవర్స్‌ను ఆదుకోడానికి తగుచర్యలు తీసుకొంటున్నామని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను .

శ్రీ ఎన్ . ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట) ః అధ్యక్షా, చేనేత కార్మికులు మన రాష్ట్రంలో చాలా పెద్ద సంఖ్యలో వున్నారు . వారికి సొసైటీలు వున్నాయి . ఆ సొసైటీల వారు మన ప్రభుత్వానికి వస్తువులు సప్లయి చేస్తున్నారు . వాటికి సంబంధించిన బిల్లులు గత సంవత్సరం నుండి ప్రభుత్వం వద్ద సుమారు రు 30, 40 కోట్ల వరకు ఉన్న విషయం వాస్తవమా ? ఈ కారణం చేత ఆ సొసైటీలు నష్టాల పాలవుతున్న విషయం వాస్తవమేనా ? సత్యం రిపోర్టు మాకు అవసరం లేదు, దానిని ఇంప్లిమెంట్ చేయవద్దు అని వారు కోరిన విషయం కూడా వాస్తవమేనా ? మన పొరుగు రాష్ట్రమయిన తమిళనాడులో చేనేత కార్మికులకు సబ్సిడీ రేట్లపై రంగులు, కెమికల్స్ ఆ ప్రభుత్వం సరఫరా చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా ? మన ప్రభుత్వం కూడా ఆ విధంగా సరఫరా చేయడానికి చర్యలు తీసుకొంటుందా ?

శ్రీ పడాల భూమన్న ః హ్యాండ్‌లూమ్ వీవర్స్‌ను ఆదుకోడానికి, వారి నైపుణ్యతను పెంచడానికి , క్వాలిటీ పెంచడానికి ప్రభుత్వం అన్నివిధాల ప్రోత్సహిస్తుంది . ఇందులో భాగంగానే మొన్న గుండ్ల పోచంపల్లిలో ఎక్స్‌పో పార్క్ ఏర్పాటుచేయడం జరిగింది . వారికి అవసరమయిన యార్న్ గానీ, మోడరన్ టెక్నాలజీ గానీ . . .

శ్రీ ఎన్ . ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నకు సమాధానం రావడంలేదు . ఈ సొసైటీలకు ప్రభుత్వం కోట్ల రూపాయలు బకాయి పడినందున ఆ సొసైటీలు నష్టపోతున్నాయి. కాబట్టి ఆ బకాయిలు తీర్చడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొంటుందా ? ప్రక్కన ఉన్న రాష్ట్రాలు చేనేత కార్మికులకు సబ్సిడీ మీద రంగులు, కెమికల్స్ సప్లయి చేస్తున్నారు . దీనికి సమాధానం చెప్పండి .

శ్రీ పడాల భూమన్న ః నేను జవాబు చెబుతున్నాను అధ్యక్షా, ప్రభుత్వం వీవర్స్ సొసైటీలను ఆదుకోడానికి 1998-99 సంవత్సరంలో రు 15 కోట్ల షేర్ క్యాపిటల్, మరియు అభి వృద్ధి, ఆప్కోకు చెల్లించడానికి ఎన్నడూ లేనంతగా రు 25 కోట్లు మంజూరు చేసింది ఆప్కోలో ఎస్టాబ్లిష్‌మెంట్ చార్జీలు ఎక్కువ కావడం వలన నష్టాలలో నడుస్తున్నది . వీవర్స్‌కు బకాయిలు చెల్లించవలసి ఉంది . ఆ సొసైటీలను లాస్ నుండి రక్షించడానికి సర్‌ప్లస్ స్టాక్‌ను విఆర్ఎస్ క్రింద పంపి వీటిని రక్షించడానికి ప్రయత్నం చేస్తుంది .

శ్రీ ఎన్ ఇంద్రసేనా రెడ్డి ః నాకు సమాధానం రాలేదు మేడమ్, ప్రక్కన ఉన్న రాష్ట్రల మాదిరిగా బెనిఫిట్స్ ఇస్తారా లేదా?

మేడమ్ స్పీకర్: ఇప్పటికి సమయం గం . 9.20 అవుతోంది . మనం ఇప్పుడు మూడవ ప్రశ్నలోనే వున్నాము .

శ్రీ పి . వేణుగోపాల రెడ్డి (కావలి) ః మేడమ్, అనంతపూర్ జిల్లాలోని రాయదుర్గం, ధర్మవరం ఏరియాలలో . .. ..

శ్రీ పడాల భూమన్న : అధ్యక్షా, ఈ ప్రశ్న కేవలం రికమండేషన్ ఆన్ సర్టెన్ కమిటీల గురించి అడిగారు . మరి ఆప్కో నష్టాలకు సంబంధించి సెపరేట్ ప్రశ్న వేసినట్లయితే తప్పకుండా సమాధానం చెబుతాను .

శ్రీ ఎన్ . ఇంద్రసేనా రెడ్డి : మేడమ్, ఇది రెలవెంట్ కాదని అంటారా ? కాదంటే మళ్లీ మనం బిఏసిలో కూర్చున్నప్పుడు డిస్కస్ చేద్దాము . ఇది చేనేత కార్మికులకు సంబంధించి రెలవెంట్ కాదని ఫైర్ అంటే అడగను . కార్మికులకు సంబంధించిన బకాయిలు ఉన్నాయని అన్నారు ఎప్పుడు ఇస్తారు ? ప్రక్కనున్న రాష్ట్రాలలో బెనిఫిట్స్ ఇస్తున్నారు . సత్యం కమిటి రిపోర్టుకు దీనికి లింక్ లేదని అంటే కూర్చుంటాను .

శ్రీ పడాల భూమన్న : మొన్ననే ఆప్కో వారికి మార్చినెలలో చెల్లించాల్సిన బకాయిలు రిలీజ్ చేశాము . ప్రభుత్వం చెల్లించవలసిన బాకీ కేవలం రు 1 కోటి మాత్రమే వుంది . వీవర్స్ సొసైటీలు నష్టాలలో వున్నందున విఆర్ఎస్ క్రింద సర్ప్లస్ స్టాక్ పంపి బకాయిలు చెల్లించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నది .

శ్రీ పి . వేణుగోపాల రెడ్డి : మేడమ్ స్పీకర్, అనంతపూర్ జిల్లాలో, రాయదుర్గం, ధర్మవరం ఇతర ప్రాంతాలలో వీవర్స్ వేలాదిమంది వున్నారు . సత్యం కమిటీ రిపోర్టు ఆధారంగా కేంద్రప్రభుత్వం చాలా అధ్వాన్నమయిన కార్యక్రమాలు చేపట్టింది . దానికి గాను మన రాష్ట్రానికి చెందిన అన్నిపార్టీలు, తెలుగుదేశం పార్టీతో సహా ఈ కమిటీని వ్యతిరేకించడం జరిగింది నిమ్మల కిష్టప్పగారికి కూడా ఈ విషయం తెలుసు . రిపోర్టు వలన చాలామంది చేనేత కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నారు . ఈ విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకొని వెళ్లడం జరిగింది . ఈ 22 సమస్యలపైన ఆ కమిటీవారు ఇచ్చిన రిపోర్టును విరమింపచేయాలని ముఖ్యమంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను . పవర్‌లూమ్స్ వచ్చి చేనేత కార్మికులు చాలా దెబ్బతింటున్నారు . వారిని కాపాడే ప్రయత్నం చేయాలని కూడా మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ ఎన్ . ఆంజనేయులు : మేడమ్ స్పీకర్, ప్రభుత్వం ఆప్కో, ఇతర సహకార చేనేత సంఘాలకు ఎంత బకాయి వున్నారు ? ఎంతకాలంలోపల చెల్లిస్తారని మంత్రిగారిని అడుగుతున్నాను .

ఉ.9.30

ఇది వేలాది, లక్షలాది కుటుంబాలకు సంబంధించిన సమస్య కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవడానికి, ప్రోత్సహించడానికి ప్రత్యేకమైన ప్రణాళిక తయారు చేసారా? ఎన్ని కోట్ల రూపాయలు ఆ ప్రణాళిక కోసం ప్రభుత్వం కేటాయించింది?

శ్రీ పడాల భూమన్న : అధ్యక్షా, చేనేత కార్మికుల కోసం రు.56.00 కోట్ల బడ్జెట్‌ను రూపొందించడం జరిగింది. అదేవిధంగా 'ఆప్కో' చెల్లించవలసిన బకాయిలు దాదాపు రు.26.00 కోట్లు వున్నాయి. మొన్ననే మార్చిలో రు.10.00 కోట్లు ఇచ్చాము. గవర్నమెంట్ చెల్లించవలసిన 'డ్యూస్' అన్నీ ఇచ్చేసాము. అయితే 'ఆప్కో' దగ్గర ఎక్కువ స్టాక్ వుండడం చేత 'లాస్' లలో నడుస్తున్నాయి కాబట్టి అది చెల్లించలేని పరిస్థితిలో వుంది. దానిని లాభాల బాటలోకి తీసుకుపోవడానికి సర్ప్లస్ స్టాఫ్‌పై, 'అన్‌వయబుల్ యూనిట్స్' పై చర్య తీసుకుని దానిని లాభాల బాటలో పయనించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. నరసింహయ్య : మేడమ్, ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ : నేను ఇప్పటికే చాలామందికి అవకాశం ఇచ్చాను. మనకు టైమ్ లేదు, దయచేసి అర్థం చేసుకోండి. కావాలంటే డిమాండ్స్‌లో మాట్లాడండి.

శ్రీ ఎన్.నరసింహయ్య : అధ్యక్షా, నేను ఒక్క నిమిషంలో ముగించేస్తాను. 60 సంఘాల వద్ద రు.100.00 కోట్ల విలువైన వస్త్రాలున్నాయి. దీనికి 20 రోజులపాటు రిబేటు ఇస్తే వెసులుబాటు వస్తుందని సంఘాలు రిప్రజెంట్ చేసాయి. ఇందుకోసం మంత్రిగారు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తారా లేదా? మీరు ఒకే ఒక్క విషయం చెప్పారు, ''మేము బకాయిలను చెల్లించాము'' అని చెప్పారు. కాని మీరు బకాయిలు చెల్లించలేదు, వారు ఆకలి చావులు చస్తున్నారు. వాస్తవాలు చెప్పండి, మీడియా ప్రజలకు చెబుతుంది. అందుచేత ఈ విషయాన్ని స్పష్టం చేయమని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ **ఎన్.చంద్రబాబు నాయుడు :** అధ్యక్షా, క్వశ్చన్ ఒకటైతే, ఎక్కడికెక్కడికో వెళ్లిపోయారు. సత్యం కమిటీ రికమండేషన్స్ పైన రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా యాక్షన్ తీసుకొన్నది, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి, అందరికీ ఉపయోగపడే విధంగా మాడిఫికేషన్స్ చేస్తారా లేదా అనేది ప్రశ్న. అది ఒదిలిపెట్టి బకాయిలనీ, అదనీ ఎక్కడికో వెళ్లి అసలు క్వశ్చన్‌ను మార్చేస్తున్నారు. వారికి కావాలంటే మరొక క్వశ్చన్‌ను వేయమనండి. వారు అడిగిన దానికి నా దగ్గర ప్రస్థుతం ఇన్‌ఫర్మేషన్ లేదు. ఇటీవలనే దీనిని 'గవర్నమెంట్ ఆఫ్ ఇండియా'కు, పార్లమెంటరీ కమిటీకి నివేదించాము. ఆ విధంగా టేకప్ చేసి, ఏ విధంగా పాలసీ వుందో చూసి, వీవర్స్ దెబ్బతింటున్నారు కాబట్టి, దానిని సరిచేయడం కోసం ప్రతిపక్ష సభ్యులు చెప్పిన అన్ని ఐడియాస్‌ను తీసుకుని, ఆ విధంగా చేస్తాము. కేంద్ర ప్రభుత్వం మీద ఇంకా ప్రెషర్ తీసుకువస్తాము. బకాయిల గురించి క్వశ్చన్ సెపరేట్‌గా వేయండి.

కొత్త మంత్రిగారు కాబట్టి మీరు ఆయనను కన్‌ఫ్యూజ్ చేయకండి. బకాయిలను తప్పకుండా చెల్లిస్తాము. We are releasing money. వీలైనంత త్వరలో మేము క్లియర్ చేస్తాము. వేణు గోపాలరెడ్డి గారు పవర్ లూమ్స్ గురించి అడుగుతున్నారు. ఈ సమస్య మన రాష్ట్రంలోను, వేరే రాష్ట్రాలలోనూ డిఫరెంట్‌గా వున్నాయి. పవర్ లూమ్స్ విషయం కాని, వీవింగ్ కాని మనం ఆలోచించుకోవలసిన అవసరం వుంది. అవసరమైతే ఆల్ పార్టీ మీటింగ్ పెడతాము, మీరందరూ మీ మీ ఆలోచనలను ఇవ్వండి, ఆ ప్రకారం ముందుకు పోదామని తెలియజేసుకుంటున్నాను.

## నక్సలైట్ ప్రాంతాలకు రహస్య రిజర్వ్ నిధి

ప్రశ్న నెం . 44 (672)

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ(చాంద్రాయణగుట్ట), అసదుద్దీన్ ఒవైసీ(చార్మినార్), ముంతాజ్ అహ్మద్ ఖాన్(యాకుత్‌పురా), సయ్యద్ సజ్జాద్(కార్వాన్); గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) నక్సలైట్ల పీడిత ప్రాంతాల కోసం 'సీక్రెట్ రిజర్వ్ ఫండ్'ను ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా ?

(బి) అయితే కరీంనగర్, మెదక్, నిజామాబాదు, అదిలాబాదు జిల్లాలకు హైదరాబాదు నగరంలోని దక్షిణ మండలానికి ప్రతి సంవత్సరం కేటాయించిన 'సీక్రెట్ రిజర్వ్ ఫండ్' పైకం మొత్తం ఎంత?

**హోం శాఖా మంత్రి (శ్రీ టి.దేవేందర్ గౌడ్)**

(ఎ) 'సీక్రెట్ రిజర్వ్ ఫండ్' అనే అట్టి ఫండ్ లేదు
(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, the Hon'ble Finance Minister has presented the Zero-based Budget. I want to know from the Hon'ble Home Minister how much money is required and how much money is being spent. He denied that there is no such fund called 'Secret Reserve Fund'. But it is a fact that the SR Fund is being given to each district. Extra funds are being given to those naxalite-infected districts. Is it a fact that money is kept at the disposal of the SPs? Is it a fact that the City funds are also at the disposal of DG. This money is being mis-used. Is it not a fact? The Minister has to answer. This money is going into the pockets of the police. Is there any internal audit or are there any audit by the Comptroller and Auditor General of India. The CI is being given as expenses. When the Government is stated to be transparent, it is expected to say how much money is being given to naxalite-infected districts and how much money is being given to informants. When the Government is relying on Information Technology, it has to disclose immediately.

SRI T. DEVENDER GOUD: He asked about Secret Reserve Fund. I said that there is no such fund. As he has rightly pointed out we had given the City Police Commissioner Rs.10.77 lakhs in 1997, Rs.19.60 lakhs in 1998, Rs.12.00 lakhs in 1999 and Rs.16.00 lakhs in 2000. He will re-allocate these amounts to the districts and district units will spend these amounts. In 1994-95 it was Rs.73.64 lakhs, in 1995-96 Rs.73.64 lakhs, in 1996-97 Rs.92.00 lakhs, in 1997-98 Rs.1.74 crores and in 1998-99 Rs.1.24 crores.

SRI ASADUDDIN OWAISI: Any audit has been done internally? How that money is being spent? The Ex. Finance Minister has just now said. This is very sad. He has been in charge of the State finances for the last five years. My question is how that money is being spent. Is there any check on the SPs of the Units? How can the Government say that money is not going into their pockets? We don't know how that money is being spent. What is the criteria? We want to know.

SRI T. DEVENDER GOUD: DG re-allocates to the districts and the District Heads spent this amount for getting information or in whatevery way they want. They simply give receipts. This is super-checked by the next Senior Officer ie., DIG at the district level and the Commissioner at the city level. It is an audited one. Because it is secret fund, there is no necessity for the officer to reveal the

names to whom the amounts are paid. It is usual everywhere in the country. It is a normal expenditure.

SRI ASADUDDIN OWAISI: For the last two years whether any amount has been left unspent and whether the Deplartment is getting back the unspent money.

SRI T. DEVENDER GOUD: Internal audit is there. In the Department itself there is a mechanism.

SRI ASADUDDIN OWAISI: How much amount he is spending?

SRI T. DEVENDER GOUD: If he asks about specific area, I will get particulars.

ఉ.9.40

ఖమ్మంలోని జిల్లా కేంద్ర ఆసుపత్రి పని తీరు

ప్రశ్న నెం. 45 ( 732-జి)

సర్వశ్రీ యూనిస్ సుల్తాన్(ఖమ్మం), ఆర్. వెంకటరెడ్డి(సుజాతానగర్), గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

(ఎ) గడచిన నాలుగు నెలలుగా ఖమ్మంలోని జిల్లా ప్రధాన కార్యస్థాన ఆసుపత్రిలో అత్యవసరమైన ప్రధాన మందులు మరియు సూదులు, కాటన్, గాజుగుడ్డలు వంటి మొదలైన వస్తువులు అందుబాటులో లేవన్న మాట వాస్తవమేనా ?

(బి) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి ?

## వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా. ఎస్. అరుణ)

(ఎ ) లేదండి

(బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

SRI YOUNIS SULTAN: Madam Speaker, the District Headquarters hospital was constructed at a cost more than Rs.5.00 crores. In the first meeting of the Advisory Body as far back as in December, 1999 it was pointed out that there is acute shortage of medicines like cotton, septron, IV sets and even the items like spirit. It was also reported in the news papers that there is acute shortage of medicines in the District Headquarters hospital. When the poor people in the entire district turn up they are asked to

purchase basic items. It is very pathetic condition. I have posed the question about six months' back. Even today, the situation has not improved in the District Headquarters hospital. If this is the situation in the Dist. Headquarters hospital, what about Primary Health Centres. God alone helps the poor people. Moreover the hospital buildings do not have even drinking water. Poor people as well as staff have to take drinking water from bath room and toilet rooms. It is very unhyg enic.

When the Government is talking about Information Technology why can't the Government or the Commissioner of Medical and Health monitor the situation and provide basic drugs. They are also talking about Vision and so many other things though it is not able to prove the basic necessities.

**డా.ఎస్. అరుణ :-** అధ్యక్షా, అన్ని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులకు సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ నుండి మందులు సరఫరా చేయడం జరుగుతోంది. ప్రతి క్వార్టర్‌కి ఒక్కొక్క బెడ్‌కీ రెండు వేల రూపాయల చొప్పున మందులు కేటాయించడం జరిగింది. 80% మందులు సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ నుంచి తీసుకొంటున్నారు. మిగిలిన 20% అత్యవసర పరిస్థితులలో తీసుకోడానికి ఆసుపత్రి సూపరింటెండెంట్‌కి అధికారం ఉంటుంది. ఎస్సెన్షియల్ నీడ్స్ కావాలంటే ఆసుపత్రి సూపరింటెండెంట్ ముందుగా వంద రూపాయల చొప్పున ఒక్కో బెడ్ నుంచి తీసుకొనే అవకాశం ఉంటుంది. ఎమర్జన్సీ అవసరం వస్తే, ఎక్కువ మంది పేషంట్స్ వస్తే, హాస్పటల్ అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్ అయిన కలెక్టర్ ద్వారా ఈ అవసరాలను ఫుల్‌ఫిల్ చేస్తారు. మార్చి, 2000 వేలసంవత్సరంలో అత్యవసర మందుల గురించి ఖమ్మం జిల్లా కేంద్ర ఆసుపత్రికి రూ. 96,000 లు ఇవ్వడం జరిగింది. 232 డజన్ల నీడిల్స్, వంద కేజీల కాటన్ తదితరాలు ఇవ్వడం జరిగింది. అక్కడ డిమాండ్ ఎక్కువగా ఉందని చెప్పడంతో వెంటనే స్పందించి మూడు వందల కేజీల కాటన్, గాజుగుడ్డ ని కూడా సప్లయి చేయడం జరిగింది. వాటర్ సప్లయి, మెయింటెనెన్స్‌కి గాను రూ. 10 లక్షలు రిలీజ్ చేయడం జరిగింది. సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ కి రూ.1,10,000 లు, లోకల్ పర్చేజ్ డ్రగ్స్‌కి రూ.48,000లు ఇవ్వడం జరిగింది. హాస్పిటల్ అడ్వయిజరీ కమిటీ మీటింగ్స్ జరుపుతోంది. ప్రస్తుతం ఎటువంటి ఇబ్బందులు లేవు. ఆ ఆసుపత్రికి కావాల్సిన అన్ని సదుపాయాలను మేము గమనిస్తున్నాము.

ఆదిలాబాద్ జిల్లాలో గిరిజనులకు పట్టాలు ఇచ్చుట

Q.No. 46 ( 851)

Sarvasri Ramesh Rathod (Khanapur), G.Nagesh(Boath), Palle Raghunatha Reddy(Nallamada) and N.Sudhakara Rao (Chennur) : Will the Minister for Revenue be pleased to state;

a) Whether it is a fact that pattas have been issued to the lands cultivated by Tribals prior to 1980 in Adilabad District;

b) The extent of survey land available and the time by which pattas will be given for that land;

c) The extent of land that has not been surveyed so far; and

d) Whether there is any proposal to survey the said land and to issue pattas to the Tribals?

MINISTER FOR REVENUE (SRI P. ASHOK GAJAPATHI RAJU):

a) No pattas have been issued so far.

b) Approximately an extent of 28,164-17 acres of forest land as per preliminary survey is under the cultivation of S.J.S. No time can be fixed for giving pattas as a policy decision has to be taken by the Government to get the land dis-reserved in the first instance while securing the approval of Central Government.

c) The extent can be known only after detailed survey by the Revenue and Forest Departments jointly.

d) Yes Sir, there are proposals to survey the land jointly. As regards issue of pattas, there are no proposals for the time being. The decision to issue pattas will have to be taken up only after dis-reservation of Reserve Forest.

శ్రీ రమేష్ రాథోడ్ :- అధ్యక్షా, అదిలాబాద్ జిల్లా గిరిజన జిల్లాగా పేరొందింది. జిల్లాలో సమారు 28,164 గ్రామాల్లోని భూమి, 1980 వ సంవత్సరం కంటే పూర్వం నుండి గిరిజనుల సాగులో ఉంది. ఏజన్సీ ప్రాంతమైన ఉట్నూరు డివిజన్‌లో 15 వేల ఎకరాల విస్థీర్ణములో గిరిజనులు సాగుచేస్తున్నారు. ఫారెస్టు డిపార్ట్‌మెంట్, రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌చే ఇప్పుడు వెరిఫికేషన్ చేయించాల్సినదిగా మంత్రిగార్ని కోరుతున్నాను. గిరిజన ప్రాంతాలలో, గిరిజనుల సాగులో ఉన్న భూమిని, కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి, గిరిజనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి పట్టా సర్టిఫికెట్స్ ఇప్పించడానికి మంత్రిగారు కృషి చేయాల్సినదిగా కోరుతున్నాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు :- అధ్యక్షా, వీటికి గాను కొన్ని ప్రొసీజర్లు ఉన్నాయి. వాటిననుసరించి, జాయింట్ సర్వే చేయించి, ఒక షేప్‌లోకి తీసుకువచ్చి, ఆమోదము గురించి కేంద్రప్రభుత్వానికి పంపించవచ్చు. ఆ ప్రయత్నములో ఉంటాము.

## దేవాలయముల అభివృద్ధి కార్యక్రమాలు

ప్రశ్న నెం. 47 ( 661)

సర్వశ్రీ కె. అచ్చన్నాయుడు (çßýÇÔèýa…{§éç³#Ææÿ…), గద్దె బాబూరావు(చీపురుపల్లి), కె.కోటేశ్వరరావు(మధిర), గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారము తెలియజేస్తారా?

(ఎ) రాష్ట్రములోని దేవాలయాల యాజమాన్యాలన్నీ పెరుగుతున్న యాత్రికుల అవసరాల దృష్ట్యా భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలకై ప్రణాళికలను రాపొందించడం లేదన్న మాట వాస్తవమేనా ?

(బి) దేవాలయ యాజమాన్యాలు, నివారించదగివుండే వృధా వ్యయం చేసిన కేసులేమైనా వున్నాయా?

(సి) అయితే, సదరు లోపాలను సరిదిద్దడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమి ?

(ఎ) రాష్ట్రములోని దేవాలయాల యాజమాన్యాలన్నీ పెరుగుతున్న యాత్రికుల అవసరాల దృష్ట్యా భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలకై ప్రణాళికలను రాపొందించడం లేదన్న మాట వాస్తవమేనా ?

(బి) దేవాలయ యాజమాన్యాలు, నివారించదగివుండే వృధా వ్యయం చేసిన కేసులేమైనా వున్నాయా?

(సి) అయితే, సదరు లోపాలను సరిదిద్దడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమి ?

భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలకై ప్రణాళికలను రాపొందించడం లేదన్న మాట వాస్తవమేనా ?

(బి) దేవాలయ యాజమాన్యాలు, నివారించదగివుండే వృధా వ్యయం చేసిన కేసులేమైనా వున్నాయా?

(సి) అయితే, సదరు లోపాలను సరిదిద్దడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమి ?

(బి) దేవాలయ యాజమాన్యాలు, నివారించదగివుండే వృధా వ్యయం చేసిన కేసులేమైనా వున్నాయా?

(సి) అయితే, సదరు లోపాలను సరిదిద్దడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమి ?

వున్నాయా?

(సి) అయితే, సదరు లోపాలను సరిదిద్దడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమి ?

(సి) అయితే, సదరు లోపాలను సరిదిద్దడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమి ?

**దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ డి. శివరామరాజు)**

(ఎ) లేదండి,
(బి) లేదండి,
(సి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ కె. అచ్చన్నాయుడు :– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ అన్ని ప్రశ్నలకు లేదండి అని అన్నారు. నేను కొన్ని విషయాలను మంత్రిగారి దృష్టికి తేదలచుకొన్నాను. రాష్ట్రములో గల ప్రధాన దేవాలయాల్లో ఆదాయం వివరాలు గత కొన్ని సంవత్సరాలుగా ఏవిధంగా వున్నాయి ? అనేక దేవాలయాలకు కనీస మరమ్మత్తులు చేయలేక, యాత్రికులకు సౌకర్యాలు కల్పించలేక ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న మాట వాస్తవమేనా ? ఆదాయం కంటే ఎస్టాబ్లిష్‌మెంట్ ఎక్స్‌పెండీచర్ ఎక్కువగా జరుగుతున్న మాట వాస్తవమా? ఎస్టాబ్లిష్‌మెంట్ ఎక్స్‌పెండీచర్ ఎక్కువైతే దానిని అరికట్టడానికి తీసుకొం టున్న చర్యలు ఏమిటి ? దేవాలయాల పరిసర ప్రాంతాలలో ఎక్కువగా యాత్రికులను ఆకర్షించడానికి, యాత్రా భవనాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందా ?

ఉ. 9.50

అదే విధంగా గత కొన్ని సంవత్సరాల నుంచి దేవాలయాలకు అభివృద్ధి కమిటీలు లేక యాత్రికులకు సరైన సదుపాయాలు అందడం లేదన్న మాట నిజమేనా? అయితే ఎప్పటిలోగా ఈ కమిటీలను నియమిస్తారన్నది తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ డి.శివరామరాజు:– అధ్యక్షా, చాలా ప్రశ్నలు వేశారు. ప్రధాన దేవాలయాలకు మరిన్ని సదుపాయాలు కల్పించాలంటే, పెరుగుతున్న యాత్రికులను దృష్టిలో పెట్టుకుని భవిష్యత్ కార్యక్రమాలకై ప్రణాళికలను రూపొందించడం లేదన్న మాట వాస్తవమా అని అడిగారు. అది వాస్తవం కాదని నేను తెలియజేశాను. మరి ప్రధాన దేవాలయాలు, సింహాచలం, అన్నవరం, ద్వారకా తిరుమల, కనకదుర్గ దేవాలయం, విజయవాడ, శ్రీకాళహస్తి, కోటప్పకొండ, యాదగిరి గుట్ట, వేములవాడ, భద్రాచలం, బాసర క్షేత్రాలకు మాస్టర్ ప్లాన్ వేసి రూ.15,66,84,000 లతో పనులు మొదలు పెడుతున్నాము. ఇంకా వివరాలు చెప్పాలంటే, అన్నవరం, శ్రీశైలం, యాదగిరి గుట్ట, వేములవాడ వీటికి కేవలం రూ.15,66,84,000 లతో కాంప్లెక్స్‌లు కట్టడం మొదలు పెట్టాము. అవి పూర్తి అయ్యే పరిస్థితికి వచ్చాయి. అలాగే రూ.7,22,07,000 లతో సింహాచలం, ద్వారకా తిరుమల, కనకదుర్గ దేవాలయం, శ్రీకాళహస్తి, కోటప్పకొండ, బాసర, భద్రాచలాలకు ఒక ప్లాన్ వేసి , దాని ప్రకారం ఖర్చు పెడుతున్నామని తెలియజేస్తున్నాను. అదేవిధంగా టి.టి.డి కి చెందిన రెండవ కాంప్లెక్స్ కోసం రూ. 20 కోట్లతో పని ప్రారంభించాము. ఇప్పటికి

సగం పని పూర్తి అయింది. అలాగే రూ. 12 కోట్లతో ఆకాశ గంగ ప్రాజెక్టు పని మొదలు పెట్టడం జరిగింది. అది కూడా పూర్తి కావస్తున్నది. అలాగే అక్కడికి వచ్చే భక్తులకు సానిటేషన్ ఫెసిలిటీస్ కోసం రూ. 1.75 కోట్లతో అక్కడ పనులు జరుగుతున్నాయి. అలాగే తిరుపతిలో, బస్ స్టేషన్ దగ్గరలో 600 రూములతో ఒక పెద్ద మల్టీ స్టోరీడ్ కాంప్లెక్స్‌ను కట్టడం జరుగుతోంది. ఈవిధంగా దేవాలయాల అభివృద్ధి పనులను మొదలు పెట్టాము. ఇందులో ఏమైనా లోపాలు వుంటే తప్పనిసరిగా సభ దృష్టికి సభ్యులు తెచ్చినట్లయితే, గౌరవ సభ్యులకు , ఇంకా వివరాలను యిచ్చేందుకు ప్రయత్నిస్తామని తెలియజేస్తున్నాను. అలాగే వారు ఆదాయానికి సంబంధించి వివరాలు అడిగారు. ఆ వివరాలు చదవడానికి చాలా సమయం పడుతుంది. అవి కూడా చెప్పడానికి మేము సిద్ధంగా వున్నాము. మీరు అనుమతి యిచ్చినట్లయితే చదువుతానని తెలియజేస్తున్నాను.

## నీటిపారుదల ప్రాజెక్టులకు క్లియరెన్స్

ప్రశ్న నెం .48.(54)

సర్వశ్రీ ఎం .వి .మైసురా రెడ్డి, జె.సి.దివాకర రెడ్డి, కె.ఆర్.సురేష్ రెడ్డి, కన్నా లక్ష్మీ నారాయణ, శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి. గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) కేంద్ర ప్రభుత్వం, 1996లో ఆమోదించిన సాగునీటి ప్రాజెక్టుల సంఖ్య ఎంత?

బి) ఈ ప్రాజెక్టులపై ఖర్చు చేసిన పైకం ఎంత? వాటి వివరాలేమిటి?

**భారీ,మధ్య తరహా సాగునీటి శాఖా మంత్రి (శ్రీ ఎమ్. వెంకటేశ్వర రావు):-**

అధ్యక్షా, 1996 వ సంవత్సరంలో శ్రీ రాంసాగరు ప్రాజెక్టు 2వ దశను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. అలాగే, శ్రీ రాంసాగరు ప్రాజెక్టు వరద ప్రవాహ కాలువను, పులిచింతల ప్రాజెక్టును, భీమా ఎత్తిపోతల సాగునీటి పథకాన్ని, కె.సి . కాలువ ఆధునికీకరణను 1996లో కేంద్ర ప్రభుత్వం ఆమోదించడం జరిగింది.

శ్రీ రాంసాగర్ ప్రాజెక్ట్ 2వ దశకు రూ. 3,22,45,000 లు ఖర్చు పెట్టడం జరిగింది.

శ్రీ రాంసాగరు ప్రాజెక్ట్‌కు ప్రవాహ కాలువ నిమిత్తం, రూ.5,90,16,000 లు ఖర్చు పెట్టడం జరిగింది.

పులిచింతల ప్రాజెక్ట్‌కు రూ. 1,87,2లక్షలు ఖర్చు పెట్టడం జరిగింది.

భీమా ఎత్తిపోతల సాగునీటి పథకానికి, రూ. 50,75,000 లు ఖర్చు పెట్టడం జరిగింది.

కె.సి కాలువ ఆధునికీకరణ నిమిత్తం, రూ. 1,37,32,000 లు ఖర్చు పెట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను.

డా. ఎం .వి మైసురా రెడ్డి:- మేడమ్ స్పీకర్, ఈ ప్రాజెక్టులన్నీ దాదాపు 1996వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరైనాయని చెప్పారు. వీటికి సి.డబ్ల్యు.సి క్లియరెన్స్ యిస్తున్నది. ఈ శాసన సభలో కూడా , నాకు గుర్తున్నంతవరకూ, 1996లో యునానిమస్‌గా ఒక రెజల్యూషన్‌ను పాస్ చేయడం జరిగింది. ఎందుకంటే ఆనాడు ఈ ప్రాజెక్టుల విషయమై కేంద్ర ప్రభుత్వం క్లియరెన్స్‌లు యివ్వకుండా, ఈరాష్ట్రం పట్ల సవతి తల్లి ప్రేమను చూపుతోందని ఈ హౌస్‌లో విమర్శలు వచ్చాయి.

అందువల్ల తొందరగా క్లియరెన్స్‌ను తేవడం కోసం , ఇక్కడ ఒక తీర్మానం చేసి మనం కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. అంతకు ముందు కూడా , ఈ విషయమై ఒక బుక్ కూడా వేశారు. దీనిని గూర్చి ప్రతి వారూ పార్లమెంటులో అడిగారు. ఆరోజు ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన వ్యక్తులు, ప్రధాన మంత్రి, శ్రీ పి.వి నరసింహా రావు గారు, మంత్రి శ్రీ రంగయ్య నాయుడు గారు కేంద్రంలో వున్నారు. సి.డబ్ల్యు.సి ఛైర్మన్ ఎమ్.ఎస్. రెడ్డి గారు కూడా వున్నారు. ఇంతమంది అక్కడ వున్నా, మన ప్రాజెక్టులు ఏవీ క్లియరెన్స్‌కు నోచుకోవడం లేదని, ఆనాడు యిక్కడ విమర్శించబడి, ఈ సభలో ఒక రెజల్యూషన్ పాస్ చేసుకోవడం జరిగింది. మరి 1996లో క్లియరెన్స్ వచ్చినప్పటికీ, ఇంతవరకూ ఆ నిధులను, ఏ సంవత్సరం, ఎంత ఖర్చు పెట్టినదీ , ఏ ప్రాజెక్టుకు ఖర్చు పెట్టినదీ తెలియడం లేదు. మనం, మన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా చేయాలనుకుంటున్నాము. ఈ విధంగా చేసినట్లయితే, మన ఆంధ్ర ప్రదేశ్ ఏవిధంగా , స్వర్ణాంధ్రగా తయారవుతుంది. స్వర్ణాంధ్ర కావాలంటే , అన్నపూర్ణగా కావాలంటేనూ, ఇరిగేషన్‌లో అభివృద్ధి అవసరం గానీ, ఇన్ఫర్మేషను టెక్నాలజీతో అది సాధ్యం కాదు. కనుక ఇరిగేషన్ రంగాన్ని మరియు వ్యవసాయరంగాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. కనుక ఈ విషయాలను పరిశీలించి, ఏ సంవత్సరంలో,ఎన్ని ప్రాజెక్టులకు, ఎంత నిధులు ఖర్చుపెట్టినదీ, ఏ ప్రాజెక్టులు పూర్తి అయినదీ, ఇంకా ఎంత కాలంలోపు పూర్తి చేయబడుతున్నదీ తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎమ్. వెంకటేశ్వర రావుః- అధ్యక్షా, మైసురా రెడ్డిగారికి చాలా విషయాలు తెలుసు. గతంలో చాలా ప్రాజెక్టులు క్లియరెన్స్ లేక ఆగిపోయాయి. వాటిని గూర్చి మనం రిపోర్టులను తయారు చేసుకోవలసిన పరిస్థితి వుంది. వారు చెప్పినట్లుగా ఈ హౌస్‌లో రెజల్యూషన్ చేసిన మేరకైనా ఈ క్లియరెన్స్ ఇచ్చారనుకుందాము. మరి, మారిన పరిస్థితులకు అనుగుణంగా సి.డబ్ల్యు.సి క్లియరెన్స్ వుంటేనే చాలా పనులు మొదలు పెట్టవలసి వుంది. ఈ రోజు పర్యావరణ శాఖ నుంచి పర్మిషను , ఆర్ అండ్ ఆర్ పర్మిషను, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు పర్మిషను , అలాగే ప్రత్యేకంగా ఇన్వెస్ట్‌మెంట్ క్లియరెన్స్, ప్లానింగ్ కమిషను నుంచి రావలసిన రిపోర్టు, వుంటేనేగానీ ఈ నాడు ప్రాజెక్టులకు పర్మిషను యివ్వడంలేదు. అలాగే ప్రాజెక్టుకు సంబంధించి హియరింగ్స్ పెట్టి, పబ్లిక్ ఒపీనియన్ తీసుకుంటే తప్ప పర్మిషన్ యివ్వకూడదనే డైరెక్షన్స్ కోర్టు నుంచీ, ప్రభుత్వం నుంచీ వున్నాయి. కనుక ఇప్పటికే ఈ ప్రభుత్వం డి.పి.ఆర్. చేయడం కోసం సర్కిల్స్ పెట్టి, డివిజన్స్ పెట్టి, కార్యక్రమాలు ముమ్మరం చేశారు. దాని కోసం ఇదివరలో ఎక్స్‌పర్ట్ కమిటీని వేయడం జరిగింది. రాజకీయాలు చేయకుండా వారు ఒప్పుకున్నందుకు సంతోషం . ఇరిగేషను శాఖ నిధులు పెట్టాలన్న మాటతో మేము ఏకీభవిస్తూ, దాదాపు రూ.4,500 కోట్లు తెచ్చి పెండింగు ప్రాజెక్టులకు, మీడియం ప్రాజెక్టులకు కేటాయించిన రికార్డు వుంది. అదేవిధంగా ముందుకు వెడుతున్నాము. ఆ రిపోర్టు రాగానే ఎ.పి -3 క్రింద, మరియు మేజర్‌గా వేలాది కోట్ల రూపాయలు ప్రాజెక్టులకు యిస్తున్నాము. మీకు నేను స్పష్టంగా తెలియ జేసేదేమంటే , ఈనాడు ఈ విధానం వల్ల ఫుడ్ ప్రొడక్షను బాగుంది. అందువల్లనే, వరద పరిస్థితులలో కూడా మనకు ఫుడ్ ప్రొడక్షనులో ఎటువంటి ఇబ్బందులూ లేకుండా , బాధితులకు సహాయ సహకారాలను అందించగలుగుతున్నాము.

ఉ.10.00

## వాణిజ్యపన్నుల వసూలు ఆదయాన్ని బహిరంగ వేలం వేయడం ద్వారా పెంచుట

ప్ర.నెం .49 (733-బి)
సర్వశ్రీ టి .త్రిమూర్తులు(రామచంద్రాపురం), బి .సత్యానందరావు(కొత్తపేట), శీతంసెట్టి వెంకటేశ్వరరావు(ఎల్లవరం).

గౌరవనీయులైన వాణిజ్య పన్నుల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(ఎ) రాష్ట్రంలో వాణిజ్య పన్ను వసూళ్లను బహిరంగ వేలం ద్వారా నిర్వహించి రాష్ట్ర ఆదాయాన్ని పెంచాలన్న ప్రతిపాదన ఏదైనా వున్నదా;

(బి) అయితే, దాని వివరాలేమిటి?

**వాణిజ్య పన్నుల శాఖ మంత్రి (శ్రీమతి జె .లక్ష్మీపద్మావతి)**

(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ టి .త్రిమూర్తులు: అధ్యక్షా, రాష్ట్రంలో వాణిజ్య పన్ను వసూళ్లను బహిరంగ వేలం ద్వారా నిర్వహించినట్లయితే వందల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఆదాయం పెరిగే అవకాశం వుంది. అటువంటి ప్రతిపాదన చేస్తే బాగుంటుందని మా సలహా.

శ్రీమతి జె .లక్ష్మీపద్మావతి: అధ్యక్షా, ఈ ప్రతిపాదన ఇంతవరకు ఎప్పుడు లేదు. ఇక మీదట కూడా వుండదు. ప్రభుత్వమే సమర్ధవంతంగా అమలు చేయడంలో ముందంజలో ఉందని చెబుతూ మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తు న్నాను.

## గుంటూరు జిల్లాలోని సంగం డైరీచే భూమి బదలాయింపు

ప్ర .నెం .50 (818)

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి, శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి, గౌరవనీయులైన పశుసంవర్ధక ,పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(ఎ) గుంటూరులోని సంగం డెయిరీకి చెందిన 10 ఎకరాల భూమిని ధూళిపాల వీరయ్య మెమోరియల్ ట్రస్టుకు బదిలీ చేసిన మాట వాస్తవమేనా?

(బి) సంగం డెయిరీ ప్రభుత్వానికి చెల్లించ వలసి ఉన్న రూ.1.20 కోట్లు చెల్లించకుండా ఎగగొట్టిన మాట కూడా వాస్తవమేనా?

(సి) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొన్న చర్యలేమిటి?

**పశుసంవర్ధక శాఖ మంత్రి (శ్రీ నిమ్మల క్రిష్టప్ప)**

(ఎ) అవునండి, పూర్వపు డెయిరీ చైర్మన్ అందించిన సేవలకు గుర్తుగా ఈ భూమిని బదిలీ చేయడం జరిగింది.

(బి) లేదండీ.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

డా .ఆర్. రవీంద్రనాద్‌రెడ్డి: అధ్యక్షా, ఈ ప్రశ్నకు తావు లేదు అనుకొంటునే పూర్తిగా తావు ఇచ్చారు. ఎగకొట్టకపోతే 1 కోటి రూపాయల రికవరీ చేశారు? సంగం డెయిరీ ప్రభుత్వానికి చెల్లించిందా? దూళిపాల వీరయ్య మెమోరియల్ ట్రస్టుకు ఇచ్చినటువంటి పద్దతిలో ఎక్కడైనా ట్రస్టులు వుంటే వాళ్ల సేవలు గుర్తించి భూమి ఇవ్వడానికి ప్రభుత్వం ఏదైనా ప్లాన్ చేస్తారా? 10 ఎకరాల భూమిలో ఎటువంటి కార్యక్రమాలు చేపట్టారు?డెయిరీ ఎలాయిడ్ ప్రాజెక్ట్సు తీసుకొన్నారా? లేకుంటే అదర్‌ద్యాన్ ఎల్లైడ్ ప్రాజెక్ట్సు తీసుకోవడం జరిగిందా?

శ్రీ ఎన్.క్రిష్టప్ప: అధ్యక్షా, ప్రభుత్వానికి చెల్లించవలసిన బకాయిలు అడిగిన తక్షణమే చెల్లించారు తప్ప ఎగగొట్టిన మాట వాస్తవం కాదు. ఆ రోజు మనకు దాదాపు సంగం డెయిరీలో రాష్ట్ర ప్రభుత్వం 81 లక్షల రూపాయలు వాటా మూల ధనం కలిగివుంటుంది. సంగం డెయిరీ వారు తెనాలి సబ్ ట్రెజరీలో చలనా నెం .960, తేదీ 12-12-1996 ద్వారా ఈ మొత్తాన్ని చెల్లించడం జరిగింది. వాళ్లు ఎగగొట్టినటువంటి విషయం వాస్తవం కాదు. గుంటూరులోని సంగం డెయిరీకి చెందిన 10 ఎకరాల భూమిని ధూళిపాల వీరయ్య మెమోరియల్ ట్రస్టుకు బదిలీ చేసినటువంటి విషయం మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఇతర డెయిరీలకు సంబంధించిన విషయాలు సపరేట్‌గా క్వొశ్చన్ వేస్తే తప్పకుండా సమాధానం మీ దృష్టికి తీసుకొని వస్తాను.

డా ఆర్. రవీంద్రనాద్‌రెడ్డి: అధ్యక్షా, వారు చేసిన సేవలు గుర్తించి మిగతా డైయిరీలకు కాని ప్రభుత్వ సంస్థలకు కాని ఇవ్వడానికి ప్రభుత్వం వారు సిద్దంగా ఉన్నారా? ఈ 10 ఎకరాల భూమిలో ఎటువంటి యాక్టివిటిస్ తీసుకోవడం జరిగింది?

శ్రీ ఎన్. క్రిష్టప్ప: అధ్యక్షా, సంగం డెయిరీలో 30-9-1994 సర్వసభ్య సమావేశం తీర్మానంనెం.4ద్వారా ధూళిపాల వీరయ్యచౌదరి స్మారక ట్రస్టుకు 10 ఎకరాల భూమిని బదలీ చేయడం జరిగింది.దీనియొక్క ముఖ్య ఉద్దేశ్యాలు గ్రామీణ ప్రాంతాలలో స్వయం ఉపాధి అవకాశాలు అభివృద్ధి పరచడం, పాడి పరిశ్రమ, పశుపోషణ,పాలఉత్పత్తిదారులకు, గ్రామీణ యువకులకు శిక్షణ ఇవ్వడం,సాహిత్యం,కళలు , విజ్ఞానశాస్త్రాలలో తదితర అంశాలను ప్రత్యేకించి పాడిపరిశ్రమలో ప్రోత్సాహాన్ని అందివ్వడానికి అన్నీ స్థాయిలలో విద్యాసంస్థలు స్థాపించి నిర్వహించడం , పశు ప్రదర్శనలు, పాల దిగుబడి పోటీలు వగైరా నిర్వహించడం , వ్యవసాయదారులకు ఉపయోగపడే గోష్ఠి కార్యక్రమాలను నిర్వహించడం, గుంటూరు జిల్లాకు చెందిన పాల ఉత్పత్తిదారులకు ఆర్థిక సహాయం అందించడం, అధునాతన పాడి పరిశ్రమ మెరుగైన సామర్ద్యాల కొరకు సంగం డైయిరి సిబ్బందికి శిక్షణ ఇవ్వడం . ఈ ఉద్దేశ్యంతో 10 ఎకరాల భూమిని ధూళిపాల వీరయ్య మెమోరియల్ ట్రస్టుకు ఇవ్వడం జరిగింది.

డా .ఆర్. రవీంద్రనాధ్‌రెడ్డి: అధ్యక్షా, ఈ పద్దతి మిగతా చోట్ల కూడా ఇస్తారా అని అడిగాను.

శ్రీ ఎన్. క్రిష్టప్ప: అధ్యక్షా, ఈ భూమిని ఇచ్చేది సొసైటీ చేసుకొన్న తీర్మానాన్ని బట్టి ఉంటుంది. తీర్మానం చేసుకొనేటటువంటి అధికారాలు సొస్తైటీస్‌కు ఉన్నాయి. ఆ విధంగా తీర్మానం చేసుకొంటే ఆ సొస్తైటీ ద్వారా ఇచ్చే అవకాశాలు ఉన్నాయి.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు
## ( అనుబంధము - 1 )

## <u>జీరో అవర్</u>

శ్రీ కె. వెంకటరెడ్డి (నల్గొండ): అధ్యక్షా, రాష్ట్రంలో గత 90 రోజులుగా విద్యుత్ చార్జీలు హెచ్చింపుపై జరుగుతున్న ఉద్యమంలో అక్రమ కేసులు పెడుతున్నారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో శాంతియుతంగా ఈ పోరాటంలో పాల్గొంటున్న అమాయక ప్రజలపైన కాంగ్రెస్, కమ్యునిస్టు కార్యకర్తలపైన అక్రమ కేసులు పెడుతున్నారు. నేను హైద్రాబాదులో ఉన్నా సంఘటన జరిగినప్పుడు ఆ ప్రాంతంలో లేనప్పుడు కూడా నాపైన అక్రమ కేసులు పెడుతున్నారు. జులై 14వ తారీఖున మా జిల్లా ఇన్‌చార్జీ మంత్రి విద్యాధరరావు వచ్చినప్పుడు ఘొరావ్ చేసే కార్యక్రమంలో ప్రజలు శాంతియుతంగా వినతి పత్రం ఇవ్వడానికి వస్తే లాఠీ చార్జీ చేయడంవలన చాలామంది అమాయకులు గాయపడ్డారు. నాకు సంబంధం లేకున్నా నా మీద నాన్‌బెయిల్‌బుల్

కేసు పెట్టారు . నాతోబాటు కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులపైన అక్రమ కేసులు పెట్టారు. అనంతపురం జిల్లాలో హిందూపూర్‌లో 14 మంది పైన నాన్‌బెయిల్‌బుల్ కేసులు పెట్టి అరెస్టు చేయడం జరిగింది. నెల్లూరు జిల్లా డి సిసి ప్రెసిడెంటు శ్రీ సి.వి .శేషారెడ్డి వారితోబాటు రామనారాయణరెడ్డిని బంద్ కంటే ముందు రోజు అర్ధరాత్రి పోలీస్ స్టేషన్‌కు పిలిపించి చలో అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొనడానికి హైద్రాబాదు వెళ్లకూడదని చెప్పి ఆ రాత్రి అంతా పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించడం జరిగింది. శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి యువజన కాంగ్రెస్ నాయకుడు మీద టాడా కేసు పెట్టడం జరిగింది. శ్రీధరరెడ్డిగారు బంద్ రోజున శాంతియుతంగా కలెక్టర్ ఆఫీసుకు వెళితే టాడా కేసు పెట్టారు. నిన్న హోం మంత్రిగారు హౌస్‌లో హామీ ఇచ్చిన తరువాత కూడా దేశద్రోహం క్రింద అరెస్టు చేయడం జరిగింది. శాంతియుతంగా కలెక్టర్ ఆఫీసుకు వెళ్లి నల్లజండా ప్రదర్శించినందుకు దేశద్రోహం కేసు పెట్టడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్, కమ్యూనిష్టు కార్యకర్తలపైన సానుభూతిపరులపైన అక్రమ కేసులు పెట్టి వేధించడం జరుగుతోంది.

ఉ. 10.10

అరెస్ట్ చేయబడిన శ్రీధర్‌రెడ్డి జైలులో నిరాహారదీక్ష జరుపుతున్నాడు. అతనికి సంబంధంలేకపోయినప్పటికీ అతనిపై దేశద్రోహం కేసు పెట్టారు. ఇది కూడా ఇంతకుముందు వంటిదే. హోంమంత్రిగారు ఈ విషయంలో ఎస్యూరెన్స్ ఇవ్వాలి. పోలీసులు ఈ కేసు ఉపసంహరిస్తారా, లేదా? శాంతియుతంగా గత 90 రోజులుగా విజయవాడ, నల్గొండ మొదలగు ప్రాంతాలలో లక్షలాదిమంది సత్యాగ్రహంవంటి పద్ధతులలో పోరాటం చేస్తుంటే పోలీసులు అటువంటి వారిపై కేసులు పెడుతున్నారు. వినతిపత్రం ఇవ్వటానికి కారుకు అడ్డం వెళితే నాన్‌బెయిలబుల్ కేసుపెట్టారు. నల్గొండ జిల్లాలో పెట్టిన కేసులు ఒక్కసారి చూడండి. నాపై కూడా నాన్‌బెయిలబుల్ కేసుపెట్టారు. మా ఇంటి మీదకువచ్చి పోలీసులు బెదిరించారు. ఒక గౌరవసభ్యుని ఇంటిపైకి మీ పర్మిషన్‌లేకుండా పోలీసులు ఎట్లావచ్చారు? ఒక ఇన్సిడెంట్ జరగ్గానే కాంగ్రెస్ నాయకులందరినీ హింసించటం జరుగుతోంది. ఈ ఉద్యమంలో శాంతియుతంగా పాలుపంచుకుంటున్న వారిని ఇకముందైనా విడిచిపెట్టండని కోరుతున్నాను. ఇంతకుముందు పెట్టిన కేసులు విత్‌డ్రా చేయాలి. ఉద్యమంలో పాల్గొంటున్న కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలపైన ఈ ప్రభుత్వం, ఈ తెలుగుదేశం ప్రభుత్వం రాబోవు ఎలక్షన్సను దృష్టిలో పెట్టుకుని బెదిరించాలనో, ఇంకా వేధించాలనో వారి మీద కేసులు పెడుతున్నారు. నల్గొండ జిల్లాలో కేసులులేని కాంగ్రెస్ కార్యకర్త లేడంటే అతిశయోక్తి కాదేమో! నల్గొండ కాన్‌స్టిట్యుయెన్సీలో నాకు తెలిసినంతవరకు క్రింది స్థాయినుండి జిల్లా నాయకుల స్థాయివరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై కేసులు పెట్టారు. దీనిపై హోంమంత్రిగారు వెంటనే సమాధానం చెప్పాలి. ఈ కేసులవల్ల కాంగ్రెస్‌వారు ఇంటివద్ద కూడా ఉండే పరిస్థితి లేదు. రాజకీయ లబ్ధి పొందాలని ఆలోచిస్తున్నారో, ఏమో నాకు తెలియదుగాని కాంగ్రెస్ పార్టీ వారందరినీ వేధిస్తున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిఒక్క పౌరునికీ స్వేచ్ఛ ఉంది. వినతిపత్రం ఇవ్వటానికి వెళితే నాన్‌బెయిలబుల్ కేసు పెట్టడం సరికాదు. ఉద్యమంలో భాగంగా మేము చేపట్టిన ''ఛలో అసెంబ్లీ'' కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీవల్లే హింస జరిగింది. గత 90 రోజులుగా మేము చేస్తున్న ఉద్యమంలో ఎక్కడా హింస చోటుచేసుకోలేదు. అది వారు కావాలని చేసిన హింస తప్ప మరొకటి కాదు. ఏదిఏమైనప్పటికీ కాంగ్రెస్‌వారిపై పెట్టిన కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలి. దీనిపై హోంమంత్రిగారు వెంటనే సమాధానం చెప్పాలి. పెంచిన విద్యుత్ ఛార్జీల మీద ఉద్యమం చేస్తున్నాము. అందువల్ల రాష్ట్రంలోని అమాయక ప్రజలందరినీ జైళ్లలో వేస్తున్నారు. దాదాపు 470 మంది మీద కేసులు పెట్టారు. నా మీద కూడా కేసు పెట్టారు. అమాయక ప్రజలపై, కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలపై మరియు సానుభూతిపరులపై పెట్టిన కేసులన్నీ విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను. ఆవిధంగా పెట్టిన కేసులన్నీ ఉపసంహరిస్తారా, లేదా? ఇకముందు కూడా మేము శాంతియుతంగా మా ఉద్యమం కొనసాగిస్తాము. ఎం.ఎల్.ఎ. క్వార్టర్స్‌పై దాడిచేసిన వారిపై చర్య తీసుకోవాలి. దానిపై కూడా హోంమంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: మేడమ్ స్పీకర్, గౌరవసభ్యులు తెలియచేసింది నోట్‌చేసుకున్నాను. అప్రాప్రియేట్ యాక్షన్ తీసుకుంటాను.

శ్రీ కె. వెంకటరెడ్డి: మేడమ్ స్పీకర్, ఒక్క నిమిషం. మొన్న చిట్యాలలో కూడా బస్సు అద్దాలు పగలగొట్టాడన్న దానికి సంబంధించి ఒక కార్యకర్తను పోలీస్ స్టేషన్‌లో 8 రోజులుగా ఉంచటం జరిగింది. అతనిని ఇంతవరకు కోర్టులో హాజరుపరచలేదు. హోంమంత్రిగారు వెంటనే సమాధానం చెప్పాలి. పెట్టిన కేసులు విత్‌డ్రా చేస్తారా, లేదా?

SRI K.R. SURESH REDDY: Going by the seriousness of the issue, the Honourable Minister can reply. మంత్రిగారిని స్పెసిఫిక్‌గా రియాక్ట్ అవ్వమని చెప్పండి.

శ్రీ ఎమ్. ధర్మారావు(హన్మకొండ): రాష్ట్రంలోని 109 మునిసిపాలిటీలలోని వందలాది పాఠశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు గత 6 మాసాలనుండి జీతాలు ఇవ్వటంలేదు. వీరు అనేక బాధలుపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందరిని పాఠశాలలకు పంపించటానికి ఈమధ్య కాలంలో ''చదువుకుందాం రా'' అనే కార్యక్రమం చేపట్టింది. అయినప్పటికీ ఈరకంగా అధ్యాపకులకు జీతాలు ఇవ్వకుండా వారిని ఇబ్బందులపాలుచేయటం సరికాదు. తక్షణ కర్తవ్యంగా దీనిని తీసుకుని ఎప్పటిలోగా వారికి జీతాలు చెల్లిస్తారని గౌరవ పురపాలకశాఖా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్: గౌరవసభ్యులు స్పెసిఫిక్‌గా ఏదైనా ఒక మున్సిపాలిటిగురించి చెబితే నోట్ చేసుకుంటాను. రాష్ట్రంలో ఉన్న 109 మున్సిపాలిటీల్లో ఆ పరిస్థితి లేదు.

శ్రీ ఎమ్. ధర్మారావు: స్పెసిఫిక్‌గా ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో 36 పాఠశాలల్లో పనిచేస్తున్న 314 మంది టీచర్స్ విషయం పరిశీలించండి.

మేడమ్ స్పీకర్: ఇన్ఫర్మేషన్ పంపించండి.

శ్రీ ఎన్.ఎమ్‌డి. ఫరూక్: నోట్ చేసుకున్నాను.

جناب سید سجاد - عازمین حج راست حیدر آباد سے جدہ جانے کیلئے چیف منسٹر صاحب اس سلسلہ میں کیاکاروائی کے ہیں- مرکزی حکومت کے آپ پارٹنر ہے عازمین حج کی سہولتوں کے تعلق سے آپ کیا کر رہے ہیں- درگم کے پاس ایک مسجد کو شہید کی گئی-حڈا کے آفیسر س کی اس زمین پر نظر ہے- محترمہ اسپیکر صاحبہ آپ کے ذریعہ میں منسٹر صاحب سے اپیل کر تاہوں کہ جو حاجی آندھرا پردیش سے جدہ جاتے ہیں ان کو سیدھا حیدر آباد کے پروازوں سے جدہ جانے کے لئے آپ نے سنٹرل گورنمنٹ سے کیا نمائندگی کی ہے-

جناب این ایم فاروق - آپ اور ہم سب ملکر چیف منسٹر صاحب کا شکریہ ادا کرنا چاہئے کیونکہ چیف منسٹر صاحب کی نمائندگی پر سنٹرل گورنمنٹ نے آندھرا پردیش کے حاجیوں کیلئے راست پروازیں بیگم پیٹھ ایرپورٹ سے جدہ جانے کے انتظامات کردیئے ہیں-

శ్రీ ఎన్. నరసింహయ్య: అధ్యక్షా, ఈరోజు ఆంధ్రదేశవ్యాప్తంగా ఉన్న చేతి వృత్తులవారిలో చేనేత కార్మికులు ఎంతోమంది ఉన్నారు. వారు చేతితో నేసిన బట్ట ఆప్కో కేంద్రాలలో అమ్ముడుపోక ఇప్పటికే అనేక ఇబ్బందులు పడుతున్నారు. 47 ఆప్కో కేంద్రాలను మూసివేస్తున్నట్లు ఆప్కో సంస్థ నిర్ణయించింది. మండల వాణిజ్య కేంద్రాలు మరియు రాష్ట్రంలోగల పలు విక్రయ కేంద్రాలను మూసివేస్తున్నట్లు నిర్ణయించారు. మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఇతర అధికారులు ఇష్టం వచ్చినట్లు దీనిని తయారుచేశారు. ఈనాడు చేనేత కార్మికులను ఆదుకునే విధంగా ముందుకుపోతున్నామని ప్రభుత్వం చెబుతోంది. ఒకవైపు బకాయిలు ఇవ్వలేదు. ఇప్పుడు మూసివేస్తే వారి పరిస్థితి మరీ అధ్వాన్నం అయిపోతుంది. ''చేతాడుకు అందకపోతే బావి పూడ్చినట్లు''గా ఉంది. సమయంలో తీసుకోవలసిన చర్యలు తీసుకోకుండా ఈవిధంగా చేయటం సరికాదు. ఈరోజు రూ.480 కోట్లు గవర్నమెంట్ చిన్న పరిశ్రమలు మరియు చేత వృత్తుల వారి కోసం ఇస్తుందని చెబుతున్నారు. ఇదంతా చూస్తుంటే ''నోటితో మాట్లాడుతూ నొసటితో వెక్కిరించినట్లు'' ఉంది. చేతి వృత్తులవారి సమస్యలను పరిష్కరించుట కొరకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేయవలసిన అవసరం ఉంది. ''చెప్పేది ఒకటి, చేసేది ఇంకొకటి'' కాకుండా ఉండాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ.10.20

శ్రీ పడాల భూమన్న:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. దీనికి సంబంధించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ కె దయాకర్‌రెడ్డి (అమరచింత):- అధ్యక్షా, అమరచింత నియోజకవర్గంలో డాక్టర్లు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆత్మకూరు హెడ్‌క్వార్టర్ లోగల పి.హెచ్.సి.లో ఆపరేషన్ థియేటర్ చాలా రోజుల నుంచి రిపేర్‌లో వుండి సరిగా లేకపోవడం వల్ల సుదూర ప్రాంతాల నుంచి ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్‌కోసం వచ్చిన మహిళలు వెనక్కి వెళ్లిపోతున్నారు. గతంలో ప్రతి వారం 30 నుంచి 40 ఆపరేషన్లు జరిగేవి. కలెక్టర్ దృష్టికి, సంబంధిత అధికార్ల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లినా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కావున ఆపరేషన్ థియేటర్‌ను త్వరగా రిపేర్ చేసి, అక్కడ ఫ్యామిలీ ఆపరేషన్లు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను..

ధన్వాడ హెడ్ క్వార్టర్స్‌లో గత నాలుగు నెలలుగా రెండు డాక్టర్ పోస్టులు ఖాళీగా వున్నాయి, డాక్టర్లు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు . కావున ఎప్పటిలోగా ఈ ఖాళీలను భర్తీ చేస్తారో దయచేసి ఆరోగ్య శాఖామంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

డా. ఎస్ .అరుణ:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తగిన చర్యలు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

SMT.R.SOBHA (Madanapalli) : Esteemed Madam Speaker, the people of Madanapalle, Chittoor District have been suffering from drought. Through you, I would like to know from the Hon'ble Minister as to whether there are any proposals with the Government to take up the construction of new reservoirs. If so, when are the works likely to commence?

శ్రీ కె.ఇ.ప్రభాకర్:- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య(ఎల్లందు):- అధ్యక్షా, మీరు నాకు జీరో అవర్‌లో మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు గాని, ప్రభుత్వం వారు నాకు సమాధానం చెప్పకుండా తప్పించుకుంటారేమో, ఆవిధంగా జరగకుండా చూడాలని మిమ్ములను కోరుతున్నాను. 28వ తారీఖున జరిగిన లాఠీ ఛార్జీలో నేను తుక్కుతుక్కుగా దెబ్బలు తిన్నాను, నేను ఎం ఎల్..ఏ .ను అని చెప్పినా, వినకుండా నీవెవడివైతే మాకేమంటూ, బూతులు తిడుతూ కొట్టారు. నిన్న, మొన్న జరిగిన చర్చల్లో నాగురించి ఆందోళన వ్యక్తం చేస్తూ మాట్లాడిన ప్రతిపక్ష నాయకులకు, మజ్లిస్ నాయకులకు, వామపక్ష నాయకులకు అభినందనలు తెలియజేస్తున్నాను.

ఈరోజు నేను కండిషనల్ బెయిల్‌తో బయటకు వచ్చాను. నామీద 307 ఐపిసి క్రింద కేసు పెట్టారు. పోలీసు వాళ్లను హత్య చేయడానికి ప్రయత్నించానని నామీద, నాతోటి నాయకుల మీద కేసులు పెట్టారు. అధ్యక్షా, మీరు నాకొకటి చెప్పాలి , మన శాసనసభ్యులకు సంబంధించి అవతలి వాళ్లు ఏదైనా చేయదలుచుకున్నపుడు ముందు మీ పర్మిషన్ తీసుకోవాలని వుంది . అయితే మా విషయంలో ఆ పని పోలీసులు ఆ పని చేశారో లేదో తెలియదు. మీనుంచి పర్మిషన్ తీసుకున్న తర్వాత కూడా మమ్ములను వదలి పెట్టాలా, లేక అలాగే వుంచుకోవాలా అనే విషయం స్పష్టంగా లేదు. ఆరోజు నాతోబాటు సురవరం సుధాకర్‌రెడ్డి, మాజీ ఎం .ఎల్.ఏ. ఆంజనేయులు గారు కూడా అక్కడే వున్నారు. మేమంతా ఫ్లైవోవర్ బ్రిడ్జి అగ్రభాగాన వున్నాం . మాజనం అదుపు తప్పితే కంట్రోలు చేయడానికి అక్కడ పెద్ద ఫోర్స్ వుంది, అదేవిధంగా బలమైన ఇనుప కంచెను పెట్టారు. మేము అక్కడికి రాగానే పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడం జరిగింది, దీనికంటె ముందు కాల్పులు మొదలు పెట్టారు, మేమంతా అక్కడే కూర్చున్నాం .

అయిపోయిన దానికంటె ఎక్కువగా ఇపుడు మేము రోజూ పోలీసు స్టేషన్‌కు వెళ్లి సంతకం పెట్టాలని చెబుతున్నారు. ఒకవైపు సభలో సభ్యులు మాట్లాడుతూ, రాష్ట్రంలో వరదలు వచ్చాయి, బాధితులను పరామర్శించే మానవత్వం కూడా లేదని అంటున్నారు. మా నియోజక వర్గంలో కూడా చెరువులు, కుంటలు తెగిపోయాయి, ఇక్కడ నేనేమో కండిషనల్ బెయిల్ మీద వున్నాను . అక్కడ నా ప్రజల సంగతేమిటి? ఈ కండిషనల్ బెయిల్ సంగతేంటి?

మన హోంమినిస్టర్‌గారు, అలాగే ఒక బాధ్యత గల పోలీసు ఆఫీసర్ మాగురించి పాయింటవుట్ చేశారు. పోలీసుల చేతుల్లోంచి తుపాకీలను లాక్కొని ఫైర్ చేయడానికి ప్రయత్నించామని, అదే విషయం ఎఫ్.ఐ.ఆర్ .లోకూడా మెన్షన్ చేశారు. నేను సిపిఐ(ఎంఎల్) మెంబర్‌నైతే, సిపిఎం మెంబర్ అని తప్పుగా వ్రాశారు . ఎం.ఎల్.ఏ. లను అరెస్ట్ చేసిన విషయం మీకు తెలియదేమో గాని, మమ్ములను వదలిపెట్టండి, ఎందుకు అరెస్ట్ చేస్తున్నారు, మాకు దెబ్బలు తగిలాయి అని చెబుతున్నా పట్టించుకోకుండా, మాకు సంబంధం లేదంటూ పట్టుకునిపోయి వ్యాన్ ఎక్కించారు. రాత్రి పదిగంటలకు ఒక పోలీసు ఆఫీసర్ మమ్ములను నాంపల్లి పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి వరండాలో పడుకోమన్నారు. రేపు నేను అసెంబ్లీకి వెళ్లాలి, నన్ను వదలి పెట్టండని అడిగినా, మాకు పైనుంచి ఆర్డర్స్ లేవు, వదలి పెట్టమని అన్నారు. ఈరోజు 9 గంటలకు మమ్ములను కోర్టుకు తీసుకెళ్లారు. వారి దగ్గర అసలు అరెస్ట్ చేసినట్లు కూడా ఆధారాలు లేవు. మాకు దెబ్బలు తగిలాయి, మాఒళ్లు హూనం అయిందని చెబితే, మేజిస్ట్రేట్ గారే హాస్పిటల్‌కు పంపించారు. హాస్పిటల్‌లో డాక్టర్లు ఎక్స్‌రే తీసి, మోచేతి జాయింట్ దగ్గర ఫ్రాక్చర్ అయిందని చెప్పి కట్టు కట్టారు. ఈరోజు ఉదయం, నిన్న కూడా నాంపల్లి పోలీసు స్టేషన్‌లోనే వున్నాం, కోర్టుకు వెళ్లిన తర్వాత కండిషనల్ బెయిల్ ఇస్తూ, రోజూ పోలీసు స్టేషన్‌కు వెళ్లి సంతకం పెట్టాలని , సిటీ వదలి వెళ్లడానికి వీలు లేదని చెప్పడం జరిగింది. 29వ తేదీనాడు స్పీకర్‌గారు సీట్లో లేనపుడు ప్యానల్ స్పీకర్‌గారు ఒక స్టేట్‌మెంట్ ఇస్తూ, మామీద 307 ఐపిసి క్రింద కేసు పెట్టలేదని చెప్పారు, దీన్ని మేము కూడా టి .వి.లో చూశాం . కేసు పెట్టకుండానే మమ్ములను కండిషనల్ బెయిల్ మీద వదలిపెట్టారా? దీన్ని బట్టి చూస్తుంటే పోలీసులు సభాహక్కులను కూడా కాలరాస్తున్నారు, సభను కూడా లెక్కచేయడం లేదనిపిస్తోంది.

(ఈదశలో కాంగ్రెస్ సభ్యులు ''షేమ్, షేమ్'' అని అన్నపుడు అధికార పార్టీ సభ్యులు కూడా లేచి అంతరాయం కల్గించారు.)

శివాజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు. నాకు న్యాయం జరగాలి, నాకు నష్టం జరిగింది, నన్ను మాట్లాడనివ్వండి.

శ్రీ జక్కంపూడి రామ్మోహన్‌రావు(కడియం):- తోటి శాసనసభ్యునిపై సానుభూతి చూపిస్తారనుకుంటే వారు ఈవిధంగా ఎగతాళి చేస్తారా? అధ్యక్షా, మీరు ఆ స్థానంలో వుండి వారికి ఒక్క ముక్క కూడా చెప్పడం లేదు. దెబ్బలు తిన్న సభ్యుడు తన బాధను ఈ సభలో చెప్పుకునే హక్కు లేదా? వాళ్లు కావాలనే ఆవిధంగా చేస్తున్నారు.

శ్రీ గుమ్మడి నర్సయ్య:- అధ్యక్షా, శివాజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు. శివుడిలాంటి చంద్రబాబునాయుడిగారి ఆజ్ఞతో చీమల్లాంటి పోలీసులు మమ్ములను విచ్చలవిడిగా కుట్టేశారు. విషయమేమంటే మేము, మా నాయకులంతా అక్కడ కూర్చున్నారు, జనమంతా ప్రక్కకు వెళ్లిపోయారు, ఒక ఆఫీసర్ వచ్చి మమ్ములను అరెస్ట్ చేస్తున్నామని చెప్పి బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద వ్యాన్ ఎక్కించారు. మాకు దెబ్బలు తగిలాయి, హాస్పిటల్‌కు తీసుకెళ్లండని చెప్పినా పట్టించుకోలేదు. అప్పుడే వ్యాన్ ప్రక్కన వున్న ఒక ఎస్.ఐ. ధన్ మని పెట్రోల్ బంకు పక్కన వున్న ఒక కానిస్టేబుల్‌ను కాల్చాడు, అతను వెంటనే కూలిపోయి, స్పృహ తప్పిపోతే, మిగతావాళ్లు అక్కడికి వెళ్లి అతన్ని హాస్పిటల్‌కు వ్యాన్‌లో తీసుకెళ్లారు. ఈ ఎస్.ఐ.తోబాటు సత్తార్ అనే కానిస్టేబుల్ 303 రైఫిల్‌తో ఫైర్ చేస్తూ ముందుకు వెళ్లడం జరిగింది. మావాళ్లు కూడా ఇద్దరు పడిపోయారు. మేమందరమూ కూడా అక్కడే నిలబడి

వున్నాం, నిజానికి పోలీసులు కాళ్లకన్నా ఫైర్ చేయాలి లేదా పైకి ఫైర్ చేయాలి, ఆవిధంగా చేయకుండా గురి చూసి కాలుస్తున్నారు, అసలు అక్కడ వాటర్ కేనన్‌లతో నీళ్లను చిమ్మే అవకాశం లేదు, భాష్ప వాయువు ఉపయోగించే అవకాశం కూడా లేదు..
ఉ.10.30

మమ్ములను చూడకుండా చేయడానికి, సివిల్ డ్రెస్‌లో ఉన్న వారు బయ్యబయ్య రాళ్లు వేశారు. మేము ఉన్న వాహనం అద్దాలు పగిలాయి.

(అంతరాయం)

ఎందుకు తొందర పడతారు? నేను అక్కడ ప్రత్యక్ష సాక్షిని. ఆ సాక్ష్యాన్ని తప్పించడం కోసం, ఆ కేసు నా మీద పెట్టాలని ప్రయత్నం చేశారు. నేను తుపాకి గుంజుకున్నానంటున్నారు. మీడియా వాళ్లు అక్కడ ఉన్నారు. అధ్యక్షా, ఆ మీడియా క్యాసెట్ తెప్పించుకోండి. ఆ ఎస్.ఐ. ఖచ్చితంగా దొరుకుతాడు. ఆ ఎస్ఐ, కానిస్టేబుల్ వారందరూ దొరుకుతారు. నేను తుపాకి గుంజుకున్నట్టుగా ఎక్కడైనా ఉంటే, నన్ను కూడా ఉరి తీయండి. నా మీద మర్డర్ కేసు పెట్టండి. నాకోరిక ఏమిటంటే ఎస్ఐని దొరికించుకోవాలి, జ్యుడిషియల్ ఎంక్వైరీ వేసి, వారికి సరైన శిక్ష పడేలా చేయాలి. అసెంబ్లీలో విద్యుత్ చార్జీలు తగ్గించాలంటే, సస్పెండ్ చేసి బయటకు పంపించారు. చాలామంది ఎమ్.ఎల్.ఎలు పదకొండు రోజులు నిరాహార దీక్ష చేస్తే కూడా పట్టించుకోలేదు. నేను జనంతో వస్తూంటే, నన్ను జనంలో పడేసి బాదారు. ఇది చేసి తప్పించుకోవటం కోసం, తప్పుడు కేసు పెట్టి అక్రమ కేసు బనాయించారు. ఈ రోజు ఇక్కడకు రావటానికి అవకాశం కల్పించిన మెజిస్ట్రేట్‌గారికి మీ ద్వారా కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను. ఈ అటెంప్ట్ టు మర్డర్ కేసు పెడితే మూడు నెలల వరకు బెయిల్ ఇవ్వకూడదు. ఈ రోజు పేపర్లో ఈ కేసుకు, డైరీలో మెన్షన్ చేసిన దానికి సంబందం లేదని, తప్పుడు కేసని అన్నారు.ఇంత ఉండి కూడా, మెజిస్ట్రేటుగారు నిర్ధారణ చేసుకున్న తరువాత కేసును కొట్టి వేయవచ్చు లేదా నాకు కండిషన్ బెయిల్ లేకుండానే నన్ను వదిలి వేయవచ్చు. తను చట్ట పరిధిలో ఉండి కూడా గవర్నమెంటు నుంచి వత్తిడి వస్తుందనే, ఆ కండిషన్ బెయిల్ కూడా ఇచ్చారేమోనని అనుకుంటున్నాను. మేము 22మందిమి ప్రజా సంఘాల వారము, పార్టీలకు సబందించిన వారము, బాధ్యత కలిగిన స్టేట్ నాయకులము. ప్రజాస్వామ్యంలో పార్టీకి సంబందించిన వాళ్లము. మేము ఎన్నో ప్రోగ్రామ్స్ చేశాము. మన ప్రభుత్వానికి, మన నాయకులకు తెలుసు. మేము ఎక్కడైనా రెచ్చిపోయామా? మమ్ములను ఇప్పుడు తీవ్రవాదులంటున్నారు. జనశక్తి, న్యూ డెమోక్రసీ తీవ్రవాద పార్టీలంటున్నారు. కాంగ్రెసు గవర్నమెంటు అధికారంలో ఉన్ననాడు, ప్రజలు ఎదుర్కొన్న అన్యాయాలకు, మా నాయకత్వంలో పోరాటాలు చేస్తూ ఉంటే, ఆ పోరాటాలను మన అశోక్ గజపతి రాజుగారు, వెంకటేశ్వర రావు గారు, నాగేశ్వరరావు గారు బలపరిచారు. మీరు కూడా సారా ఉద్యమంలో మా మహిళా సంఘాల నాయకులతో , దగ్గుపాటి, ఎన్‌టిఆర్‌గారు, అందరూ కూడా మాకు మద్దతు ఇచ్చి, మాతో కలిసి మా డయాస్ మీద మమ్ములను బలపరుస్తూ మాట్లాడిన విషయాలు ఉన్నాయి. మా పార్టీకి దళాలున్నాయని తెలుసు. రామారావుగారు మాట్లాడుతూ, నక్సలైట్లు కూడా దేశభక్తులే, వారు కూడా నాతో చేతులు కలిపితే ఎర్రకోట మీద జెండా ఎగుర వేస్తానని అన్నారు. ఈ రోజు ముఖ్యమంత్రిగారు తీవ్రవాదులు, తీవ్రవాదులు అంటున్నారు. తీవ్రవాదులు చేయబట్టే జరిగిందని, మా మీద అభాండాలు వేస్తున్నారు. అప్పుడు తీవ్రవాదం కాదా? ఇప్పుడే తీవ్రవాదులుగా మారిపోయామా? తీవ్రవాదులంటే అర్థం ఏమిటో అర్థ కావటం లేదు. ఎమ్.ఎల్. పార్టీ, న్యూ డెమోక్రసీ ఒక సిద్దాంత పార్టీ, కమ్యూనిస్టు పార్టీ అనుకుంటున్నాను. తీవ్రవాదులు, ఉగ్రవాదులు అంటే నేను అంగీకరించడం లేదు. వీటన్నింటి గురించి తెలిసి, కాంగ్రెసు గవర్నమెంటు ఉన్ననాడు మమ్ములను ఎందుకు బలపరిచారు? సత్తివాడ ఎన్నికలలో కాంగ్రెసును ఓడించడానికి, తెలుగుదేశం ఎమ్ఎల్ఎలను గెలిపించడానికి మా మద్దతు, ఓట్లు అవసరం అయ్యాయి. అప్పుడు లేని తీవ్రవాదం, ఇప్పుడెందుకు పులుముతున్నారు? ఇప్పుడెందుకలా ముద్ర వేశారు? ఒక కుక్కను చంపడానికి, ఒక ప్లాన్ వేసుకొని పిచ్చి కుక్క అని ముద్రవేసి ఆ కుక్కను చంపడానికి చూస్తున్నారు. విప్లవ పోరాటాలు చేసే వారి మీద దాడి చేయడానికి ఒక ప్లాన్ తయారు

చేసుకుంటున్నారు. అలా దాడి చేయడానికి ఆఫీసర్లు, అధిపతులు అందరూ ప్లాన్ చేసుకున్నారు. అబద్దాలు అన్నీ మాట్లాడుతున్నారు. అబద్ధం అనే మాట సభలో వాడకూడనిదయితే నన్ను క్షమించాలి. ఆ విధంగా అబద్దాలు ఆడుతున్నారు. ప్రజలకు రక్షణ లేదు. ప్రజాస్వామ్యం అనేటువంటిది చాలా గౌరవమైనటువంటిది. ఇది ప్రజాస్వామ్యమా అని అడుగుతున్నాను. ప్రజాస్వామ్యం అనే పదానికి అర్థం ఏమిటో చెప్పాలి. ప్రజాస్వామ్యానికి గౌరవం ఇస్తూ మిమ్ములను అడుగుతున్నాను. మా 22 మీద పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నాను. ఈ గొడవ అంతటికి కారణం తెలియాలంటే జ్యుడిషియల్ ఎంక్వైరీ వేయాలని, మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విద్యుత్ చార్జీల గురించి 97 రోజులుగా ఉద్యమాలు చేస్తున్నారు, పదకొండు రోజులు నిరాహారదీక్షలు, నిన్న లాఠీచార్జి ఇన్ని జరిగినా విద్యుత్ చార్జీలు మాత్రం తగ్గించటం లేదు. ఎంతోమంది మేధావులు తగ్గించవచ్చని అంటున్నారు. దీనిని చల్లబరచాలని కోరుకుంటున్నాను. కాని మన ప్రభుత్వం మాత్రం ఏమి అనడం లేదు. విద్యుత్ చార్జీలు తగ్గించే విధంగా ఆలోచించడానికి ప్రయత్నం చేయాలి. ఇంత జరిగింది, నా గోడు కాస్త వినండి. నేను చాలా కట్ చేస్తూ చెబుతున్నాను. మా 22 మంది మీద పెట్టిన కేసులను ఉపసంహరించాలని కోరుతున్నాను. ఇక్కడ మాట్లాడిన వారందరూ ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరారు. దానిని అమలు చేయాలని కోరుతున్నాను. నేను ఒకటే కోరుతున్నాను. అధ్యక్షా, నాకు సంబంధించి, నన్ను బయటకు వెళ్లవద్దని అన్నారు. నేను బయటకు వెళ్లాలా, వద్దా? మీరు చెబుతారో, హోమ్ మినిస్టరుగారు చెబుతారో చెప్పాలి. మా 22 మంది మీద పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నాను. దానిని చెప్పమని కోరుతున్నాను.

ఉ.10.40

దీనికి బాధ్యత వహించి హోం మినిస్టరుగారు , ముఖ్యమంత్రిగారు పదవి నుంచి వైదొలగాలి అధ్యక్షా .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ :- ఇది జీరో అవర్‌లో మీరు పర్మిషన్‌ఇచ్చారు . నార్మల్‌గా జీరో అవర్‌లో సమాధానం చెప్పడం జరగదు . సభ్యుడు ఆందోళనతో వున్నాడు. గౌరవ సభ్యులు మాతోబాటు కూడా శాసనసభ్యుడు . అతనికి చేయి విరిగి బాధలో వున్నాడు – చెప్పదలచుకున్నది చెప్పాడు. నిన్న గౌరవ ప్రతిపక్ష నాయకు లు శ్రీ రాజశేఖరరెడ్డిగారు –– మిగతా ప్రతిపక్ష నాయకులు అందరు కూడా డిబేట్ సమయంలో కోరినట్లుగా శ్రీ సుదాకర రెడ్డిగారు, శ్రీ గుమ్మడి నర్సయ్యగారు వారిపై వున్న కేసులను ఎత్తివేయాలని అన్నప్పుడు, నేను దాని గురించి విచారిస్తాను అని అన్నాను . ఈరోజు మధ్యాహ్నం అధికారులను రమ్మని అన్నాను . తప్పనిసరిగా ఆ వివరాలను సేకరించి తీసుకువస్తారు. రైఫిల్ ను గుమ్మడి నర్సయ్య గుంజుకున్నాడని హోం మినిస్టర్‌గారు చెప్పారు అని అన్నారు . ఎక్కడ కూడా నేను అనలేదు . రికార్డు చూడండి. గుమ్మడి నర్సయ్య రైఫిల్ గుంజుకున్నాడని నేను ఎక్కడా చెప్పలేదు నాకు తెలియని సిమాచారం , నేను నిర్ధారించుకొనని సమాచారం నేను ఎప్పుడు చెప్పను . అది పొరపాటు – ఇంకెవరైనా చెప్పి వుంటారెమో . కనుక ఈరోజు మధ్యాహ్నం నేను అధికారులను పిలిచాను .
Let me go through the entire thing and I will come forward again.

(అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య :- ఒక ఎంఎల్ఏ యొక్క చేయి విరిగిపోయినా కూడా మీరు కనికరించడం లేదు – దయచేసి కనికరించాలి ...

శ్రీ జె.సి . దివాకర రెడ్డి :- జీరో అవర్‌లో ప్రత్యేకంగా సమాధానం కావాలనడం న్యాయం కాదు . ఒక సభ్యుడు తన ఆవేధనను పర్సనల్‌గా తనకు జరిగిన అన్యాయాన్ని మీ దృష్టికి తీసుకువచ్చారు . మంత్రిగారు

చెప్పడానికి లేచారు. లేచి – ఇవాళ ఆఫీసర్స్‌ను పిలుస్తాను – వారితో మాట్లాడతాను అన్నారు. రేపు అయినాసరె, దీనిపై వారు అడిగినదానికి సంపూర్ణమైన సమాధానం మాకు ఇప్పిస్తారా?

SRI T. DEVENDER GOUD: No problem. Tomorrow I will inform the House.

శ్రీ గుమ్మడి నర్సయ్య :- అధ్యక్షా, మాపార్టీ తీవ్ర వాద పార్టీ కాదని చెప్పండి? న్యాయ విచారణ చేస్తారా లేదా చెప్పండి? పోలీసులు, పోలీసు స్టేషన్‌లో నాకు చాలా హింసకు గురిచేశారు. జనంకోసం మాట్లాడితే కొట్టారు. హౌసులో నేను కూడా ఒక సభ్యుడనే. నేను అందరి లాగానే ప్రజలు ఓటు వేస్తే గెలిచాను అధ్యక్షా. మాపై పెట్టిన కేసులను ఎత్తేస్తారా లేదా? .......

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- ఈరోజు మధ్యాహ్నం మీటింగు పెడుతున్నాను. వారన్నట్లుగా రేపు ఇన్‌ఫామ్ చేస్తాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య;- అధ్యక్షా ......

మేడమ్ స్పీకర్ :- కూర్చోండి నర్సయ్యగారు ......

డా. ఎం. వి. మైసూరారెడ్డి :- మంత్రిగారు గుమ్మడి నర్సయ్యకు సమాధానం చెప్పారు. కూలంకషంగా రెండు రోజులు ఈ సమస్య మీద డిస్కషన్ జరిగింది. తరువాత సమాధానం చెపుతూ మంత్రిగారు నిన్న ఏమి చెప్పారంటె, ఈ కేసుల గురించి – సుధాకరరెడ్డిగారు, రాఘవులుగారు, గుమ్మడి నర్సయ్యపై వున్న కేసులను గురించి, ఉపసంహరణ గురించి మా లీడర్‌గారు అడిగినప్పుడు దానిని విచారణ చేస్తామన్నారు. కాని, నిన్న చెప్పారు – మేడమ్ ఈ ఉదయం వరకు మంత్రిగారు మళ్లీ విచారణ చేస్తామంటున్నారు. అది అన్యాయం. ఉపసంహరిస్తున్నారా లేదా, క్యాటగారికల్‌గా సమాధానం చెప్పాలి. నిన్న జుడిషియల్ ఎంక్వయిరి గురించి అడిగాము – ప్రొటెస్టు కూడా చేశాము. ఇది నేను ఎందుకు చెబుతున్నాను అంటె, నిన్న 'తేజ' కేబుల్ టి వి. వారు చూపించారు. ఇది పూర్తిగా తీయాల్సిన అవసరం వుంది. ఎడిట్ చేశారు. పూర్తిగా రాలేదు. టియర్ గ్యాసు జరిగినప్పుడు ప్రొగ్రామ్‌లో ఎక్కడ కూడా రాళ్లు లేవు. మళ్లి తరువాత ఫైరింగు జరిగిన తరువాత రాళ్లు కనిపిస్తాయి. కాబట్టి, రాళ్లు అది క్రానలాజికల్‌గా లేదు. మినిట్ టు మినిట్ లేదు. 'తేజ' వారి మెటీరియల్ ఎవిడెన్సు అవుతుంది కాని అది పూర్తిగా సమాచారం అవుతుందా, కాదా? న్యాయం జరగాలంటె, పారదర్శకత వుండాలంటె, జుడిషియల్ ఎంక్వయిరి జరుగాల్సిన అవసరం వుంది. మేము నిన్న కూడా ప్రొటెస్టు చేశాము. దానితో సమస్య పరిష్కారం కాలేదు. ఈరోజు – ఉదయం గుమ్మడి నర్సయ్యగారు జుడిషియల్ ఎంక్వయిరి వేయాలని అడుగుతున్నారు.. కేసు విత్‌డ్రా గురించి, తప్పుడు కేసుల గురించి అడిగారు. వారికి తెలుసు – నిన్న అంతా దాని గురించి డిస్కషన్ జరిగింది. దాని గురించి చెప్పడానికి హోం మినిష్టరుగారికి 24 గంటలు చాలలేదా? విచారించడానికి – మళ్లి విచారణ చేస్తాను అంటె ఎట్లా? జుడిషియల్ ఎంక్వయిరి గురించి క్యాటగారికల్‌గా ఆన్సర్ చెప్పమనండి?

శ్రీ గుమ్మడి నర్సయ్య :- అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి? సమాధానం కావాలి. మీకు దండం పెడతాను అధ్యక్షా, జుడిషియల్ ఎంక్వయిరి చేస్తున్నారా లేదా? నేను కాన్‌స్టిట్యూయెన్సికి పోవాలా వద్దా?

మేడమ్ స్పీకర్ :- దయచేసి, కూర్చోండి ......

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, నిన్న చర్చ చాలా సుదీర్ఘంగా జరిగింది. సమాధానం చెప్పేసరికి ఇక్కడే మ. 2.3౦ - 3..00 గంటలు అయింది. నిన్న సమయం లేనందున ఈరోజు అకారులను పిలిచాను. సమావేశానికి ఉదయమే ఇక్కడికి వచ్చాను. మధ్యాహ్నం ఆఫీసర్సును రమ్మని చెప్పాను. డీటేల్స్ తీసుకుని వస్తారు. ఎక్కడ కూడా ఆలస్యం చేయలేదు. ఎందుకంటె గౌరవసభ్యుడు కూడా అందులో ఉన్నారు - సుధాకరరెడ్డిగారు అంటె పర్సనల్‌గా నాకు చాలా గౌరవరం. వీరందరూ వున్నారనే ఉద్దేశ్యంతో, నిన్న ఇచ్చిన ఎస్యూరెన్సు ప్రకారంగా నేను అధికారులను రమ్మని చెప్పాను. ఒకసారి వెరిఫై చేసుకొంటాము.

(ఈ సమయంలో శ్రీ గుమ్మడి నర్సయ్యగారు వచ్చి పోడియం వద్ద కూర్చున్నారు..)

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, you have to come to the rescue of the Member.You direct the Government to order judicial enquiry. What proof of innocence the Government requires? The Member is injured. He sustained multiple injuries. He had lashes of lathis on his back. Suo motu the Government can order judicial enquiry. Let the facts come out. How can an MLA be involved?

శ్రీ నోముల నరసింహయ్య : సంప్రదాయం ప్రకారం ప్రజాస్వామ్య బద్ధంగా, రాజ్యాంగబద్ధంగా కోరుచున్నాము. ఒక దళిత శాసనసభ్యుడు, దళిత వర్గాల నుంచి రిప్రజెంట్ చేస్తుంటె, ప్రభుత్వం పాశవికంగా చేయి విరగ్గొట్టింది.
The Government can order judicial enquiry suo motu.

ఉ.10.50

శ్రీ డి. శ్రీనివాస్(నిజామాబాద్): అధ్యక్షా, నేను ఒక మంచి మాట చెబుతాను. పొరపాటు మాట కాదు.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, there was a bulletin issued by the Hon'ble Speaker on 15.11.1998, covering the governance of Zero Hour. There were certain guidelines issued for the conduct of zero hour, one of which being that no other member shall be permitted in support of any member. Like this there have been certain procedures prescribed. Madam Speaker, the hon'ble members are coming back today and raising the same issue which they raised earlier. The fact remains that there are zero hour mentions for the opposition. There is nothing wrong with that. But when it comes to the ruling party zero hour mention, they are also to be treated as people's representatives. But the opposition is trying to say that the zero hour is their right only. This is the definition that they try to give to the democracy. This is totally incorrect, Madam.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, discussion took place for two days. The Hon'ble Home Minister knows it. What proof of innocence he requires? Suo motu the House can order enquiry. How can the hon'ble member be beaten brutally? Madam, I request you to come to the rescue of the hon'ble member.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః మేడమ్, మీరు మెంబర్ రెస్క్యూకి రావాలి. నాకు పర్మిషన్ ఇవ్వండి. ఒక సజెషన్ ఇస్తాను.

శ్రీ డి. శ్రీనివాస్ః మేడమ్, అశోక్‌గజపతి రాజుగారు తరచుగా అసెంబ్లీలో లేస్తూ ఉంటారు. వారు ఇటు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా చూశాము. రూల్స్ కోట్ చేస్తూ ఉంటారు. అభ్యంతరం లేదు. రూల్స్ పరిపాలన సవ్యంగా జరగడానికి, అసెంబ్లీ సవ్యంగా జరగడానికి ఉంటాయి. నార్మల్‌గా ఒక పద్ధతి ప్రకారం అసెంబ్లీని నడపాలి అంటే, రూల్స్ ఉంటే, డిసిప్లిన్ ఉంటుందని పెట్టుకుంటాము. అయితే కన్వెన్షన్స్ కూడా ఉంటాయి. వాటిని కన్సిడర్ చెయ్యాలి. జీరో అవర్‌లో అనుకోకుండా జరిగిన సంఘటనలను రైజ్ చేస్తాము. కానీ ఇక్కడ ఇప్పుడున్న ఇష్యూ రెండు రోజుల నుంచి పోస్ట్ అయినది. రెండు రోజుల నుండి డిస్కస్ చేస్తున్నాము. దానికి జవాబు ఇవ్వడానికి అభ్యంతరం ఉండరాదు. ప్రతి దానికీ రూల్ అంటే కాదు.

మేడమ్ స్పీకర్ః నర్సయ్యగారూ, మీరు మీ స్థానానికి వెళ్లండి ప్లీజ్.

శ్రీ నోముల నర్సింహయ్యః శాసన సభ్యులకు ప్రివిలేజెస్ ఏమున్నాయి, అధికారాలు ఏం పెరగాలి అనేది స్పెసిఫిక్‌గా, క్యాటగారికల్‌గా పార్లమెంట్ చెప్పింది. కానీ మన ఈ ఆంధ్ర ప్రదేశ్‌లోనే గౌరవ సభ్యుడిని పోలీసులు కొట్టడం జరిగింది. జ్యుడిషియల్ ఎంక్వయిరీకి పంపాలి.

శ్రీ ఇ. దయాకర రావు(వరదన్నపేట)ః మేడమ్, ఎట్లా ఇస్తారు, ఎందుకు ఇస్తారండీ?

శ్రీ జె. సి. దివాకర రెడ్డిః మేడమ్, వారు మీకు టర్మ్స్ డిక్టేట్ చేస్తున్నారా? వారు చెప్పినట్లు నడవాలా?

మేడమ్ స్పీకర్ః ప్లీజ్ కూర్చోండి.

శ్రీ నోముల నర్సింహయ్యః మీ మాట శిరసావహిస్తాము. కానీ పోలీసులు గౌరవ సభ్యుడిని అమానుషంగా బాధపెట్టారు. చెయ్యి విరిచారు.

మేడమ్ స్పీకర్ః నర్సయ్య గారూ మీ స్థానానికి వెళ్లి కూర్చోండి. మీరు మెన్షన్ చేశారు. గవర్నమెంట్ నోట్ చేసుకుంది.

శ్రీ గుమ్మడి నర్సయ్యః మేడమ్, మీరంటే నాకు చాలా గౌరవం ఉంది. అయితే ప్రభుత్వం నుండి సమాధానం రావడం లేదు. సమాధానం కావాలి.

శ్రీ నోముల నర్సింహయ్యః క్రింది వర్గం నుంచి వచ్చిన వ్యక్తి. పేదలే మాకు దేవుళ్లు అంటారు, బడుగు,బలహీన వర్గాల కోసమే ఉన్నామని అంటారు. బడుగు వర్గానికి చెందిన వ్యక్తినే తూటాలకు, లాఠీలకు బలి అయ్యే స్థితికి తెస్తుంటే ఎట్లా?

మేడమ్ స్పీకర్ః నర్సయ్యగారూ, మీరు మీ స్థానంలో కూర్చుంటే కదా ప్రభుత్వం చెప్పేది? సమాధానం కావాలి అని ఇక్కడ కూర్చుని అడిగితే ఎట్లా?

శ్రీ గుమ్మడి నర్సయ్యః చెప్పడానికి వారు సిద్ధంగా లేరు కనుకనే ఇక్కడకు వచ్చి కూర్చున్నాను.

నేను నియోజక వర్గానికి పోతే చట్టాన్ని అతిక్రమించినట్లు అవుతుంది. సిటీ దాటి పోతే నేరస్థులం అవుతాము. 1983 నుంచి ఇప్పటి వరకూ మీరు, మేము కలుస్తూనే ఉన్నాము. అప్పటి నుంచి ఇప్పటి వరకూ మా నుంచి కంప్లయింట్స్ ఏమయినా వచ్చాయా? నేను ఎటువంటి వాడినో మీకు తెలుసు. ఇప్పుడు నా మీద తీవ్రవాదిననే ముద్ర వేసి, దెబ్బలు కొట్టారు.

మేడమ్ స్పీకర్ః నర్సయ్య గారూ వెళ్లి కూర్చోండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః నాకు అవకాశం ఇస్తే ఒక సొల్యూషన్ చెబుతాను.

మేడమ్ స్పీకర్ః గుమ్మడి నర్సయ్యగారూ దయచేసి వెళ్లి కూర్చోండి. మంత్రిగారు జవాబు చెప్పక్కర లేదా?

శ్రీ గుమ్మడి నర్సయ్యః మాకు అటునుండి జవాబు రావడం లేదు. మీకు వ్యతిరేకంగా మాట్లాడదలుచుకోలేదు. ఈ రోజు కూడా మాట్లాడాలని లేదు. నాకు మీరు న్యాయం చేస్తారనే నమ్ముతున్నాను.

మేడమ్ స్పీకర్ః అందుకే వెళ్లి కూర్చోమంటున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్యః కానీ న్యాయం జరిగేట్లు లేదు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః నాకు అవకాశం ఇస్తే, ఒక సొల్యూషన్ చెబుతాను. మీకు ఇష్టమయితే ఇంప్లిమెంట్ చెయ్యండి. లేకపోతే వేరే విషయం . సభ సజావుగా జరగడానికి చెబుతాను. టైం వేస్ట్ అవుతోంది. ఇంకా చాలా బిజినెస్ ఉంది.

మేడమ్ స్పీకర్ః నర్సయ్యగారూ దయచేసి కూర్చోండి. హోంమంత్రిగారికి చెప్పాలన్నా, వారు సమాధానం చెప్పాలన్నా, మీరు మీ స్థానానికి వెళ్లాలి కదా? మీ స్థానంలో కూర్చోండి. ఇది పద్ధతి కాదు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః మేడమ్, మీరు కూడా మంత్రిగా చేశారు. మీకు ప్రొసీజర్ తెలియదని అనను. మీకు తెలుసు. ఈ రోజున మీటింగ్ పెడుతున్నానని చెప్పాను. నెక్స్ట్ డే చెప్పమంటే రేపు చెబుతానని అన్నాను. ఇంకేం చెయ్యాలి? జీరో అవర్‌లో సడెన్‌గా లేచారు. 'ఇది తప్పు, పొరపాటు అలిగేషన్' అన్నారు. పొరపాటు జరిగింది, ఈ రోజున మీటింగ్ పెడతానని, లీగల్ యాస్పెక్ట్స్ ఉన్నాయి, మీటింగ్ పెట్టి, వెంటనే హవుస్‌కు చెబుతానని అన్నాను. ఇంకా ఏం కావాలి? నేను చెబుతున్నాను. తప్పనిసరిగా చెబుతాను.
ఉ.11.00

SRI ASADUDDIN OWAISI: Cases against Veerappan are withdrawn, Madam. Why can't the case against the Hon'ble Member be withdrawn? It is not good, Madam. We request you to come to the rescue of the Hon'ble Member.

SRI T.DEVENDER GOUD: Yesterday they walked out on this particular issue. Again they are raising it now. The Hon'ble Member just cannot compare the Veerappan case here. It is most unfair on his part to compare it.

SRI ASADUDDIN OWAISI: No, I am not comparing Veerappan's case. I am onlly comparing the severity of the case.

## 2000 – 2001 సం. నకు ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు)
## ( గ్రాంట్ల కొరకు అభ్యర్థన )

SRI T.DEVENDER GOUD, Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1024,30,47,000/- under Demand No.XII-Police Administration,"

"That the Government be granted a sum not exceeding Rs.66,16,86,000/- under Demand No.XIII - Jails Administration," and

"That the Government be granted a sum not exceeding Rs.38,09,90,000/- under Demand No.XVI -Fire Services."

SRI P.ASHOK GAJAPATHI RAJU, ( Deputising the MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS) Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.151,74,41,000/- under Demand No.X-Treasury, Accounts and other Fiscal Services,"

"That the Government be granted a sum not exceeding Rs.2106,34,32,000/- under Demand No.XVII - Pensions," and

"That the Government be granted a sum not exceeding Rs.93,60,00,000/- under Demand No.L - Loans to Government Servants and other Miscellaneous Loans,"

SRI P.CHANDRASEKHAR, Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.149,47,60,000/- under Demand No.III - Administration of Justice."

SRI PADALA BHUMANNA, : Madam Speaker, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.34,93,82,000/- under Demand No.XIV -Stationery and Printing."

MADAM SPEAKER: Demands moved. Cut motions are deemed to have been moved.

## జీరో అవర్ (కొనసాగింపు)

శ్రీ నోముల నర్సింహయ్య:- మేడమ్ దయచేసి ఆ సభ్యుని పైన పెట్టిన కేసులు అన్నీ విత్‌డ్రా చేయమని చెప్పండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- సభ ఆర్డర్‌లో లేకుండానే జరిగిపోతోంది. సభ్యునికి న్యాయం జరగాలి కదా?

మేడమ్ స్పీకర్:- నిన్న మాట్లాడినప్పుడు రేపే చెబుతారా అని అడిగారు. దానికి మంత్రి గారు కూడా చెబుతామని చెప్పారు. మీరు ఒక మాట చెబుతారు. ఇంకొకరు ఇంకో మాట చెబుతారు. దివాకర రెడ్డి గారు ఒక సూచన చేశారు. దానికి వారు అగ్రీ అయ్యారు.

డా. ఎమ్.వి.మైసూరా రెడ్డి:- జుడిషియల్ ఎంక్వయిరీ కూడా అడుగుతున్నాము.

మేడమ్ స్పీకర్:– ముఖ్యమంత్రి గారు వరదలపైన స్టేట్‌మెంట్ ఇచ్చేది ఉంది. హోం మినిస్టర్ గారూ మీరేమైనా చెబుతారా?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:– సభ్యుడు క్యాటగారికల్‌గా అడిగారు. మూడు రోజులు సెలవులు ఇచ్చారు. నేను ఊరికి పోవచ్చా, లేదా అని అడుగుతున్నారు. ఒక సభ్యుడు అంత ఆవేదన వ్యక్తం చేస్తుంటే ఏమీ చెప్పకపోతే ఎలా?

SRI T. DEVENDRA GOUD: They are also responsible persons. They know law and procedure and how the Government runs. వారిని వారి స్థానంలో కూర్చోమనండి. రెండు నిముషాలు నేను చెప్పింది ప్రశాంతంగా ఆలోచన చేయమని చెప్పండి. సభ్యుని వెళ్లి తమ స్థానంలో కూర్చోమనండి. ఒక్క నిముషంలో చెప్పేయమంటే ఎలా చెబుతారు? సభ్యుడు జీరో అవర్‌లో లేవదీసిన అంశం పై అప్పటికప్పుడు చెప్పమంటే రెడీమేడ్ ఆన్సర్ ఎలా ఉంటుంది? సభ్యుని వెళ్లి తమ సీట్లో కూర్చోమని చెప్పండి.

మేడమ్ స్పీకర్:– నర్సయ్య గారూ మీరు వెళ్లి మీ స్థానంలో కూర్చోండి.

(అంతరాయం)

కరక్టేనండి. మంత్రిగారు ఆఫీసర్స్‌ని పిలిచి మాట్లాడతామన్నారు. మీరు వెళ్లి కూర్చోండి.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:– మంత్రి గారిని రిక్వెస్టు చేసేది ఏమంటే వారికి హామీ ఇస్తే వారు కూర్చుంటారు. అలా కాకుండా డిమాండ్స్ మూవ్ చేసుకుంటూ పోయారు. ఇది రెండు రోజుల నుంచి డిస్కషన్ జరుగుతున్నది. దాని మీద కూలంకషంగా ఆలోచన చేయవలసిన అవసరం లేదు. మేజిస్టీరియల్ ఎంక్వయిరీ ఎలాగూ జరగాలి. పోలీసు ఫైరింగ్ జరిగిన తరువాత మెజిస్టీరియల్ ఎంక్వయిరీ జరగాలి. దాని బదులు జుడిషియల్ ఎంక్వయిరీ అడిగారు. దానిలో ఇంత ఆలోచించవలసిన అవసరం ఏముంది? న్యాయపరమైన ఇష్యూని ఇంత డిస్కస్ చేయవలసిన అవసరం లేదు.

మేడమ్ స్పీకర్:– నిన్న చర్చించడం, వారు రిప్లయ్ ఇవ్వడం, మీరు వాకౌట్ చేయడం అన్నీ అయిపోయాయి. మళ్లీ దానికి జుడిషియల్ ఎంక్వయిరీ అడుగుతారా? ముఖ్యమంత్రి గారు ఫ్లడ్స్ పైన, హెవీ రెయిన్స్ పైన స్టేట్‌మంట్ ఇస్తారు. ప్లీజ్ కోఆపరేట్ విత్ ది చైర్.

డా. ఎమ్. వి. మైసూరా రెడ్డి:– ఒక సజెషన్ మేడమ్. మీరు వాకౌట్ అన్నారు కాబట్టి చెప్పాలి. మేము నిన్న వాకౌట్ గురించి చెప్పినప్పుడు అప్పుడు మీరు ఆ స్థానంలో లేరు. ప్యానల్ స్పీకర్ ఉన్నారు. వాకౌట్ అంటే మేము సమ్మతించి బయటకు పోలేదు. ప్రొటెస్ట్ చేశాము. కనీసం ప్రభుత్వానికి మా ప్రొటెస్ట్ మీద ఏ మాత్రం గౌరవం ఉన్నా, కాంగ్రెస్ పార్టీ వారు, మజ్లిస్, సి.పి.ఎమ్ 1/3 ఆఫ్ ది హౌస్ ప్రొటెస్ట్ చేసి వెళుతుంటే కనీసం ప్రొటెస్ట్ చేశారని చెప్పి పిలిపించి మాట్లాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? మమ్ములను పిలిచి మాట్లాడ లేదు. ఆ నైతిక ధర్మాలు, ఆ సంస్కారాలు వారికే వదిలిపెట్టండి కానీ సంప్రదాయాలు ఉన్నాయి. చట్టాలు ఉన్నాయి. మేము ప్రొటెస్ట్ చేశాము. వాకౌట్ చేసిన తరువాత సమ్మతించి పోయినట్లు కాదు. మాకు సమ్మతి లేదు అని వెళ్లాము. వారిని జుడిషియల్ ఎంక్వయిరీ వేయండి, ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి, తరువాత కేసులు ఉపసంహరించండి అన్నాము. వినలేదు. మాకు సమ్మతం లేక పోయాము. సభా సంప్రదాయాలను పాటించాము. చైర్‌ని గౌరవించాము. అంతమాత్రాన ఒప్పుకుని పోయినట్లు కాదు. సమ్మతించి పోయినట్లు కాదు. మేము ప్రొటెస్ట్ చేశాము కాబట్టి

మేము ప్రస్తావించ లేదు. ఆ సమస్యను సభ్యుడు ప్రస్తావించి అడుగుతున్నారు కాబట్టి మేము సమాధానం చెప్పమని అడుగుతున్నాము. పోలీసు ఫైరింగు జరిగిన తరువాత మెజిస్ట్రీరియల్ ఎంక్వయిరీ వేయాలి. అది ఖచ్చితంగా జరగవలసిన సమస్య. మెజిస్ట్రీరియల్‌కు బదులు సిటింగ్ జడ్జ్‌ని వేయమని మేము కోరుతున్నాము. దానికి న్యాయకోవిదులను ఆలోచన చేయవలసిన అవసరం లేదు. కేసులు ఉపసంహరించడం అన్నది ప్రభుత్వానికి సబంధించింది. ఉపసంహరించవచ్చు.. ఇందులో పెద్ద సమస్య లేదు. దానిలో ఆలోచన చేయవలసిన అవసరం లేదు. అందరికీ తెలిసిన సత్యమే. ఈ శాసన సభ్యునికి సంబంధించిన సమస్య. అందులో మీ రక్షణలో ఉండవలసిన సభ్యుడు. న్యాయం చేయమని కోరుతున్నాడు. అంతే కాకుండా మా తప్పు ఉందా, లేకపోతే ప్రభుత్వ వైఫల్యం ఉందా, పోలీసుల వైఫల్యం ఉందా అన్న విషయం తేలాలంటే జుడిషియల్ ఎంక్వయిరీ కావాలి అన్నారు. మా కేసులు ఉపసంహరణ కావాలి అన్నారు. మీరు వాకౌట్ చేశారు అన్నారు. వాకౌట్ చేసిన దానికి సమధానం ఇస్తున్నాను. మేము సమ్మతి మీద వాకౌట్ చేయలేదు. మేము ప్రొటెస్ట్ చేసి వాకౌట్ చేశాము. అంటే మాకు సమ్మతి లేదు అనే అర్థం.

మేడమ్ స్పీకర్:- నర్సయ్య గారూ దయచేసి మీ స్థానంలో కూర్చోండి. ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇస్తారు. కూర్చోండి.

శ్రీ గుమ్మడి నర్సయ్య:- నాకు న్యాయం జరగాలి. అంతవరకు ఇక్కడి నుంచి లేవను.

మేడమ్ స్పీకర్:- లేవరా?

శ్రీ గుమ్మడి నర్సయ్య:- ఐ వాంట్ జస్టిస్.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య:- హి వాంట్స్ జస్టిస్.

ఉ.11.10

మేడమ్ స్పీకర్:-నర్సయ్య గారూ, మీరు మీ స్థానంలోకి వెళ్లి కూర్చోండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- సభ ఆర్డర్‌లో లేకున్నా, డిమాండ్స్ మూవ్ చేసేశారు మేడమ్.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు:- గౌరవ సభ్యులు నర్సయ్య గారు లేచి తమ స్థానంలో కూర్చుంటే నేను మాట్లాడతాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:- సి.ఎమ్ గారు చెబుతారట. నర్సయ్య గారు మీరు వెళ్లి మీ స్థానంలో కూర్చోండి.

(శ్రీ నర్సయ్య గారు పోడియం వద్ద నుంచి లేచి తమ స్థానంలో కూర్చున్నారు)

మేడమ్ స్పీకర్:- స్పీకర్ చెప్పినా వినేటట్లు లేరు. నర్సయ్య గారు దివాకర రెడ్డి గారు చెబితేనే వినేటట్లు ఉన్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, కాంగ్రెస్ వారు నిన్న ప్రొటెస్ట్ చేశారు. మొన్నా, నిన్నా, క్వశ్చనవర్ కూడా లేకుండా ఈ యొక్క ఇష్యూ మీద డిస్కస్ చేశాము. ఫైనల్‌గా గవర్నమెంట్ చెప్పింది. దాని మీద విభేదించి ప్రొటెస్ట్ చేశారు. అదే మాదిరిగా నర్సయ్య గారి విషయం గానీ, ఇంకా మిగిలిన సభ్యుల విషయంలో కానీ హోం మినిస్టర్ గారు చాలా స్పష్టంగా చెప్పారు. నేను ఎక్జామిన్ చేస్తాను. డెసిషన్ తీసుకుంటాను అన్నారు. నిన్నటి నుంచి ఈ రోజుకు ఇంకా 20 గంటలు కూడా కాలేదు. నిన్న మధ్యాహ్నం 2.30 గంటలకు హౌస్ అడ్జర్న్ చేశారు. కనీసం కొంత టైం ఇవ్వమంటున్నారు. ఈ రోజు సభ్యులు వారి యొక్క ఆవేదన చెప్పారు. అంతవరకూ బాగానే ఉంది. కొంత సమయం ఇవ్వండి. తప్పకుండా ఈరోజు, రేపట్లో మంత్రి గారు డెసిషన్ తీసుకుంటారు. మళ్లీ మీకు ఇన్‌ఫార్మ్ చేస్తారు. ఫ్లడ్స్ గురించి సభ్యులందరూ శనివారం సెషన్‌కు హాలిడే కావాలని అడిగారు. అందరూ వారి వారి కాన్‌స్టిట్యుయన్సీస్‌కు వెళ్లే ముందు ఫ్లడ్ సిట్యుయేషన్ గురించి ఒకసారి చెప్పినట్లయితే మీకందరికీ అవగాహన ఉంటుంది. మళ్లీ జిల్లాల నుంచి సోమవారం వస్తున్నాము. చర్చించుకోవడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి నేను మీకు అపీల్ చేస్తున్నాను. నర్సయ్య గారి విషయం నిన్న అనుకున్నాము. పరిశీలిస్తాము అన్నారు. కాబట్టి కొంత టైం ఇవ్వండి. తప్పకుండా ఎక్జామిన్ చేసి న్యాయం చేస్తారు. మిగిలిన ఇష్యూస్ పైన అయితే చాలా స్ప ష్టంగా గవర్నమెంట్ వర్షన్ చెప్పాము. దానిపైన మీరు ప్రొటెస్ట్ చేసి వెళ్లారు. అంతటితో ఆ చాప్టర్ క్లోజ్ చేసి వేరే సబ్జక్టుకి పోతే బాగుంటుంది. ఆ విధంగా చేయమని ప్రతిపక్ష సభ్యులను అందరినీ కోరుకుంటున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య:- ముఖ్యమంత్రి గారు అందరినీ నియోజక వర్గాలకు వెళ్లమంటున్నారు. నన్ను ఏమి చేయమంటారు? నేను కండిషనల్ బెయిల్ మీద ఉన్నాను. సిటీ నుంచి బయటకు వెళ్లేందుకు లేదు. అందరికీ మూడు రోజులు సెలవు ఇచ్చారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- మేడమ్ స్పీకర్ - నర్సయ్య గారికి కండిషనల్ బెయిల్ ఇచ్చారని అంటున్నారు. సిటీ విడిచి వెళ్లకూడదు అంటున్నారు. వారిని పర్మిషన్ కోసం ఇమీడియట్‌గా అప్లయ్ చేయమనండి ఫ్లడ్స్ ఉన్నాయి, నేను కాన్‌స్టిట్యుయన్సీకి వెళ్లవలసి ఉంటుంది అని అప్లయ్ చేయమనండి.

శ్రీ గుమ్మడి నర్సయ్య:-మూడు రోజులు సెలవు. నేను ఎప్పుడు అప్లయ్ చేసుకోవాలి? కోర్టులు ఉంటాయా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- నేను వెళ్లమని ఎలా చెబుతాను? నాకు లేని అధికారాన్ని నన్ను చెప్పమంటే ఎలా? హోం మినిస్టర్ చెబుతాడా? మీరు వెళ్లండి అని నేను చెప్పగలనా?

శ్రీ గుమ్మడి నర్సయ్య:- అపీల్ చేసుకోవడానికి టైం లేదు కదా? అధ్యక్షా మీరు ఉండీ చెప్పడం లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- నర్సయ్య గారూ, హోం మినిస్టర్ గారు వేరే మార్గాలు ఉంటే ఆలోచిస్తారు. మీరు దయచేసి ఇక్కడ డిస్టర్బ్ చేయకండి. మీరు హోం మినిస్టర్ గారి పేషీలో కలవండి. వారు ఏమి ఆలోచన చేయాలో ఆలోచన చేస్తారు.

మేడమ్ స్పీకర్:- నర్సయ్య గారూ, మీరూ, హోం మినిస్టర్ గారి పేషీకి వెళ్లండి. సి. ఎం గారు వరదల పైన స్టేట్‌మెంట్ ఇస్తారు.

శ్రీ కె. సూర్యప్రతాప రెడ్డి(ధర్మవరం):- కండిషనల్ బెయిల్ ఇచ్చింది కోర్టు. హోం మినిసర్ గారు కోర్టుకి డైరెక్షన్ ఇస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- వరదలు అయిన తరువాత వెళ్లమంటే లేదూ, ఇప్పుడే పోతాను అంటున్నారు. కండిషనల్ బెయిల్ ఇచ్చింది కోర్టు. నాకు కూడా తెలియదు. ఏమి చేయాలో తెలియకనే రూమ్‌కి వెళ్లి మాట్లాడమన్నాము. గౌరవ సభ్యులకు కోర్టుల గురించి, క్రిమినల్ కేసుల గురించి బాగా తెలిసి ఉంటుంది. ఏదైనా ఉంటే గైడ్ చేయవచ్చు. నాకైతే ఏమీ తెలియదు కోర్టుల విషయం. బెయిల్ మీద కండిషనల్ బెయిల్ మీద ఎలా చేయాలో తెలియదు. ఇప్పుడు సభ్యులు చెప్పిన తరువాత ఏమి చేయాలో ఆలోచన చేస్తారు. దయచేసి కూర్చోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- సభ్యునికి న్యాయం చేయండి సార్.

(అంతరాయం)

## ముఖ్యమంత్రి స్టేట్‌మెంట్
## వరద పరిస్థితి గురించి

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, ఈ రోజు భద్రా చలంలో ఉదయం 8.00 గంటలకు 48.08 అడుగుల వాటర్ లెవల్ ఉంది. 53 అడుగులు అయితే డేంజర్ లెవల్. దాని కంటే కూడా తక్కువగా ఉంది. ఆ విధంగా గోదావరి వరదలు కూడా కొంత తగ్గుముఖం పట్టాయి. ఈరోజు ధవళేశ్వరంలో థర్డ్ వార్నింగ్ లెవల్ వచ్చి ఈ రోజు 17.75 అడుగుల నుంచి 17.80 హైట్ ఉంది. ఈ విధంగా అక్కడ కూడా థర్డ్ వార్నింగ్ లెవల్‌లో ఉంది. అదే మాదిరిగా ఈ రోజు సిడబ్ల్యుసి ఫోర్‌కాస్ట్ ప్రకారం వాటర్ లెవల్ భద్రాచలంలో 45 అడుగులకు ఈ రోజు అర్థ రాత్రికి వస్తుంది. ధవళేశ్వరంలో 17.01కి తగ్గు ముఖానికి వస్తున్నది. ఆ విధంగా ధవళేశ్వరంలో కానీ, భద్రాచలంలో కానీ తగ్గు ముఖం పడుతోందని మీకు తెలియజేసుకుంటున్నాను. అంతే కాకుండా ఈ రోజు , 6 జిల్లాలలోని 53 మండలాలలో 285 గ్రామాలు బాగా దెబ్బ తిన్నాయి. ఆ విధంగా గోదావరి వరదల వల్ల ఖమ్మం, కరీంనగర్, వరంగల్ , నిజామాబాద్, వెస్ట్‌గోదావరి, ఈస్ట్‌గోదావరి జిల్లాల్లో బాగా 53 మండలాలు, 285 గ్రామాలలో వరదలు వచ్చాయని కుడా తెలియజేసుకుంటున్నాను. గోదావరి వరదల వల్ల 4 మంది చనిపోయారు. ఖమ్మంలో - 2, కరీంనగర్ - 1, వెస్ట్ గోదావరి - 1. 17,657 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాము. 125 రిలీఫ్ క్యాంపులు పెట్టడం జరిగింది. 200 లాంచీలు, బోట్లు ఈ రెస్క్యూ ఆపరేషన్ కోసం ఉపయోగించాము. రెండు హెలికాప్టర్లు ఈ కార్యక్రమాల కోసం ఉపయోగించడం జరిగింది. 19,745 ఫుడ్ ప్యాకెట్స్ హెలికాప్టర్ల ద్వారా అంద జేశాము. 1943 క్వింటాల్స్ రైస్‌ని అందరికీ అందించడం జరిగింది. జిల్లా అడ్మినిస్ట్రేషన్‌ను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశాము. నిన్న నేను గోదావరి వరదల క్రింద ఎర్రకాలువ చూడడం కోసం వెళ్లాను. ఆ విధంగా నిన్న వెస్ట్ గోదావరి వెళ్లడం జరిగింది. ఈ రోజు భద్రాచలం కుడా వె ళుతున్నాను అని తెలియజేసుకుంటున్నాను.

అదే మాదిరిగా 22 నుంచీ ఈ వరదల యొక్క ఉద్రిక్తత ఒకసారి చూస్తే రాష్ట్రం అంతటా 16 జిల్లాల్లో ఈ వరదల వల్ల నష్టపోయాము. 3112 గ్రామాలు ఈ వరదల వల్ల దెబ్బ తింది. 162 మంది చనిపోయారు. ఈ 162 మందిలో గుంటూరులో 34, హైదరాబాదు 21, కడప 15, కర్నూలు 13, మెదక్ 11, నల్గొండ 11, రంగారెడ్డి 9, నెల్లూరు 6, కృష్ణా 8, ప్రకాశం 7, ఖమ్మం 9, వరంగల్ 7, కరీంనగర్ 4, నిజామాబాద్ 3, ఆదిలాబాద్ 6, వెస్ట్ గోదావరి 1 మొత్తం కలిపి 165 మంది ఈ వరదలలో చనిపోయారని కూడా తెలియజేసుకుంటున్నాను.

అదేమాదిరిగా ఇళ్లు 63,584 దెబ్బతిన్నాయి. 18377 పూర్తిగా, 45209 పాక్షికంగా దెబ్బ తిన్నాయి. 1,12,150 మందికి క్యాంప్స్ నిర్వహించాము. 258 క్యాంపులు పెట్టడం జరిగింది. 727 పశువులు చనిపోయాయి. 4504 కి. మీ రోడ్లు దెబ్బ తిన్నాయి. 12,245 కి, మీ డ్యామేజ్ అయ్యాయి.

ఇరిగేషన్‌లో అయితే – మేజర్ ఇరిగేషన్‌లో 470, మీడియం ఇరిగేషన్‌లో 228, మైనర్ ఇరిగేషన్‌లో 1691, పంచాయతీ రాజ్‌లో 807 మొత్తం 3396 ట్యాంక్స్‌కు బ్రీచ్‌స్ వచ్చాయి.
ఉ.11.20

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి: అధ్యక్షా, మాకు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఈ వివరాలు లేవు.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: స్టేట్‌మెంట్‌లో బ్రాడ్‌గా యిచ్చాను. పూర్తి డిటెయిల్స్ యివ్వలేదు. మీరు దేనికి కన్‌ఫైన్ కమ్మంటే దానికి కన్‌ఫైన్ అవుతాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, స్టేట్‌మెంట్ యిచ్చేముందు మాకు కాపీస్ యివ్వడం సాంప్రదాయం .

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అడిషనల్ యిన్‌ఫర్మేషన్ యిస్తున్నాము. కావాలంటే స్టేట్‌మెంట్ చదువుతాను.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి: హౌస్‌కు కూడా అడిషనల్ యిన్‌ఫర్మేషన్ ఫర్నిష్ చేయమనండి .

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: నేను సమాచారం అంతా హౌస్ ముగిసేలోపల ఫర్నిష్ చేస్తాను. 1201 డ్రింకింగ్ వాటర్ సోర్సెస్ దెబ్బతిన్నాయి. 2 లక్షల 30 వేల హెక్టార్లలో ప్యాడీ దెబ్బతింది. 497 గ్రామాలలో పవర్ కట్ అయింది. 58 సబ్ స్టేషన్స్, 1147 ట్రాన్స్‌ఫార్మర్స్ దెబ్బతిన్నాయనే విషయం తెలియజేసుకుంటున్నాను. మొత్తం 3 లక్షల 78 వేల ఫుడ్ ప్యాకెట్స్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. 8867 క్వింటాల్స్ రైస్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది. 921 మెడికల్ టీమ్స్ ను వరద బాధిత ప్రాంతాలకు పంపడం జరిగింది. 225 మందిని హెలికాప్టర్స్ ద్వారా రక్షించడం జరిగింది. 350 గ్రామాల్లో కరెంట్ సప్లయ్‌ని రెస్టోర్ రెక్టిఫై చేయడం జరిగింది. ఈ మాదిరిగా దగ్గర దగ్గర రు. 10 కోట్లు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ నుండి ఖర్చు చేయడం జరిగింది. ఎక్స్‌గ్రేషియా క్రింద ఆపద్బంధు వర్తించని వారి విషయంలో పెద్దవారు చనిపోతే రు. 1,00,000, చిన్న పిల్లలు చనిపోతే రు. 50,000 ఇవ్వడం జరిగింది. బిలో పావర్టీ లైన్, ఎబవ్ పావర్టీ లైన్ అనేది లేకుండా , ఇండ్లలోకి నీరు వచ్చి రెండు రోజులు నిలిచివుంటే, అటువంటివారందరికీ 20 కిలోల బియ్యం ఉచితంగా యిచ్చాము. బట్టలు, వస్తుసామాగ్రి కోసం రు. 500 ఉచితంగా యిచ్చాము. ఈ రెండు సదుపాయాలను యిర్రెస్పెక్టివ్ ఆఫ్ ఎకనమిక్ స్టేటస్ వర్తింపచేయడం జరిగింది. అదేమాదిరిగా పేదవారందరికి ఇళ్లు పూర్తిగా పోతే వెయ్యి రూపాయలు, పాక్షికంగా పోతే రు. 500 యిచ్చాము. షాప్స్ పూర్తిగా దెబ్బతింటే రు. 1,000 యిచ్చాము. ఆపద్బంధు వర్తించని వారికి సియం రిలీఫ్ ఫండ్ నుండి రు. 1,00,000 యిచ్చాము. రు. 50,000 చొప్పున పియం రిలీఫ్ ఫండ్ ఈరోజే వచ్చింది. 157 మంది చనిపోతే రు. 78,50,000 వస్తే అది కూడా డిస్ట్రిబ్యూట్ చేశామని తెలియజేసుకుంటున్నాను. ఈరోజు రాష్ట్రం మొత్తం మీద చూసినట్లయితే వరి, కొన్ని యితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఎనలైజ్ చేస్తున్నాము. ఈరోజు ప్రిలిమినరీ రిపోర్టు ప్రకారం 3 లక్షల 18 వేల హెక్టార్లలో పంట డ్యామేజ్ అయింది. ఇందులో లక్షా ఎనభై వేల ఎకరాలలో వరి పంట దెబ్బతింది. కృష్ణా, గుంటూరు, వెస్ట్ గోదావరి జిల్లాలలోని నర్సరీస్ దెబ్బతిన్నాయి. ఒక లక్షా 38 వేల హెక్టార్లలోని రెయిన్ ఫెడ్ మెట్ట పంటలు దెబ్బతిన్నాయనే విషయం

తెలియజేసుకుంటున్నాను. అదేమాదిరిగా 50 వేల హెక్టార్లలో వరి పంట పూర్తిగా దెబ్బతింది. క్రొత్తగా నర్సరీలు పెట్టవలసిన అవసరం ఏర్పడింది. ఆ రకంగా డవలప్ చేయవలసిన అవసరం వుంది. ఒక లక్షా 30 వేల హెక్టార్లలోని వరి పంట పాక్షికంగా దెబ్బతింది. దీని నుండి కొంతవరకు ఫలసాయం వచ్చే వీలుంది. దీన్ని ఏరకంగా రివైవ్ చేయాలనేది ఆలోచన చేస్తున్నాము. అదే మాదిరిగా మెట్టప్రాంతాలు ఏవయితే వున్నాయో ఆ పంటలు 50 శాతం వచ్చే వీలుంది, లేదా యింకా తగ్గవచ్చు. దీన్ని ఏవిధంగా చేయాలో, ఆల్టర్‌నేటివ్ క్రాప్స్ ఏవి పెట్టాలో ఆలోచిస్తున్నామనే విషయం తెలియజేసుకుంటున్నాను. ఇంకా సమాచారం వచ్చిన తరువాత, నీరు రిసీడ్ అయిన తరువాత ఏవిధంగా పంటలు పోయాయో, ఏ పంటలను పూర్తిగా వదిలిపెట్టి వేరే పంటలు వేయించాలో, పాక్షికంగా దెబ్బతిన్న పంటలకు సంబంధించి యిన్‌పుట్స్ యిచ్చి చేయడం కోసం ప్రయత్నం చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను.

ఈరోజు హైదరాబాదులో చెరువులు తెగడం వల్ల కొన్ని యిబ్బందులు వచ్చాయి . హుస్సేన్ సాగర్ క్రింద, మూసీలో పైన , నాలాస్‌లో ఎక్కడికక్కడ నీరు రావడం, ఆ నీటివల్ల ఇళ్లు మునిగిపోవడం, ముంపుకు గురి కావడం, ఇవన్నీ జరిగాయి. వీటికి సంబంధించి రెండు కమిటీలు వేశాము. ఒక కమిటీ, నాలాలు ఏవయితే వున్నాయో, హుసేన్ సాగర్ మొదలుకొని మూసీ వరకు ఏవయితే వున్నాయో వాటి గురించి, హుసేన్ సాగర్ పై భాగంలో ఎక్కడెక్కడ నాలాలు వున్నాయో, యిల్లీగల్‌గా ఏవరెవరు ఇళ్లు కట్టారో, ఎక్కడ ఫ్లో రాలేదో స్టడీ చేసి , రాబోయే రోజుల్లో నీరు సక్రమంగా పారేందుకోసం రివర్ కోర్స్‌ను స్పష్టంగా పెట్టడం కోసం ఎక్సర్‌సైజ్ చేస్తుంది. నాలాలు క్లియర్‌గా ఎంత వెడల్పు వుండాలనేది కూడా చూస్తాము. హైదరాబాదులో ఒకేరోజు 24 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. రాబోయే రోజుల్లో యింకా ఎక్కువ వర్షపాతం వచ్చినా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, సురక్షితంగా నీరు క్రిందకు పోవడానికి ఏమి చేయాలో స్టడీ చేయడానికి మరొక కమిటీని వేస్తున్నాము. ఆ కమిటీని వేసిన తరువాత క్లియర్‌కట్‌గా మార్కింగ్ యిస్తున్నాము. మార్కింగ్ యిచ్చిన తరువాత ఎవరయినా అందులో ఇళ్లు కట్టుకుంటే నిర్దాక్షిణ్యంగా వెకేట్ చేయించడం జరుగుతుంది. ఇళ్లు పోతే ఆల్టర్‌నేటివ్‌గా ఇళ్లు యివ్వడం, షాప్స్ పోతే ఆల్టర్‌నేటివ్‌గా షాప్స్ ఇవ్వడం తప్ప ఏమాత్రం దాక్షిణ్యం చూపించము. రాబోయే రోజుల్లో యింకా దెబ్బతినే పరిస్థితి వుంది. ఈ విషయంలో అందరూ కోఆపరేట్ చేయవలసిందిగా అందరినీ కోరుతున్నాను. చెరువులు ఏవయితే వున్నాయో అవన్నీ యిరిగేషన్ శాఖ క్రిందకు గాని, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ క్రిందకు గాని రాకుండా, ఎవరికి సంబంధం లేకుండా ఎక్స్‌పర్‌టైజ్ లేకుండా భయంకర పరిస్థితిలో వున్నాయి. వాటికి సంబంధించి కమిటీ వేయబోతున్నాము. చెరువులు దుర్వినియోగం అవుతూ మురుగు కాల్వలుగా తయారయ్యాయి. అందుకని హైదరాబాదులో వున్న చెరువులన్నింటి విషయంలో చెరువులకు వచ్చే సర్‌ప్లస్ ఫ్లోస్, పైనుండి క్రిందివరకు ఫీడ్ ఛానల్స్ వీటికి సంబంధించి ఐదు, పది చెరువులను తీసుకొని ఏవిధంగా నీరు రావాలో ఆలోచించండని అంటున్నాము.ఒక కమిటీని వేసి యఫ్‌టియల్ లెవెల్ మొత్తం ఎంత, దానిలో ఇళ్లు కట్టారా, కడితే ఎవరు అనుమతి యిచ్చారు, రాబోయే రోజుల్లో ఏవిధంగా కాపాడుకోవాలి మొదలైన విషయాల్లో స్పష్టంగా కమిటీ రికమండేషన్స్ చేస్తుంది. వారిని వెకేట్ చేయించి కాపాడడం కోసం ఈ కార్యక్రమం తీసుకుంటున్నాము. గౌరవ శాసనసభ్యులు కూడా చూశారు. లంగర్‌హౌస్ దగ్గర చెరువు తెగిపోతుందంటే పరిగెత్తిపోయి నాలుగు రోజులు అవస్థపడ్డాము. ఫాక్స్ సాగర్ తెగిపోతుందంటే కలెక్టర్‌గారు మూడు రోజులు అక్కడే వుండి రాత్రింబవళ్లు పనిచేశారు. నిన్న దుర్గం చెరువుకు ప్రక్కన బ్రీచ్ పడిందంటే , మొన్నటి నుండే ఆ చెరువు గురించి అవస్థ పడే పరిస్థితికి వచ్చాము. బ్రీచెస్ విషయంలో కాంట్రాక్టర్‌ను, 500 మంది వర్కర్స్‌ను పెట్టి ఈ రోజు రిపెయిర్స్ చేసే పరిస్థితికి వచ్చాంము. రెండు కమిటీలు కూడా హైదరాబాదులో వుండే చెరువులను చూడడం, నాలాలను పై నుండి క్రిందివరకు స్ట్రీమ్‌లైన్ చేయడం జరుగుతుంది. స్పెషల్ ప్రాజెక్టు కోసం డియఫ్‌ఐడి ముందుకు వచ్చారు. అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ మొత్తం తీసుకున్నాము. పరిసర ప్రాంతాలను కూడా తీసుకోవాలి. అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ మొత్తం తీసుకొని, అవసరమైతే పై నుండి వాటర్ వస్తే తీసుకొని వుయ్ విల్ టేక్ ఆల్ ప్రికాషన్స్ . డియఫ్‌ఐడి ముందుకు వచ్చారు. రిహాబిలిటేషన్‌కు ఆర్థిక సహాయం చేస్తున్నారు. ఒకటి, రెండు ఎక్స్‌టర్నల్ ఏజన్సీల నుండి ఆర్థికసహాయం పొందే విషయం ఆలోచిస్తున్నాము. వారి నుండి డబ్బు తెచ్చుకొని కంప్లీట్ చేయదలచుకున్నామని తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా, ఈరోజు

మొత్తం రాష్ట్రంలో యిమీడియేట్‌గా ఏమి చేయాలో అన్నీ చేశాము. రిహాబిలిటేషన్‌కు పోవలసిన అవసరం వుంది. రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. మైనర్ యిరిగేషన్ దెబ్బతిన్నది. ఇంకా చేయవలసిన పనులు చాలా వున్నాయి. జిల్లాలకు డబ్బు రిలీజ్ చేస్తున్నాము. హైదరాబాదుకు రు. 13 కోట్లు, గుంటూరుకు రు. 10 కోట్లు, ప్రకాశం జిల్లాకు రు. 8 కోట్లు, రంగారెడ్డి జిల్లాకు రు. 5 కోట్లు, కర్నూలు జిల్లాకు రు. 9 కోట్లు, కడప జిల్లాకు రు. 6 కోట్లు, కృష్ణా జిల్లాకు రు. 5 కోట్లు, నెల్లూరు జిల్లాకు రు. 4 కోట్లు, వెస్ట్ గోదావరి జిల్లాకు రు. 8 కోట్లు, నల్గొండ జిల్లాకు రు. 8 కోట్లు, వరంగల్ జిల్లాకు రు. 6 కోట్లు, కరీంనగర్ జిల్లాకు రు. 4 కోట్లు, అదిలాబాదు జిల్లాకు రు. 5 కోట్లు , నిజామాబాదు జిల్లాకు రు. 4 కోట్లు, మెదక్ జిల్లాకు రు . 5 కోట్లు, ఖమ్మం జిల్లాకు రు. 10 కోట్లు యిచ్చాము. మొత్తం రు. 110 కోట్లు ఈరోజు ఈయొక్క వరదల కోసం ప్రభుత్వ పరంగా డబ్బు రిలీజ్ చేస్తున్నాము.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

అధ్యక్షా, గౌరవశాసనసభ్యులందరినీ కోరుతున్నాను. ఈరోజు యిచ్చిన సమాచారం ప్రకారం ఏయే పంటలు ఏయే జిల్లాలలో దెబ్బతిన్నాయో, చెరువులు , రోడ్లు ఎక్కడెక్కడ ఎంత దెబ్బతిన్నాయో, ప్రాథమిక అంచనాల ప్రకారం రఫ్‌గా డబ్బు రిలీజ్ చేస్తున్నాము. దీన్ని బేస్ చేసుకొని జిల్లా అడ్మినిస్ట్రేషన్ పనులు ప్రారంభించవచ్చు. మరలా ఒకసారి ఎనలైజ్ చేసి డ్యామేజెస్‌లో వుండే ఎక్కువ తక్కువలను బట్టి డబ్బు కేటాయించే ఆలోచన చేస్తున్నాము. శాసనసభ్యులు వారి వారి జిల్లాలకు వెడుతున్నారు. గౌరవ శాసనసభ్యులను మూడు రోజులు స్టడీ చేయవలసిందిగా కోరుతున్నాను. అవసరమైతే ప్రత్యేక చర్చ చేద్దాము సోమవారం నాడు. వరదల సందర్భంగా ఎలా ఆదుకోవాలో, ఎలాసమర్థవంతంగా పనిచేయాలో, ఈ అంశాలకు సంబంధించి గౌరవసభ్యులందరి సూచనలు, స లహాలు తీసుకొని చేస్తామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ.11.30

శ్రీ యన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఫ్లడ్స్‌కు సంబంధించిన సమాచారం చెప్పారు. అంతేకాకుండా ఇటీవల కేంద్ర బృందం కూడా వచ్చి వెళ్లింది. వారు వచ్చి వెళ్లిన తరువాత కేంద్రం నుండి ఎంత డబ్బు రిలీజ్ అయింది? ముఖ్యమంత్రిగారు జిల్లాలకు రు. 110 కోట్లు పంపుతున్నామని అన్నారు. చాలా సంతోషం . ఈహౌస్ ముగిసే లోపల ఏ ఎకౌంట్ క్రింద ఎంత డబ్బు పంపుతున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. స్టేట్‌మెంట్‌లో యిచ్చిన దానికంటే ఎక్కువ వివరాలు యిస్తూ హౌస్ ముగిసేలోపు యిస్తామని అంటున్నారు. ఏ ఎకౌంట్ క్రింద ఎంత డబ్బు రిలీజ్ చేస్తున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. కరీంనగర్, వెస్ట్ గోదావారి, ఖమ్మం జిల్లాలు గోదావరి వరదల వల్ల ఎఫెక్ట్ అయినందున 17,657 మందిని వెకేట్ చేయించినట్లు, 115 క్యాంప్స్ పెట్టినట్లు చెప్పారు. ముఖ్యమంత్రిగారు 19,745 ఫుడ్ ప్యాకెట్స్ పంపిణీ చేసినట్లు చెప్పారు. విమర్శించాలని అనడం లేదు.

(అధికార పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్ )

చాలామంది ముఖ్యమంత్రులు తయారయ్యారయ్యా మీరు. నేను ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. పేపర్లో కూడా రిపోర్ట్ అయింది. ఇచ్చిన ఫుడ్ ప్యాకెట్స్ కూడా చెడిపోయి ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం వుందని చెబుతున్నారు . 1943 క్వింటాల్స్ రైస్ కూడా యిచ్చినట్లు చెబుతున్నారు. కానీ వంట చేసుకునే అవకాశం వారికి కల్పించారా? ఈ మూడు విషయాలు దయచేసి ముఖ్యమంత్రి క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి(పెదపల్లి): అధ్యక్షా, ఈ వరదల వల్ల కరీంనగర్ జిల్లాలోని మంథని, హుజూరాబాద్, కమలాపురం కాన్స్టిట్యుయెన్సీలలోని వందలాది కుంటలు తెగిపోయాయి. మా పెద్దపల్లి కాన్స్టిట్యుయెన్సీలో 84 కుంటలు, చెరువులు తెగిపోయి , రోడ్లు పాడైపోయి రవాణా వ్యవస్థ పాడైపోయింది. కమ్యూనికేషన్ కూడా లేని పరిస్థితి నెలకొని వుంది. వేలాది వఎకరాలలో పంట నష్టం జరిగింది. అనేక ఇళ్లు కూలిపోయాయి. కరీంనగర్ జిల్లాకు రు. 4 కోట్లు మాత్రమే కేటాయించినట్లుగా ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు. మా జిల్లాలో జరిగిన నష్టానికి ఆ కేటాయింపు సరిపోయే పరిస్థితి లేదు. వరద నష్టం ఇప్పటివరకు రు. 50 కోట్లు జరిగింది. తుది అంచనాల మేరకు రు . 100 కోట్లకు చేరుకునే అవకాశం వుంది. ఐఎవై క్రింద మా జిల్లాకు ఎక్కువ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా జిల్లాలో వరదల్లో చిక్కుకున్న వారిని హెలికాప్టర్ ద్వారా రక్షించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. మా మంత్రిగారు మూడు రోజులు అక్కడే వుండి పర్యవేక్షించారు. ఇంకా గ్రామీణులు తమ ప్రాంతాలకు పోలేని పరిస్థితి వుంది. ఈ పరిస్థితులను చక్కదిద్దడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని, వారికి తగు సహాయసహకారాలు అందించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, through you I would like to have clarification from the Hon'ble Chief Minister. The Eleventh Finance Commission has given nearly Rs.140-00 crores as Calamity Relief Fund. It has recommended to the Union Government to discontinue with the National Disaster Relief Fund. The matching grant of the State Government will be Rs.45-00 crores, which comes to nearly Rs.195-00 crores.

In the last summer itself the Government spent nearly Rs.220-00 crores under drought relief. I would like to know as to how the Chief Minister would bridge the gap since the funds alloted by Eleventh Finance Commission fell short? I would reiterate the demand raised by Hon'ble Member from Congress Party i.e. what is the assistance received from the Central Government so far after completing its inspection?

The Commissioner, M.C.H., and the Managing Director, A.P.Metro Water Works and Sewerage Board had gone on record that they would be requiring Rs.90-00 crores and Rs.20-00 crores respectively for normalcy to be restored in twin cities of Hyderabad and Secunderabad. As against the above, the Government has allotted only Rs.13.-00 crores to Hyderabad city. I request the Hon'ble Chief Minister to look into the matter. The Chief Minister claims himself as a man of vision. Let us plan for the next forty years. There should be a Disaster Management Committee to handle this type of situations because it may recur in the coming months, especially during the month of September the Hyderabad is known as " Sitamghar " as we may expect more heavy rainfall in Hyderabad.

Lastly, the Hon'ble Chief Minister has stated that a special task force will be constituted to protect the "Naalas" in Hyderabad. I request the Chief Minister to kindly nominate the concerned M.L.As. in the proposed task force as this would enable the public representatives to convince the public for the removal of encroachments along the "Naalas". This would make the exercise of the Government much more easier.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈ రోజు ఫ్లడ్స్ ఒకవైపు నుండి, సైక్లోన్ మరొక వైపు నుంచి ఆంధ్రదేశాన్ని కుదిపివేస్తున్నాయి. ఇంతకుముసుపే 800 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగింది. కరువు కోరలనుండి బయటపడకముందే తుఫానులు, వరదలు ఆంధ్ర రాష్ట్రాన్ని చుట్టుముట్టాయి. గత శాసనసభా సమావేశాల్లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ద్వారా తప్పకుండా ఉపయోగం వుంటుందని చెప్పడం జరిగింది. ఐటి ద్వారా సైక్లోన్స్ ఎప్పుడొస్తాయో ముందుగానే తెలుస్తుందని అన్నారు. ఆ రకంగా టెక్నాలజీ డెవలప్ అయిందని చెప్పడం జరిగింది. మొన్నటి ఫ్లడ్స్ వల్ల రాజధాని నగరంలో స్వయంగా మనం కొట్టుకుపోయే పరిస్థితి వచ్చింది. మానవ తప్పిదం తప్ప యాంత్రిక తప్పిదం కానే కాదు. ముఖ్యమంత్రి తమ వైఫల్యం కాదని అంటున్నారు. హైదరాబాదుకు సంబంధించి వాటర్ క్యాచ్మెంట్ ఏరియా లేకుండా పోయింది. ఇవన్ఫ్లో ఎంత, ఔట్ ఫ్లో ఎంత వదలాలి అనే ఆలోచనే లేకుండా పోయింది. గౌరవముఖ్యమంత్రిగారు చెబుతున్నారు, 1904 లో ఒకసారి, 1954లో మరొకసారి పడ్డంత వర్షం తరువాత పడలేదని అన్నారు. అది 24 గంటల్లో పడ్డ వర్షం . మొన్నటిది 72 గంటల్లో పడ్డ వర్షం . మనం యాంత్రికంగా ఎంతో దూరం ఆలోచించగలుగుతున్నాము. కానీ ఇన్ఫ్లో ఎంత, ఔట్ ఫ్లో ఎంత అనేది ఆలోచించి లోతట్టు ప్రాంత వాసులను రక్షించలేని దయనీయ పరిస్థితికి వచ్చింది ప్రభుత్వం . ఇది ఖచ్చితంగా ప్రభుత్వ వైఫల్యం తప్ప మరొకటి కానే కాదు. ఇప్పటివరకు ఎన్నో విషయాలు చెప్పుకున్నాము.

ఉ.11.40

ఏదైనా సరే ఈ వైఫల్యం ఒకరి మీద నెట్టడం మంచిది కాదు. ఇప్పుడున్న పరిస్థితులలో హైదరాబాదులో గాని, ఇతర చోట్ల గాని వరదలు, వర్షాల తాకిడికి నష్టం జరిగి ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ప్రధానంగా హైదరాబాదు ప్రాంతంలో, ఇంకా కొన్ని ప్రాంతాలలో బియ్యం కూపన్సు ఇచ్చారు గానీ, బియ్యం ఇవ్వలేదు. దామోదరం సంజీవయ్య బస్తీలో రేషను కార్డులున్న వారికి కూపన్సు ఇచ్చారు. ఆ రకంగా ఇంకా చేయాల్సిన కొన్ని సహాయ కార్యక్రమాలు చేయని పరిస్థితి ఉంది. వీటికి ఎన్నో కారణాలు ఈ రోజు చూపుతున్నారు. చెరువుల నిర్మూలన వల్లనే చేటు వచ్చిందని, ఈ చెరువులు లేకుండా చేయడం వల్లనూ దానితో బాటు, మొత్తం అన్నీ బి.టి. రోడ్సు, ఆర్సీసీ రూఫ్సు వల్లనూ నీరు సింక్ కాకపోవడం వల్లనూ ఈ ప్రమాదం వచ్చింది. ట్యాంక్సు అన్నీ క్లోజ్ అయి ఉన్నాయి. చాలా ఇబ్బంది ఉన్న పరిస్థితి. ఈ చెరువులను ఎక్కడెక్కడ ఎవరు ఆక్రమించుకున్నారో అందరికీ తెలుసు. అందుకొరకు ఆ చెరువులను కాపాడవలసిన బాధ్యత వారిపై ఉంది. మూసీ నది ఉండేది. ఈ సుందర నగరంలో మురికివాడలా ఎట్లా ఉంటుందని, దానిని ఊడబీకే కార్యక్రమం చేశారు. దానివల్లనే నష్టం జరిగింది. ఎవరో ప్రైవేటు పర్సన్సు ఎన్క్రోచ్ చేశారని, వారి పేరుతో వారి మీదకు నెట్టేసి, పక్కకు తప్పుకుందామని అనుకుంటే, ఈ వరద బీభత్సానికి గురైన ప్రజలు ఏ రకంగానూ క్షమించరని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంకా, ఈ పరిస్థితులలో ప్రభుత్వాన్ని కోరేది, ఈ చెరువులన్నింటిలో వెంటనే 'అవుట్ఫ్లో ' ఎంత ఉండాలి, 'ఇన్ఫ్లో' ఎంత వదలాలి అనేది సమీక్ష చేసుకోవాల్సిన అవసరం ఉంది. అదే రకంగా ఫ్లో పెరిగిందని చెప్పాము. నిన్న, మొన్న, చాలాసార్లు చెప్పాము. ఒకేసారి ట్యాంకు వద్ద 5 తలుపులు లేపడం వల్ల, అందులో 3 బ్లాక్ కావడం వల్ల, హైదరాబాదు జలమయం అయింది. లేకపోతే ఈ దురదృష్టం వచ్చేది కాదు. దీనిని ఫోర్కాస్టు చేసినప్పటికీ ప్రభుత్వం ఏ రకంగానూ ఈ కట్టడాలపై చర్యలు తీసుకోలేదు. నెక్లెస్ రోడ్సు వేశారు. కాని అవతలివైపు క్యాచ్మెంటు ఏరియా తగ్గిపోవడం వల్ల ఇబ్బందులు కలిగేయి.

( శ్రీ ఎం.వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

ఈ ఫ్లడ్సు చాలా భయంకరమైన పరిస్థితులలో వచ్చాయి. ఈ ఫ్లడ్సును తట్టుకోవడం కోసం ఇప్పటి వరకూ అసలు మనం చేయాల్సిన కార్యక్రమాలు చిత్తశుద్ధితో కొనసాగించని ప్రాంతాలు చాలా ఉన్నాయి. వాటిని కేటగారికల్గా పరిశీలించండి.

పరిశీలించి, వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత మీ మీద ఉంది. ప్రధానంగా మీ మీద ఉంది. మనది సైబరాబాదు చేద్దామనుకుంటే, అది మొత్తం గంగ పాలయ్యే పరిస్థితి వచ్చింది. ఆలోచించండి. నష్టపరిహారం అందరికీ రాలేదు.

(ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

తమరు డైరెక్షను ఇవ్వండి అధ్యక్షా. ఇప్పుడున్న పరిస్థితులలో నేను తమరి ద్వారా ప్రభుత్వానికి వాస్తవాలు చెబుతూ ఉంటే వారికి రుచించడం లేదు. ప్రజలు చూస్తున్నారు. ఆలోచించండి. ఫ్లడ్సు వచ్చిన ప్రాంతాలలో మా వైపు నుంచి మా పార్టీ పని చేశాము. కరువు లో చేశాము. వామపక్షాల పార్టీలు, మా సిపిఐఎం పార్టీలు చేశాము. ఇంకా సహకరిస్తాము. కాని ప్రభుత్వం చిత్తశుద్ధితో చేయాలి. కరువులో ఇచ్చిన సహాయం రైతులకు ఇండివిడ్యువల్‌గా రాలేదు. ఏ రైతూ లాభపడలేదు. అతిపెద్ద ప్రకృతి వైపరీత్యం . కేంద్రం వచ్చింది. డబ్బు ఇస్తామంది. ఎంత ఇస్తుందో, ఎప్పుడిస్తుందో తెలియదు. కరువు వచ్చినపుడులా కాకుండా ప్రోపర్‌గా ప్రజలను ఆదుకోండి. ఆర్భాటం పని లేదని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఇ. దయాకరరావు :- అధ్యక్షా, మా జిల్లాలో ఎన్నడూ వరదలు రాలేదు. కాని 1983లో రావడం జరిగింది. అప్పటి కంటే ఎక్కువ ఈనాడు వచ్చింది. విచిత్రం ఏమిటంటే, సగం జిల్లాకు ఇప్పటికీ వర్షాలు లేవు. సగం జిల్లాకు వరదలు వచ్చాయి. జనగాం, చేర్యాల, ఘనపూరు ప్రాంతాలలో కొన్ని చెరువులు నిండని పరిస్థితులు ఉన్నాయి. అదే విధంగా ములుగు, పరకాల, శాయంపేట, వర్థన్నపేటలో సగభాగం, మైపాడు, డోర్నకల్ ప్రాంతాలు పూర్తిగా చెరువులు నిండి వరదలతో ఉంది. ఇరిగేషన్ డిపార్టుమెంటు చెరువులు, పి.ఆర్.చెరువులు తెగిపోవడం జరిగింది. అటువంటి పరిస్థితులలో ముఖ్యమంత్రి గారు స్వయంగా హెలికాప్టర్ పంపించి, కొంతమందిని ఆదుకోవడం జరిగింది. దానిని మా జిల్లా ప్రజలు ఇప్పటికీ మరచిపోలేరు. ఎందుకంటే, లక్ష్మీపురం వంటి గ్రామాలలో వరదలలో చిక్కుకుపోయిన – 8 మంది చేపలు పట్టే వారి విషయాన్ని జిల్లా కలెక్టరు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే ముఖ్యమంత్రి గారు స్పందించి, హెలికాప్టర్ పంపించి, వారిని బయటకు తెచ్చినందుకు జిల్లా ప్రజలందరూ హర్షిస్తున్నారు. ఇందుకు ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారికి నేను కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. అదే తీరుగా మోరంచ, కర్కపల్లి వంటి గ్రామాలు గోదావరి నది ఒడ్డున ఉన్నాయి. ఈ కర్కపల్లి, మోరంచ రెండు గ్రామాలూ మొత్తం నీటితో నిండిపోవడం జరిగింది. ఈ రెండు గ్రామాల ప్రజలు ఎత్తుగా ఉన్న ఒక ప్రాంతానికి వచ్చి, రెండు రాత్రులు గడిపేరు. ప్రభుత్వపరంగా హెలికాప్టరు పంపి, ఆహార పదార్థాలు కూడా సప్లయి చేయడం వల్ల మా జిల్లా ప్రజలంతా హర్షిస్తున్నారు. ఈ రెండు గ్రామాలలో నీరు నిండిపోవడం వల్ల ఇళ్లు కూలిపోయాయి. రోడ్డు వ్యవస్థ తెగిపోవడం జరిగింది. కాబట్టి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ముఖ్యమంత్రి గారు ఆదుకోవాలని కోరుతున్నాను. ఇంకా ఈ మోరంచ, కర్కపల్లి గ్రామాలలో ఊరికి దూరంగా ఉన్న చెంచుల పల్లె పూర్తిగా మునిగిపోవడం జరిగింది. ఆ పల్లెలో ఉన్న 32 మంది ఇళ్లు నీటిలో మునిగిపోవడం వల్ల వారు చెట్ల మీద ఉంటే ,అక్కడకు హెలికాప్టర్ ద్వారా సహాయం అందించాలని ప్రయత్నం చేసినప్పటికీ, చెట్లు ఉండటం వల్ల వారు హెలికాప్టర్ ఎక్కలేకపోయారు. తర్వాత, సిటీకేబుల్, ఇన్‌కేబుల్ ఛానల్సు ద్వారా ఆ ప్రాంతాలను గుర్తించి, మోరంచ, కర్కపల్లి గ్రామాల రైతులు వీరిని తాళ్లతో కట్టి ఈ 32 మందిని, ప్రభుత్వ సాయంతో ఆదుకోవడం జరిగింది. ముఖ్యమంత్రి గారికి నేను విజ్ఞప్తి చేసేదేమిటంటే, గత నెలలో వచ్చిన వరదలలో వరంగల్ పట్టణం పూర్తిగా దెబ్బతింది. సుమారు రూ.4 కోట్లు ఖర్చు కావడం జరిగింది. నాలుగు కోట్లలో ఒక కోటి రూపాయలు సహాయం ప్రకటించడం జరిగింది. ఇది హర్షించదగ్గ విషయం . మొత్తం రూ.6 కోట్లు జిల్లాకు ప్రకటించడం జరిగింది. ఇది ఒక ఊరుకని కాదు. గోవిందరావుపేట, మంగయ్యపేట, ఏటూరినాగారం, తాడ్వాయి, ములుగు, భూపాలపల్లి, ముల్కాపూరు, మొగినేపల్లి మొదలైన పది మండలాలు గోదావరికి దగ్గరగా ఉన్నవి పూర్తిగా దెబ్బ తినడం జరిగింది. కాబట్టి, రూ.6 కోట్లు సహాయం సరిపోదు. రాబోయే రోజులలో మరిన్ని నిధులు ఇచ్చే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. వరంగల్ అర్బన్ లో డ్రైనేజి, రోడ్లు పూర్తిగా డ్యామేజి అయి దెబ్బతిన్నాయి. దయచేసి, వరంగల్ అర్బన్‌ను

కూడా ఆదుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా, రజిత అనే అమ్మాయి హుజూరాబాదు నుంచి వచ్చింది. ఆమె నీటిలో కొట్టుకు పోయింది. ఆమెకు 13 సంవత్సరాలు.

ఉ.11 .50

ఆ అమ్మాయిది చాలా చిన్న వయసు . ఎక్స్‌గ్రేషియా ఇచ్చే అవకాశం ఉందని కలక్టరు గారు చెప్పారు చిన్నవాళ్లకు రు 50 వేలు ఇచ్చే అవకాశం ఉన్నందున ఆ మొత్తాన్ని ఆమె కుటుంబానికి మంజూరు చేయించి వారిని ఆదుకోవాలని కోరుతూ, మా జిల్లా ప్రజలను ఆదుకొన్నందుకు ముఖ్యమంత్రిగారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తూ, ముగిస్తునాను .

డా . కె . లక్ష్మణ్ (ముషీరాబాద్)ః అధ్యక్షా, నగరంలో ప్రకృతి వైపరీత్యాల వలన వేలాది కుటుంబాలు నిరాశ్రయులు కావడం, ఆ విధంగా కొన్ని వేల ఇండ్లు పూర్తిగా నేలమట్టం కావడం జరిగింది . ప్రధానంగా హైదరాబాదులో నాకానిస్టిట్యుయెన్సీలో పెద్దఎత్తున నష్టం జరిగింది ముఖ్యమంత్రిగారు పర్యటించారు మంత్రులు కూడా పర్యటించారు నిన్న అఖిలభారత బిజెపి అధ్యక్షులు శ్రీ బంగారు లక్ష్మణ్‌గారు స్వయంగా పర్యటించడం జరిగింది . ముఖ్యమంత్రిగారు చెప్పారు . నగరంలో ఇండ్లు కోల్పోయిన వారికి రు 1000 పాక్షికంగా కోల్పోయిన వారికి రు 500 ఇస్తామని అన్నారు .. గుడ్డలు మరియు వంటపాత్రల నిమిత్తం రు 500 లు ఇస్తామన్నారు .. దీనికి ప్రజలు ఏమాత్రం సంతృప్తిగా లేరు.. మేము అనేక పర్యాయాలు సహాయకచర్యల నిమిత్తం వెళ్లినపుడు, పూర్తిగా ఇండ్లు నేలమట్టం అయినపుడు ఈ రు 1000 నగదు తో ఏవిధంగా మరమ్మతు చేసుకోవాలని ప్రశ్నిసున్నారు. మరోవైపు నుండి స్వచ్ఛందసంస్థలు, మాపార్టీ వైపు నుండి ప్రత్యేకంగా కొన్ని ఏర్పాట్లు చేస్తున్నప్పటికి అది ఏ మాత్రం సరిపోవడంలేదు కాబట్టి ఈరోజు ముఖ్యమంత్రిగారు చెప్పారు . ఏదయితే ఇండ్ల నిర్మాణం పూర్తయేవరకు , బలహీనవర్గాలకు గృహనిర్మాణం చేపట్టేవరకు రిలీఫ్ క్యాంపులు మరి నగరంలో 114 చోట్ల ఏర్పాటు చేశారు గానీ ప్రస్తుతం అందులో 75 శాతం వరకు ఎత్తివేశారు . రిలీఫ్ క్యాంపులు లేకపోవడం వలన ఇండ్లు పూర్తిగా కోల్పోవడం వలన వారికి దిక్కులేని పరిస్థితిలో వున్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాటు అయ్యేవరకు, మా ఇండ్ల నిర్మాణం కొనసాగించాలని కోరుతున్నారు . నాలా ప్రక్కన రిటైనింగ్ వాల్ ఏర్పాటుచేసి, ఇండ్లు తిరిగి ఏర్పాటయే వరకు ఆల్టర్నేటివ్ అరేంజిమెంట్లు చేయాలని కోరుతున్నాను . చేయకపోతే నిన్న డెలివరీ అయిన ఒ క మహిళ నిన్న బంగారు లక్ష్మణ్‌గారు వచ్చిన సందర్భంగా మేము పర్యటించినపుడు మళ్లీ వర్షం వస్తే మా పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అంతేకాకుండా బియ్యం 20 కిలోలు కూపన్ల ద్వారా ఇస్తున్నారు, కూపన్లు ఇచ్చి రెండు మూడు రోజులయినా, తగిన కోటాలో బియ్యం రానందున ఇవ్వలేకపోతున్నామని స్పష్టంగా చెబుతున్నారు . రెండు రోజుల నుండి కూపన్లు దగ్గర పెట్టుకొని, బియ్యం రావడంలేదని, కిరోసిన్ కనీసం 5 లీటర్లయినా ఇవ్వకపోతే మనం చేసేది వృధా అవుతుంది దయచేసి ముఖ్యమంత్రిగారు సివిల్ సప్లయి మంత్రిగారికి ఆదేశాలు జారీచేసి, కనీసం స్లమ్స్‌లో కిరోసిన్ సప్లయి చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను . ముఖ్యమంత్రిగారు కమిటీ అని చెబుతున్నారు . నాలాల దగ్గర అక్రమంగా లారీల కొద్దీ మట్టి నింపడం కొనసాగుతూనే వుంది.. రెండురోజులుగా అశోక్‌నగర్ పర్యటించినపుడు ఇది యధాతథంగా కొనసాగుతూనే వుంది . గత రెండు మూడు సంవత్సరాల నుండి చెబుతూనే వున్నాము వేలాది లారీల మట్టితో పూడుస్తున్నారు అరికట్టాలని చెబుతున్నాము .. అధికారులు ఏమనకుండా పర్మిషన్ ఇచ్చి ఈరోజు ఇంత విపత్కర పరిస్థితికి ఇది దారితీసినపుడు, ఇక కమిటీ రిపోర్టు ఏవిధంగా ఉంటుందో అనే అనుమానం ఉంది కాబట్టి , దీనిపై ఆలోచన చేసి స్థానిక ఎంఎల్ఏలకు కు కూడా అందులో స్థానం కలిగించినట్లయితే ఈ ఆక్రమణలను పూర్తిగా తొలగించడానికి అవకాశం ఉంటుంది . ముఖ్యంగా సివరేజ్ లైన్లు సరిగా లేకపోవడం వలన ఎప్పటి నుండో నైజాం లైన్లనే మనం ఎడ్జస్ట్ చేసుకోవడం వలన , జనాభా పెరుగుదలకు అనుగుణంగా ఈ లైన్లు లేకపోవడం వలన వాటిపై వత్తిడి పెరిగి బ్లాక్ అవుతోంది కాబట్టి, మళ్లీ సెప్టెంబరులో వర్షాలు వస్తే పరిస్థితి మరీ ప్రమాదకరంగా మారుతుంది .

వెంటనే యుద్ధప్రాతిపదికన ప్రభుత్వం తగుచర్యలు చేపట్టి హౌసింగ్ స్కీములు పూర్తయే వరకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ డి నాగేందర్ (ఆసిఫ్‌నగర్) : అధ్యక్షా, ఈ వరదల విషయంలో గతంలో కూడా ఇటువంటి సమస్య ఉత్పన్నం అయింది అయినప్పుడు మన రాష్ట్రప్రభుత్వ కోరిక మేరకు కేంద్రప్రభుత్వం కేవలం రు 75 కోట్లు ఇవ్వడం జరిగింది . ఇప్పటి పరిస్థితిపై గౌరవ ముఖ్యమంత్రిగారిని ప్రత్యేకంగా కోరుతున్నాను దీనిని నేషనల్ కలామిటీగా గుర్తించడానికి ఈ హౌస్ యునానిమస్‌గా ఒక రిజల్యూషన్ పాస్ చేయాల్సిన అవసరం ఉంది జాతీయ విపత్తుగా గుర్తించి , అక్కడ ఉన్న కేంద్రప్రభుత్వం మన ప్రభుత్వం మీద సవతితల్లి ప్రేమను చూపిస్తున్నారనే వాదన కూడా ఉంది . కేంద్రంలో ఉన్న ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ దయాదాక్షిణ్యాల మీద నడుస్తున్నది దురదృష్ట వశాత్తు ఇప్పటివరకు నాకు అర్థం కాని విషయం ఏమిటంటే, కేంద్రప్రభుత్వం మన ముఖ్యమంత్రిగారిని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుందా లేదా అనే ఆలోచన వస్తున్నది కాగ్ రిపోర్టులో ఏమి చెప్పారంటే ఈ ప్రభుత్వానికి గ్రాంట్లు ఇస్తున్నప్పటికీ మిస్‌యూజ్ చేస్తున్నందున మనకు ఫండ్స్ సరిగా రావడంలేదని కూడా అనుకోవడ ం జరుగుతోంది మనం ఇప్పటి కండిషన్‌లో కనీసం రు 800 కోట్లు మనకు కావలసి ఉంది . ఈ విషయంలో ఈసభ ద్వారా యునానిమస్‌గా రిజల్యూషన్ పా స్ చేసి పంపాల్సిన గురుతర బాధ్యత ఈ సభ్యులపైన ఉందని మనవిచేస్తున్నాను ముఖ్యమంత్రిగారు జంటనగరాలకు సంబంధించి రు 13 కోట్లు రిలీజ్ చేస్తామని చెబుతున్నారు . నాకు పరిస్థితి అర్థమయినంతవరకు ఈ డబ్బు ఎంతమాత్రం సరిపోదు . నేను మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరేది కనీసం రు 50 కోట్లు జంటనగరాలకు ఇస్తే , ఏదయితే నాలా ప్రక్కన ఉన్న ఇండ్లు కూలిపోవడం జరిగిందో, వాటిని రిహ్యాబిలిటేట్ చేయడానికి, హౌసింగ్ స్కీములు తీసుకోడానికి కూడా నిధులు కావలసి ఉంది . ప్రస్తుతం రు 800 కోట్ల రూపాయల నష్టం వస్తే రు 300 కోట్లు సహాయం ముఖ్యమంత్రిగారు అడిగారు కేంద్రప్రభుత్వం మీద మీరు వత్తిడి తెండి . రాష్ట్ర ప్రయోజనాలను కాపాడవలసిన బాధ్యత గౌరవ ముఖ్యమంత్రిగారి మీద వుంది . ప్రస్తుతం వచ్చిన ఈ పరిస్థితిని అధిగమించేందుకు కావలసిన నిధుల నిమిత్తం అవసరమయితే మన 294 సభ్యులం డె లిగేషన్‌గా ఢిల్లీకి వెళదాము .

(అంతరాయం )

నేను వాల్యూబుల్ సజెషన్స్ ఇస్తున్నాను దయకర రావుగారి లాగా పొగడడం లేదు ట్రెజరీ బెంచెస్‌లో వున్నా, అపోజిషన్‌లో వున్నా మంచి సలహాలను పరిగణన లోకి తీసుకోవలసి ఉంది .

(అంతరాయం )

ఇది ఒక ప్రాక్టీసయింది . మీకు ట్రైనింగ్ క్యాంపులలో అదే ట్రైనింగ్ ఇస్తున్నట్లున్నారు ఈ సమస్య సీరియస్ కాబట్టి దీనిపై సీరియస్‌గా ఆలోచించి ఈ సభలో ఒక రిజల్యూషన్ పాస్ చేయాలని కోరుతున్నాను దీనిని జాతీయ విపత్తుగా గుర్తించాలని మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను .

మ.12.00

SRI ASADUDDIN OWAISI: Sir, many minority people especially in Hon'ble Sajjad's Constituency have lost their houses and many small businessmen have lost their whole belongings. The Government may direct the AP Minorities Finance Corporation to give Rs.10,000 as loan

immediately to them. I request the Hon'ble Chief Minister to examine this proposal. This loan can be given only to those who have suffered and lost their belongings and business.

Secondly in Hon'ble Sajjad's Constituency Balakpur Nala is closed. We are requesting time and again and the Hon'ble Sri Tamineni Sitaram has also requested the military authorities to open the outlet. The outlet has not been opened. In Rasoolpura area also so far no cleaning has taken place. No drinking water tanks are going there. Diseases are spread. In Annanagar and Chandrababu Nagar also some houses are damaged.Money has not been given by the Collector, Hyderabad. RR District Collector has not given money in Darga Mir Mohd. area, Hasannagar area for the houses which are damaged in the rainfall.This is important thing. Let the Hon'ble CM answer in his reply.

శ్రీ ఎన్.ఆంజనేయులు (ఎల్లారెడ్డి) : అధ్యక్షా, ముందుగా ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదల వల్ల ఎల్లారెడ్డి నియోజక వర్గంలో సింగూరు వాటర్ 50,000 క్యూసెక్కులకు మించి ఒదిలిపెట్టడం చేత, అలాగే అక్కడ కురిసిన భారీ వర్షాల మూలంగా మంజీరా నదికి వరదలు వచ్చి నాగిరెడ్డిపాడు మండలంలోని 13 గ్రామాలలో సుమారు 5,000 ఎకరాల పంట భూమి మునిగిపోయింది. 4 రోజులుగా అక్కడ రోడ్లు పూర్తిగా బ్లాక్ అయిపోయాయి. నిజాంసాగర్‌కు వచ్చిన వరద వల్ల, అక్కడ టోటల్ లెవెల్ 1405 వున్నా, వారు 1401, 1402 మెయిన్‌టెయిన్ చేసినా, నాగిరెడ్డిపాడు మండలంలోని జీనూరు, వాడి, తాడూరు, వెంకంపల్లి, జలాల్‌పూర్ మొదలైన గ్రామాల వద్ద నీటిమట్టం 1410కు వచ్చి అక్కడ పంటలన్నీ ములిగిపోవడం జరిగింది. నేను గతంలో కూడా చెప్పడం జరిగింది. స్థానిక మంత్రులకు కూడా తెలపడం జరిగింది. ఇది ఈవాళ మాత్రమే జరిగింది కాదు. నేను ఎం .ఎల్.ఎ.గా ఎన్నికైనప్పటినుంచి, గత 11 సంవత్సరాలలో, 5, 6 సార్లు జరిగింది.

ప్రత్యేకంగా, అక్కడ వరదలు లేకపోయినా, సింగూరు నుంచి నిజాంసాగర్‌కు పంటల కోసం నీటిని ఒదిలిపెట్టాలని కోరుతున్నారు. అక్కడ సింగూరు నుంచి ఎక్కువ శాతంలో నీటిని ఒదిలిపెట్టడం చేత 50,000 క్యూసెక్కులకు మించి నీటిని ఒదిలిపెట్టడం చేత గ్రామాలలో సుమారు 5,000 ఎకరాల పంట భూమి ప్రతి సంవత్సరం, గత 5, 6 సంవత్సరాలుగా పోవడం జరుగుతోంది. అక్కడ రైతుల ఆందోళన ఎట్లా వుందంటే మాకు ఈ పంట భూములు వద్దు, వీటిని ప్రభుత్వం సరెండర్ చేసుకుని నష్టపరిహారం ఇస్తే బాగుంటుందనే అభిప్రాయానికి వచ్చారు. ఈ మంజీరా నది వరదల ముంపుకు గురి కాకుండా ప్రత్యేక నిపుణుల చేత సర్వే చేయించి, ముంపు నివారణ కార్యక్రమాలను చేపట్టాలని తమరి ద్వారా మనివి చేస్తున్నాను.

అలాగే, ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల, వరదల వల్ల ఆ ప్రాంతంలోని రోడ్లు కూడా డామేజ్ అవడం జరిగింది పెద్ద పెద్ద హైవేస్ -- 40,000 టన్నుల బరువును మోసే వాహనాలు వెళ్లే కె.కె.వై., హెచ్.ఎం .టి. రోడ్లు కూడా పూర్తిగా అస్తవ్యస్తంగా తయారయ్యాయి. ప్రత్యేకంగా ఆ రోడ్ల కోసం నిధులను మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. మంజీరా నదియొక్క ప్రవాహం అక్కడ నాగిరెడ్డిపాడు ముంపు ప్రాంతాలకు చేరుతోంది కనుక, మంజీరా నీరు అక్కడకు రాకుండా తగిన నివారణ చర్యలు, శాశ్వత నివారణ పథకాలు చేపట్టాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి.రామ సుబ్బారెడ్డి (జమ్మలమడుగు) : అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇప్పుడు సంభవించిన వరదలలో కడప జిల్లా జమ్మలమడుగు నియోజక వర్గంలోని పెద్ద

మడియం మండలంలో చాలా పర్యాయాలు వరద నీటివల్ల నష్టం జరుగుతోంది. కుందు నది నుంచి నంద్యాలకు కూడా వరద నీరు వస్తోంది. వరదలు రావడంవల్ల అక్కడ ప్రజలు చాలా బాధ పడుతున్నారు. అక్కడ నుంచి వచ్చే నీరు పెద్ద మడియం మండలం, చిన్న మడియం, గడిసలూరు, పాలూరు, బలపనగూడూరు, ఉప్పలూరు, నెమలిదిన్నె గ్రామాల మీదుగా పోవలసివస్తుంది. కుందు నది నీరే కాకుండా తీగలేరు వాటర్ కూడా రావడంతో, ఈ రెండూ కలవడంవల్ల ఆ మండలం ముంపుకు గురవుతోంది. ఇది 1994లోనూ, 1996లోనూ కూడా రావడం జరిగింది.

ప్రతిసారీ వరదలు రావడంవల్ల అక్కడ ప్రజలు ఇళ్లలో వుండలేని పరిస్థితులున్నాయి. అక్కడ ఇళ్లల్లో 5 అడుగులు, 6 అడుగుల మేరకు నీరు రావడం, అక్కడ రైతులు వేసుకున్న పంటలు కొట్టుకుపోవడం, ఇసుక మేటలు వేయడం, భూములు కోతకు గురి కావడం, ఎన్నో పర్యాయాలుగా జరుగుతోంది. అక్కడ మొన్న వచ్చిన వరదలను చూడడానికి ముఖ్యమంత్రిగారు మేజర్ ఇరిగేషన్ మంత్రిగారిని పంపించడం జరిగింది. వారికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మంత్రిగారు ఆ గ్రామాలను పర్యటించినపుడు, నీటిలో నడచి పోలేకపోతే, తెప్పలలో వెళ్లి గ్రామాలను సందర్శించడం జరిగింది. అక్కడ ప్రజలు ఎంతో బాధతో తమకు జరిగిన కష్టనష్టాలను వివరించారు. 20 ఏళ్లకో, 30 ఏళ్లకో ఒకసారి వస్తే ప్రజలు భరిస్తారేమో కాని, ప్రతిసారీ ఆ గ్రామాలు దెబ్బతింటున్నాయి. 1994లోనూ, 1996 లోనూ కూడా వరదలు రావడం, అప్పుడు జయరాం గారు మంత్రిగా వుండి అక్కడ పర్యటించడం జరిగింది. ఇప్పుడు కూడా వరదలు రావడం జరిగింది. ఇప్పుడు వచ్చిన వరదలైతే ఎన్నడూ రాని విధంగా వచ్చాయి. గత 60, 70 సంవత్సరాల క్రితం ఎప్పుడో వచ్చాయని అక్కడ వుండే వారు చెబుతున్నారు. కుందు నది బ్రిడ్జి మీద 15 అడుగుల మేరకు నీరు పారడం జరిగింది. కె.సి.కెనాల్‌ను ప్రస్తుతం ఉపయోగించుకోకుండా ఆ వాటర్‌ను డైవర్ట్ చేసి, కుందు నది ద్వారా ఉపయోగిస్తున్నారు. ఆ కెనాల్‌ను ఉపయోగించడం లేదు కాని ఆ కట్ట ఎత్తు 18 అడుగులు వుంటుంది. ఆ కట్ట ఎక్కి నీరు ప్రవహించడం వల్ల ఉప్పులేరు అనే గ్రామంలో నీరు ప్రవహించి పంటలు నష్టపోవడం జరిగింది.

నేను ముఖ్యమంత్రి గారికి మనవి చేసేదేమిటంటే, ఆ గ్రామాలకు శాశ్వతంగా ఒక పరిష్కారం కావాలి. ప్రతిసారీ చాలా భారీగా నష్టపోవడం జరుగుతోంది. అక్కడ కె.సి. కెనాల్ వాటర్ డైవర్ట్ చేయడానికి రాజోలి ఆనకట్ట కట్టారు. ఆ కట్ట వుండడంవల్ల ఆ గ్రామాలు ముంపుకు గురి కావడం, 3 రోజులు, 4 రోజులు నీరు నిలబడడం జరుగుతోంది. కుందు నది వరద చాలా ఉధృతంగా వుంటుంది. తెప్పలలో కూడా పోలేని పరిస్థితి వుంది. మొన్న మంత్రిగారు వచ్చినపుడు కూడా 3 గ్రామాలకు పోలేకపోయాము. సహాయం అందించడానికి అక్కడ మోటారు బోట్లు కూడా లేవు. ముఖ్యమంత్రిగారు కలెక్టర్ గారిని కోరినప్పుడు సోమశిల నుంచి తెప్పించుకోవడం, మిలిటరీ వారిని పంపించడం జరిగింది. కాని వారు అక్కడకు చేరేసరికి ఆలస్యం అవడం జరిగింది. రాజోలి ఆనకట్ట ప్రజలందరూ ప్రతిసారీ కోరుతున్నారు. ఆ కట్ట వుండడంవల్ల ముంపుకు గురి కావడం జరుగుతోంది. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తోంది. రైతులకు ఇసుక మేటలు తొలగించడానికి డబ్బులు ఇచ్చింది, భూమి కోతకు గురైన వారికి డబ్బులు ఇచ్చారు. పంట నష్టానికి డబ్బులు ఇచ్చారు.

భూమి కోతకు గురైన వారికి రు.1000/- ఉచితంగా ఇచ్చినప్పటికీ లోన్స్ కూడా ఇచ్చారు. మేటలు తొలగించడానికి లోన్స్ ఇచ్చారు. గత సంవత్సరంలో కరువు కాటకాల వల్ల పంట నష్టపోవడం జరిగింది. ఇన్సూరెన్స్ కూడా రావడం జరిగింది. ప్రభుత్వం పంట నష్టానికి చెల్లించే పంట నష్టపరిహారం చెల్లించాలని ఆదేశిస్తే, అధికారులు అంచనాలు తయారు చేసారు. కాని క్రాప్ లోన్స్ ఎవరైతే తీసుకున్నారో వారికి పరిహారం ఇవ్వలేదు. అధికారులు వేరుశనగ, ప్రత్తి పంటలకు అంచనాలను వేసారు కాని ఇన్సూరెన్స్ కంపెనీ వారి లెక్కలకు, అధికారులు ఇచ్చిన అంచనాలకు తేడా చాలా వుందని క్రాప్ ఇన్సూరెన్స్ స్టాప్ చేయడం జరిగింది.

కొన్ని వేల ఎకరాలకు పంట నష్టపరిహారం రావలసింది ఆగిపోయింది. మా కడప జిల్లాలో పంట నష్ట పరిహారం ఇన్‌సూరెన్స్ కంపెనీ నుంచి రావలసింది రాక చాలా ఇబ్బంది పడుతున్నారు. అందుచేత నష్టపోయిన వారికి నష్టపరిహారం క్రాప్ ఇన్‌సూరెన్స్ కంపెనీ నుంచి ఇప్పించవలసిందిగా కోరుకుంటున్నాను. కె.సి.కెనాల్ అంటే, రాజోలి ఆనకట్ట ఏదైతే వుందో, దానివల్ల గ్రామాలు ముంపుకు గురవుతున్నాయి. అందుచేత ప్రత్యేకంగా ఒక కమిటీని పంపించి పరిస్థితులను అధ్యయనం చేసి రిపోర్టు తెప్పించుకుని చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వరదలు వచ్చిన ప్రతిసారి హైదరాబాదు నుంచి, సోమశిల నుంచి బోట్స్ తీసుకురావడం కష్టమవుతోంది. ఎందుకంటె, అక్కడ గండికోట, మైలవరం రెండు రిజర్వాయర్లు వున్నాయి. ముఖ్యమంత్రిగారు ఆ రెండూ కూడా టూరిస్ట్ రిసార్ట్స్‌గా డవలప్ చేస్తామని చెప్పడం జరిగింది. అందుచేత అక్కడ మోటారు బోట్లు ఏర్పాటు చేస్తే వరద సహాయక చర్యలకు కూడా ఉపయోగంగా వుంటుంది.

**మ. 12.10**

జమ్మల మడుగులోనే కాదు, కడప జిల్లాలోని రాజుపాలెం మండలం తదితర మండలాలలో కూడా ఇచ్చిన డబ్బు సరిపోదు. ముఖ్యమంత్రి గారు వెంటనే చర్యలు గైకొని అక్కడ ఉన్న ప్రజానీకాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్రకుమార్ (పొన్నూరు):- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మా జిల్లాకి రూ. 10 కోట్లు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మా జిల్లాలో వరదల వల్ల మెట్ట, మాగాణి ప్రాంత రైతాంగం నష్టపోయింది. నేడు రైతులు తిరిగి పంటలు వేసుకొనేందుకు వీలుగా, ప్రభుత్వ పరంగా వారికి విత్తనాలపై సబ్సిడీ ఇచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కోరుతున్నాను. అలాగే రైతాంగానికి కావాల్సిన వనరుల గురించి, ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడానికి ప్రభుత్వ పరంగా ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి గార్ని కోరుతున్నాను.

పొన్నూరు, బాపట్ల, ప్రత్తిపాడు నియోజకవర్గాలకు సంబంధించి, నల్లమడ డ్రైనేజీ వ్యవస్థ ఉంది. 1994,1997,1998వ సంవత్సరాలలో వచ్చిన అకాలపు వర్షాల వల్ల ఈ డ్రైనేజీ కి గండి పడి అక్కడ నుంచి వచ్చిన వరదల వల్ల పరిసర నియోజకవర్గాలలోని పంటలు నాశనమౌతున్నాయి. గతంలో ఎక్స్‌పర్ట్స్ కమిటీ ఈ డ్రైనేజీ వ్యవస్థని స్టడీ చేయడం జరిగింది. వారు ఈ డ్రైనేజీని పూర్తిస్థాయిలో ఇంప్రూవ్ చేయాలని రికమండ్ చేయడం కూడా జరిగింది. ఈ విషయమై ముఖ్యమంత్రి గారు స్పందించి వెంటనే నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ :- అధ్యక్షా, మొన్న వచ్చిన వరదల వల్ల చనిపోయిన వారికి ముఖ్యమంత్రి గారు లక్షరూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ప్రధాన మంత్రి గారు రూ.50 వేలు ప్రకటించారు. గతంలో వచ్చిన వరదలప్పుడు ముఖ్యమంత్రి గారు ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా అందింది కానీ, ప్రధాని గారు ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా అందలేదు. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు అనౌన్స్ చేసిన లక్షరూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రధాన మంత్రి గారు అనౌన్స్ చేసిన రూ.50వేలు కలిపి ఒకలక్షా యాభై వేలు ఇస్తారా ? లేక ఇద్దరివీ కలిపి లక్ష రూపాయలు ఇస్తారా ? ముఖ్యమంత్రి గారు క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

కారంపూడిలో కూలిన లాడ్జీ ప్రమాదంలో దాదాపు 20 మంది చనిపోయారని అంటున్నారు. దీని విషయమై సమగ్రమైన రిపోర్ట్ తెప్పించుకొని బాధితులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని కోరుతునాను. ఈ లాడ్జీ ప్రక్కన ఉన్న చిన్న చిన్న వ్యాపారస్థులు దెబ్బ తిన్నారు. ఎం.ఆర్.ఓ. గారు నష్టపరిహారాన్ని ఎన్యుమరేట్ చేసేప్పుడు వీరి విషయం కూడా పరిశీలించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

వినుకొండ రోడ్డులో ఉన్న ఎస్.టి. కాలనీలో ఎక్కువ మంది ట్రైబల్స్ ఉన్నారు. వారు ఈ వరదల వల్ల సర్వస్వం కోల్పోయారు. ముఖ్యమంత్రి గారు ఆ ప్రాంతాన్ని సందర్శించినప్పుడు వినతిపత్రాలను సమర్పిద్దామని వారు వెళితే అధికారులు ఇవ్వనీయకుండా రెఫ్యూజ్ చేశారని వారు అన్నారు. కాబట్టివీరినిఆదుకోవాలని
కోరుతున్నాను.

రైతుల విషయమై సభ్యులు నరేంద్ర గారు చెప్పారు. మెట్ట ప్రాంతములో సకాలంలో వర్షాలు కురిశాయని రైతులు మినుములు, పెసర పంటలు వేసుకొన్నారు. ఆ పంట నోటి వరకు వచ్చిందని రైతులు అనుకొంటున్న సమయంలో మొన్న కురిసిన వర్షాల వల్ల మొత్తం పంట తడిసి పాడైపోయింది. మాగాణీ ప్రాంతములో, గత సంవత్సరం పండించిన ధాన్యానికి రేటు లేదు. ఇప్పటికీ ఎవరూ కొనే పరిస్థితి లేదు. రైతుల ఇళ్లల్లోనే పంట ఉండిపోయింది. ఎక్కడెక్కడి నుండోసొమ్ము తెచ్చుకొని ఈ సంవత్సరం నాట్లు వేసుకొన్నారు. నాట్లు అయిపోయిన తరువాత వరదల వల్ల డ్రైన్స్ పొంగి పంటలు దెబ్బతిన్న పరిస్థితి ఉంది. తిరిగి నాట్లు వేసుకోవాలంటే క్రాప్‌లోన్స్ తీసుకొనే పరిస్థితి వచ్చింది, కాబట్టి, ఆ ప్రాంతములొ ఇచ్చిన రుణాలను రీ షెడ్యూల్ చేసి మళ్లీ నారు వేసుకోడానికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి, సీడ్స్ సప్లయి చేయాలని కోరుతున్నాను.

రైతుల విషయమై సభ్యులు నరేంద్ర గారు చెప్పారు. మెట్ట ప్రాంతములో సకాలంలో వర్షాలు కురిశాయని రైతులు మినుములు, పెసర పంటలు వేసుకొన్నారు. ఆ పంట నోటి వరకు వచ్చిందని రైతులు అనుకొంటున్న సమయంలో మొన్న కురిసిన వర్షాల వల్ల మొత్తం పంట తడిసి పాడైపోయింది. మాగాణీ ప్రాంతములో, గత సంవత్సరం పండించిన ధాన్యానికి రేటు లేదు. ఇప్పటికీ ఎవరూ కొనే పరిస్థితి లేదు. రైతుల ఇళ్లల్లోనే పంట ఉండిపోయింది. ఎక్కడెక్కడి నుండోసొమ్ము తెచ్చుకొని ఈ సంవత్సరం నాట్లు వేసుకొన్నారు. నాట్లు అయిపోయిన తరువాత వరదల వల్ల డ్రైన్స్ పొంగి పంటలు దెబ్బతిన్న పరిస్థితి ఉంది. తిరిగి నాట్లు వేసుకోవాలంటే క్రాప్‌లోన్స్ తీసుకొనే పరిస్థితి వచ్చింది, కాబట్టి, ఆ ప్రాంతములొ ఇచ్చిన రుణాలను రీ షెడ్యూల్ చేసి మళ్లీ నారు వేసుకోడానికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి, సీడ్స్ సప్లయి చేయాలని కోరుతున్నాను.

శ్రీ అల్లు వెంకట సత్యనారాయణ (పాలకొల్లు):- అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలో 1996 లో వరదలు వచ్చాయి. ఇప్పుడు మళ్లీ వరదల వల్ల ఒకలక్షా ఎనభై వేల గ్రామాలు ముంపుకి గురైనాయి. కొల్లేరు, ఎర్ర కాలువ, పొన్నాడ కాలువలలోకి ఎక్కువ నీరు రావడం వల్ల 10 చోట్ల గండ్లు పడి రిపేర్స్ చేయాలంటే 95 లక్షల వరకు ఖర్చౌతుందని అంటున్నారు. రోడ్లు అన్నీ పాడైపోయాయి. ఇవి పంచాయితీరాజ్ శాఖ నుండి ఆర్ అండ్ బి కి వచ్చిన రోడ్లు. గత మూడు సంవత్సరాల నుండి ఇటు పంచాయితీ రాజ్ శాఖ కానీ, అటు ఆర్ అండ్ బి కానీ గ్రాంట్లు ఇవ్వకపోవడం వల్ల రోడ్లు పాడైపోయిన విషయం ముఖ్యమంత్రి గార్కి తెలియజేస్తున్నాను. 1996లొ వచ్చిన వరదల వల్ల పాలకొల్లు మునిసిపాలిటీ పాఠశాల భవనాలు దెబ్బతిన్నాయి. రిపేర్స్‌కి డబ్బులు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదు. ఇప్పుడు వచ్చిన వర్షాల వల్ల అవి ఇంకా పాడైపోయాయి. పంచాయితీ పాఠశాల భవనాలను రిపేర్స్ చేశాము. కానీ, మునిసిపాలిటీ పాఠశాల భవనాలు ఇంతవరకు రిపేర్స్‌కి నోచుకోలేదు. అక్కడ ఉన్న మెటర్నిటీ సెంటర్ 50 సంవత్సరాల క్రితంది 1996 లో కూలిపోయింది. మునిసిపాలిటీ వద్ద డబ్బులు లేకపోవడం వల్ల ఇంతవరకు దానిని తిరిగి నిర్మించలేక పోయిన పరిస్థితి ఉంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే డబ్బు విడుదల చేయాలని కోరుతున్నాను. నిన్న ముఖ్యమంత్రి గారు కొల్లేరు, తాడేపల్లి గూడెం కి రావడం జరిగింది. వారు జిల్లాకి గాను రూ.8 కోట్లు ఇస్తామని అన్నారు. అది చాలా తక్కువ. ప్రతిసారీ పశ్చిమ గోదావరి జిల్లా నష్టపోతోంది. దీనిని దృష్టిలో పెట్టుకొని సుమారు 20 కోట్ల రూపాయలు ఇచ్చినట్లయితే, కొంత వరకు రిపేర్స్ చేయడానికి అవకాశం ఉంటుంది. ముఖ్యమంత్రి గారు తప్పక గ్రాంట్స్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి కె. సురేఖ (శ్యాంపేట):- అధక్షా, నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినం దుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నిన్న నేను ఈ సభకి హాజరు కాకుం డా మా నియోజకవర్గం లోని వరద తాకిడికి గురైన గ్రామాలను

సందర్శించడం జరిగింది. అక్కడ మూడు, నాలుగు వందల కుటుంబాల ఇళ్లు కూలి పోయాయి. ప్రజలకు తినడానికి తిండి లేదు, కట్టుకోడానికి బట్ట లేదు. ప్రజలు కమ్యూనిటీ హాల్స్ లోనూ, గ్రామ పంచాయితీ ల్లోనూ, పాఠశాల భవనాల్లోనూ చాలా ఘోరమైన పరిస్థితుల్లో ఉండడం జరుగుతోంది. అక్కడ కూలి పోయిన ఇళ్లన్నీ పూరి గుడిసెలు, మట్టితో కట్టినవి ఉన్నాయి. మేము ఎం.ఆర్.ఓ. గారితో మాట్లాడాము. వారు రిపోర్ట్స్ తయారు చేసేప్పుడు రూల్స్ ప్రకారంగా ఫుల్లీ డ్యామేజ్డ్ అనీ, కొన్ని పార్షియల్లీ డ్యామేజ్డ్ అని రిపోర్టులు తయారు చేశారని చెప్పడం జరిగింది. నేను ముఖ్యమంత్రి గార్కి తెలియజేసేదేమంటే, మట్టి ఇళ్లు రేపు ఏమాత్రం వర్షం వచ్చినా పూర్తిగా కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయి. ఇప్పుడు పార్షియల్ డ్యామేజ్డ్ అని ఏవైతే లిస్ట్ తయారు చేశారో వాటి విషయంలో ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి ఫుల్లీ డ్యామేజ్డ్ గా లిస్ట్ తయరుచేయడానికి అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చస్తున్నాను.

**మ.12.20**

ఎలాగూ కూలిపోయే ఇళ్లే కనుక ,'' పార్శ్యల్లీ డ్యామేజ్డ్ ''అయిన వాటిని కూడా,'' ఫుల్లీ డ్యామేజ్డ్ '' గా గుర్తించవలసిందిగా, ముఖ్యమంత్రిగారు అధికారులను ఆదేశించినట్లయితే బాగుంటుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను. అలాగే ఐ.ఏ.వై. స్కీము క్రింద అందరికీ ఇళ్లను మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను. సగం దెబ్బతిన్న ఇళ్లకు రూ. 500 లను, పూర్తిగా దెబ్బతిన్నట్లయితే రూ. 1000 చొప్పున నష్టపరిహారం యివ్వాలని ముఖ్యమంత్రి గారు అనౌన్స్ చేశారు. అయితే ఈ నష్టపరిహార సహాయక చర్యలు ఏవీ నా నియోజక వర్గంలోని బాధితులకు అందలేదని, తమ ద్వారా తెలియజేస్తున్నాను. వరద వచ్చి ఇప్పటికి వారం పది రోజులు గడచినప్పటికీ నా నియోజక వర్గంలోని బాధితులు ఇంకా స్కూల్సులోని గ్రామ పంచాయతీ భవనాలలోనే నివసిస్తూ వారిని, వీరినీ అడిగి తెచ్చుకుని వండుకుని తింటున్నారు. ప్రభుత్వం తరపున వారికి ఎటువంటి సహాయసహకారాలు అందలేదని, తెలియజేస్తున్నాను. బాధితులు వరదలలో తాము సంపాదించుకున్న కూడు, గుడ్డ పూర్తిగా కోల్పోయారు, కనుక, రూ.500, వెయ్యి రూపాయల చొప్పున కాకుండా వారు దరఖాస్తుల్లో పేర్కొన్న విధంగా నష్టాలను ఎంక్వయిరీ చేసి, ఎస్టిమేట్ వేసి, తగు విధంగా వారికి సహాయాన్ని అందించాలని, ముఖ్యమంత్రి గారిని ఆ విధంగా అక్కడి అధికారులను ఆదేశించాలని, తమ ద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. రామారావు(చీరాల) :- అధ్యక్షా, ప్రకాశం జిల్లాకు రూ.8 కోట్లు శాంక్షను చేసినందుకు, ముందుగా గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మా ప్రాంతంలో ప్రతి రెండు మూడు సంవత్సరాల కొకసారి మేజర్ డ్రెయిన్ అయిన నల్లమడ బ్రీచ్ అయి, ప్రకాశం జిల్లాలోని చీరాల, పర్చూరు నియోజకవర్గాలలో పంటలు, గుంటూరు జిల్లాలోని బాపట్ల నియోజకవర్గంలోని పంటలు నాశనమవుతూ వుంటాయి. అదే నియోజకవర్గాలలో రోడ్లు మొత్తం దెబ్బ తింటాయి. అలాగే ఓవర్‌ఫ్లోస్ ద్వారా చీరాల పట్టణంలోని దాదాపు 10 నుంచి 15 వార్డుల వరకు, ప్రతి రెండు మూడు సంవత్సరాలకూ మునిగిపోతాయి. అందువల్ల ఆ పట్టణాన్ని వరదల నుంచి రక్షించుకునేందుకు మేము రూ.30 లక్షల ఖర్చుతో ఒక బండ్ బాటను వేసుకున్నాము. మట్టి రోడ్డును వేసి, ఒక డ్యాములాగా చేసి దాని ద్వారా వరదలను నివారించుకుంటున్నాము. ఈ సంవత్సరం వచ్చిన వరదలకు ఆ బండ్ బాట బ్రీచ్ అయి, నీరు మొత్తం పట్టణంలోకి చేరే పరిస్థితి వచ్చింది. ఈ విషయమై గతంలో కూడా ముఖ్యమంత్రి గారికి విన్నవించుకోవడం జరిగింది. దానికి రెండు వైపులా రివిట్‌మెంటు చేసి, చీరాల పట్టణాన్ని వరద ముంపు నుంచి తప్పించవలసిందిగా కోరుతున్నాను. అలాగే నల్లమడ డ్రెయిన్ కొమ్మమూరు కెనాల్ నుంచి సింగిల్ డ్రెయిన్‌గా బయటకు వస్తుంది. దానిని రైట్ మరియు లెఫ్ట్ భాగాలుగా విడదీసి, బాపట్ల అవతల నుంచి నాగరాజు కాలువ గానూ, ఇవతల నుంచి వేరే కొత్త డ్రెయిన్‌ను నిర్మించడం ద్వారా సముద్రంలో కలిసేలా చేయాలని కోరుతున్నాను. అప్పుడు గాని ఈ నల్లమడ డ్రెయిన్ నుంచి మా పర్చూరు, చీరాల నియోజకవర్గాలకు, ప్రకాశం జిల్లాకు వరద ముంపు నుండి విముక్తి ఉండదని తెలియజేస్తున్నాను. 1997లో పడిన భారీ వర్షాలకు వరదలు వచ్చినపుడు ఇక్కడ ఒక ఎక్స్‌పర్టు కమిటీని ప్రభుత్వం నియమించింది. ఆ కమిటీ ఈ డ్రెయిన్సు వ్యవస్థను గుంటూరు, ప్రకాశం జిల్లాలతో బేరీజు వేసుకుని రిపోర్టు ఇవ్వడం జరిగింది.

ఆ కమిటీ నివేదికను పరిశీలించి మాకు తగు న్యాయం చేయవలసిందిగా కోరుతూ, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెల్పుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సుద్దాల దేవయ్య (నేరెళ్ల):- అధ్యక్షా, కరీంనగరు జిల్లాలో విస్తారంగా వర్షాలు పడ్డాయి. మహారాష్ట్రలో కురిసిన భారీ వర్షాల మూలంగా గోదావరీ పరీవాహక ప్రదేశాలు ముంపుకు గురయ్యాయి. హెలికాప్టర్ల ద్వారా ఆ ప్రాంత ప్రజలను బయటకు తీసుకువచ్చారు. సహాయ శిబిరాలను ఏర్పాటు చేసి వారిని ఆదుకోవడం జరిగింది. అందుకు గాను, ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మా కరీంనగరు జిల్లాలో వేలాది కుంటలు, చెరువులు కట్టలు తెగిపోయాయి. రోడ్లు, వంతెనలు కూడా తెగిపోయాయి. అందువల్ల మా జిల్లాలో సుమారు రూ.40 కోట్ల నష్టం ఏర్పడింది. ఈ ప్రభుత్వం రూ.4 కోట్లు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. మిగతా సహాయ కార్యక్రమాలను సత్వరం చేపట్టవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. పార్థసారథిరెడ్డి (పాణ్యం):- అధ్యక్షా, కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గంలో మొన్న వచ్చిన వరదలలో దాదాపు పాణ్యం మండలంలోని పంట పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పాణ్యం మండలంలోని మద్దూరు, తొగర్చేడు, అణుకూరు, దగ్గుటూరు, అహల్యాపురం అలాగే బనగానపల్లి మండలంలోని టంగుటూరు, ఖైసా, అప్పలాపురం గ్రామాలలో వరద తాకిడి ద్వారా పంటలు పూర్తిగా నాశనమయ్యాయి. 400 ఇళ్లు పాక్షికం గానూ, 200 ఇళ్లు పూర్తిగానూ దెబ్బతిన్నాయి. అలాగే పాణ్యం మండలంలోని గోరుకల్లు గ్రామవాసులు బోయ సోమన్న అనే వ్యక్తి వరద తాకిడికి మృతి చెందాడు. నేను తమద్వారా కోరేదేమంటే, వరదలలో మృతి చెందిన వ్యక్తుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం '' ఆపద్బంధు'' స్కీము క్రింద నష్టపరిహారం చెల్లించడంలో జాప్యం జరుగుతోందనే అపోహ అందరిలో ఉంది. కనుక ఈ విషయంలో ప్రభుత్వం దృష్టి సారించి, మృతుల కుటుంబాల వారికి తొందరలో నష్టపరిహారాన్ని ఇచ్చి, ఆదుకోవలసిందిగా ముఖ్యమంత్రి గారిని తమ ద్వారా కోరుతున్నాను. వరదలు వచ్చినపుడు మా నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి గారు ముందుగా పర్యటించి బాధితులను పరామర్శించి, రూ.9 కోట్ల నిధులను ప్రకటించారు. అలాగే మా జిల్లాకు చెందిన మంత్రులు కె.ఇ. ప్రభాకర్ గారు, బి.వి. మోహన్‌రెడ్డి గారు కూడా పర్యటించి, బాధితుల కష్టసుఖాలను తెలుసుకుని, ఆదుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీమతి బి. శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ):- అధ్యక్షా, వరదలలో పూర్తిగా నష్టపోయిన మా కర్నూలు జిల్లాకు ముఖ్యమంత్రి గారు రూ. 9 కోట్లు నష్టపరిహారం ఇస్తున్నట్లు ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. కర్నూలు జిల్లాలో ఎక్కువగా నష్టపోయింది నంద్యాల ప్రాంతమే. ఇక్కడ ఇరిగేషను ఎక్కువ ఉంటుంది. అది కె.సి. కెనాల్ క్రింద ఉంటుంది. దాదాపు 70 వేల ఎకరాలలో వరి నారు పెట్టవలసి ఉన్నప్పటికీ, గండ్లు పడటం మూలంగా రైతులు నాట్లు వేయలేకపోతున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు అధికారులకు కొన్ని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వాటిని యుద్ధ ప్రాతిపదిక మీద తీసుకుని, త్వరగా చేయించాలని, లేకపోతే రైతులు పూర్తిగా నష్టపోతారని, వారం పది రోజులలోగా ఈ పనులు చేపట్టకపోతే, రైతులు తీవ్రంగా నష్టపోతారని, కనుక వెంటనే నాట్లు వేసుకునేలా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. వరదలలో కొట్టుకుపోయిన పశువులు, 'షీప్' కు ఎలాంటి రిలీఫ్ ఇవ్వము అని చెప్పారు. కాని చాలామంది బ్యాంకులలో ఋణాలు తీసుకోవడం ద్వారా ఈ పశువులను పెంచుకుంటున్నారు. కనుక అటువంటి వారికి నష్టపరిహారం చెల్లించే ఏర్పాట్లు చేయాలని కోరుతూ, ఈ విషయాలను మీడియా ద్వారా ప్రజలందరికీ తెలియజేసినట్లయితే ఈ విధానంలో ఎటువంటి అవకతవకలు జరగడానికి అవకాశం ఉండదని, ఇలాంటి అవగాహనను ప్రజలలో కల్పించాలని కోరుతున్నాను. రైతులకు ఇచ్చే నష్టపరిహారం వారికి ఎంత మాత్రం సరిపోదని, కాబట్టి శాశ్వత పరిష్కారం క్రింద మహబూబునగరు, ప్రకాశం జిల్లాలలో పంటల బీమా పథకం ద్వారా రైతులకు ఇస్తున్న విధంగా వీరికి కూడా ప్రీమియం చెల్లించాలని కోరుతూ నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ టి. శ్రీనివాసయాదవ్(సికింద్రాబాద్) ః- అధ్యక్షా, మొన్న రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన వరదలలో హైదరాబాదు జంటనగరాలు కూడా బాగా దెబ్బ తిన్నాయి. జంటనగరాలలో ముఖ్యమైన ప్రాంతాలలోనే కాకుండా పేద ప్రజానీకం ఉంటున్న ప్రాంతాలలో కూడా బాగా నష్టం కలగడం మనం చూశాము.

మ.12.30

హైద్రాబాదు జంటనగరాలలో లోతట్టు ప్రాంతాలైనట్టి టోలిచౌక్,రసూల్‌పుర, బేగంపేట, నాగమయ్యకుంటలలో చాలావరకు వర్షాభావంవల్ల అక్కడ నివశించే కుటుంబాలకు ఇబ్బందికరమైన పరిస్థితులు సంభవించడమేకాకుండా వారియొక్క జీవనం కూడా ఏవిధంగా సాగించాలనే ఆలోచనతో చాలావరకు ఇబ్బంది పాలైనటువంటి విషయాన్ని సభ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైనటువంటి చొరవ తీసుకొని హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీసులో మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి కొంతమంది మంత్రులను వివిధ నియోజక వర్గాలకు పంపించడం జరిగింది. మాయొక్క సికింద్రాబాదు నియోజక వర్గానికి సివిల్ సప్లయి మంత్రి ఎన్.జనార్ధనరెడ్డిగారిని పంపించడం జరిగింది. భవానీనగర్, మహ్మద్‌గుడా, షాబాద్‌గుడా, లాలాపేట,అశోకనగర్, పార్సీగుట్ట, ఎన్.ఆర్.ఎన్.నగర్, అంబానగర్, మెట్టుగుడా, ఆలుగడ్డభావి, అన్నానగర్ ప్రాంతాలలో చాలా వరకు తీవ్రనష్టం జరిగిన విషయాన్ని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. నాలాల మీద చేసుకొన్నటువంటి కబ్జాలు, ఇల్లీగల్ కనస్ట్రక్షన్సు వెంటనే తీసివేసి భవిష్యత్తులో నష్టం లేకుండా చేయడానికి చర్యలు తీసుకొంటానని ముఖ్యమంత్రిగారు చెప్పినందుకు వారికి అభినందనలు తెలియచేస్తున్నాను. ప్రకృతి వలన జరిగిన సంఘటన అయినప్పటికి అధికారులు ఫ్యూచర్ ప్లానింగ్‌తో ముందుకు వెళ్లినట్లయితే ఈ సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా ఉంటాయని ఈ సంధర్భంగా తెలియచేస్తున్నాను. హైద్రాబాదు జంటనగరాలలో ఉన్నటువంటి శాసనసభ్యులందరం కూడా ముఖ్యమంత్రిగారికి సహాయసహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంటామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. నా నియోజకవర్గంలో ముగ్గురు మరణిస్తే ప్రభుత్వం వారు లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించడమే కాకుండా వారికి వెంటనే అందచేసినందుకు నేను ముఖ్యమంత్రిగారికి అభినందనలు తెలియచేస్తున్నాను. హెల్తు క్యాంపు, రిలీఫ్ క్యాంపు వెంటనే ఏర్పాటు చేయడమే కాకుండా వీలైనంత తొందరలోనే ప్రభుత్వం అన్నీ విధాల బాధితులను ఆదుకొన్నందుకు ముఖ్యమంత్రిగారికి అభినందనలు తెలియచేస్తున్నాను. కొన్ని పర్టిక్యులర్ షాపులో అధికారుల నిర్లక్ష్యంవల్లనో, కమ్యునికేషన్ గ్యాప్‌వల్లనో 3 రోజుల నుంచి బియ్యం అందడం లేదు ఈ ప్రభావం మన మీదకు వచ్చే అవకాశం వుంది కాబట్టి ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.హైద్రాబాదు జంటనగరాలలో జరిగినటువంటి ఈ సంఘటన విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించినందుకు అభినందనలు తెలుపుతూ ముగిస్తున్నాను.

శ్రీ వి. వెంకటేశ్వరరావు(కాకినాడ):అధ్యక్షా, మొన్న వచ్చినటువంటి తుఫాను వరదలవల్ల మా ఖమ్మం జిల్లాలో చాలా నష్టం జరిగింది. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఖమ్మం జిల్లాకు 10 కోట్ల రూపాయలు ఇస్తామని ప్రకటించారు. మా జిల్లా గిరిజన ప్రాంతం,భద్రాచలం తప్పితే మొత్తం గిరిజన గ్రామాలకు చాలా నష్టం జరిగింది. రోడ్లు తెగిపోయాయి, ఒక్క కరెంటు స్థంభం లేదు, చెరువులకు గండ్లు పడ్డాయి , విపరీతంగా నష్టం జరిగింది. ముఖ్యమంత్రిగారు ప్రకటించిన 10 కోట్ల రూపాయలు సరిపోదు, భద్రాచలం పర్యటించి , నష్టం ఎంత జరిగిందో ఆలోచనచేసి తప్పకుండా సహాయం అందించవలసిందిగా ప్రత్యేకించి ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. కొత్తగూడెం నియోజక వర్గంలో 4 మండలాలు ఉన్నాయి . అవి పెనుబల్లి,చంద్రుగొండ, కొత్తగూడెం, పా ల్వంచ ఈ మొత్తం గిరిజన మండలాలే. జులై నెలలో చంద్రుగొండ మండలంలో వర్షాలు పడి విపరీతంగా నష్టం జరిగింది. చెరువులు తెగిపోయాయి, పంట నష్టం జరిగింది, రోడ్లు తెగిపోయాయి.. చెరువులు తెగిపోయాయని నేను జిల్లా కలెక్టరుకు చెబితే జె ఆర్‌పై క్రింద పంచాయితీ ఫండ్సు వాడమని చెప్పారు. పంచాయితీ ఫండ్సు 20, 30 వేల రూపాయలు ఉంటాయి . ఒక్కొక చెరువు రిపేరు చేయడానికి లక్ష, రెండు లక్షలు, మూడు లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుంది . జెఆర్‌పై ఫండ్సు వాడమని కలెక్టరుగారు చెబితే ఎలా అవుతుంది? కొత్తగూడెం నియోజకవర్గంలో ఉన్న చెరువులు,రోడ్ల మరమత్తులను యుద్ధ ప్రాతపదిక మీద ఈ కార్యక్రమం చేయమని జిల్లా కలెక్టరుకు, ఇన్‌చార్జ్ మంత్రికి చెప్పమని

ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ప్రత్యేకంగా కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలటీలకు నిధులు ఇచ్చి మాయొక్క నియోజకవర్గాన్ని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం .వెంకటరమణారావు(కూచినపూడి): అధ్యక్షా, మా కూచినపూడి నియోజకవర్గం మొత్తం కూడా సముద్ర తీర ప్రాంతంలో ఉండడంవల్ల వాయుగుండం ఏర్పడినప్పుడు,తుఫానులవల్ల రెండు రకాలుగా నష్టపోతుంది. లేదా విపరీతమైనటువంటి వర్షాలు కురిసినప్పుడు వేమూరు, రేపల్లె, దుగ్గిరాల,తెనాలి ఈ ప్రాంతాల నుంచి వచ్చే మురుగు మొత్తం ఈ నియోజకవర్గంలోకి రావడంవలన ప్రతి సంవత్సరం విపరీతమైన ముప్పు ఏర్పడడం జరుగుతోంది. నా నియోజకవర్గంలో ఎప్పుడు కూడా రైతాంగం తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితులు ఉన్నాయి. ఈ సంవత్సరం అధిక వర్షాలవల్ల నారుమళ్లు రెండు పర్యాయాలు పోసినటువంటి సందర్భాలు ఉన్నాయి. విపరీతమైన వర్షాలవల్ల పైప్రాంతం నుంచి వచ్చే మురుగు వలన 90శాతం వ్యవసాయదారులు నష్టపోయిన పరిస్థితులు ఈ నియోజకవర్గంలో ఉన్నాయి. గతంలో తెనాలి, వేమూరు, దుగ్గిరాల, ఈ ప్రాంతాలకు సంబంధించిన మురుగు నీరు మొత్తాన్ని కూడా లంక గ్రామాల నుంచి కృష్ణానదిలో కలపడానికి ప్రత్యేకంగా డ్రైనేజ్ ఏర్పాటు చేయాలనేటటువంటి ప్రతిపాదనలు ఉన్నట్టు అధికారులు తెలియచేశారు. ఆ ఆలోచన ప్రభుత్వ దృష్టిలో ఉన్నట్లయితే తెనాలి, వేమూరు, దుగ్గిరాల ప్రాంతాల నుంచి వచ్చేటటువంటి మురుగు మొత్తాన్ని ఈ లంక గ్రామాలకు డైవర్టు చేయడంవల్ల మా ప్రాంతంలో కొంత ముంపుకు గురవనటువంటి పరిస్థితులు ఉన్నాయి. రైతాంగం నష్టం యొక్క తీవ్రతను దృష్టిలో ఉంచుకొని సబ్సిడీ పద్ధతి మీద రెండవ పంట వేసుకోడానికి విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రైతులు తీసుకొన్నటువంటి రుణాలను అన్నిటిని రీషెడ్యూలు చేసేదానికి ఆలోచన చేయాలని ఈ సభ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ టి .వెంకటరమణారెడ్డి(మెట్‌పల్లి)ః అధ్యక్షా, రాష్ట్రంలో భారీ వర్షాలు కురియడంవలన ప్రజలకు ఇబ్బంది, నష్టం జరిగినందుకు నా భాదను వ్యక్తపరుస్తున్నాను. ఈ రిపోర్ట్సు తెప్పించుకొనేందుకు ముఖ్యమంత్రిగారు చూపిస్తున్న చొరవ, ఎంతో పట్టుదలతో అధికారుల నుంచి సమాచారం తెప్పించడం నాకు ఎంతో సంతోషమైనది. ఈ సమాచారం తెప్పించేటప్పుడు నేను ముఖ్యమంత్రిగారి చాంబర్‌లో ఉన్నాను.

మ.12.40

ముఖ్యంగా ఈరోజు వరదల మూలంగా ప్రజలకు ఎంతో నష్టం జరిగింది. సోదరీమణి, నా తోటి శాసనసభ్యురాలు ఇంతకుముందు చెప్పినట్లు అధికారులు చూపిస్తున్న ఇళ్ల నష్టానికి సంబంధించిన అంచనాలు సరిగాలేవు. ఇందులో న్యాయంచేయాలని నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. పంటల నష్టం విషయంలో కూడా అధికారుల అంచనాలు సరిగాలేవు. అధికారులు ఈరోజు లెక్కలు చూస్తున్నారు. కాని ఈ వర్షాల మూలంగా రాబోయే రోజుల్లో పంట చేతికి రాదనే విషయం అధికారులకు తెలియదు. ఈ విషయంలో కూడా ముఖ్యమంత్రిగారు సరైన సూచన ఇవ్వాలని కోరుతున్నాను. ఈ నష్టంలో కొంత మొత్తం భరించమని కోరుతూ కేంద్రప్రభుత్వాన్ని కూడా మనం నిధులు అడగటం జరిగింది. బి.జె.పి. జాతీయ అధ్యక్షులు బంగారు లక్ష్మణ్‌గారు, సి.హెచ్. విద్యాసాగర్‌గారు, బండారు దత్తాత్రేయగారు ప్రత్యేకంగా విమానంలో ఏరియల్ సర్వే నిర్వహించారు. నష్టాన్ని అంచనావేసి కేంద్రానికి తెలియపరచటం జరుగుతుంది.

CHAIRMAN: Please conclude.

శ్రీ టి. వెంకట రమణారెడ్డి: ప్రొద్దున నేను బయటకు వచ్చేప్పుడు నా వైఫ్ బయటకు వచ్చి '' ఏమండీ, మీరు మన మేడమ్ స్పీకర్‌ను అల్లరిచేయకండి, 15 రోజులనుండి కాంగ్రెస్‌వారు అల్లరిచేయటంవల్ల వారు ఇబ్బందిపడ్డారు, కాబట్టి మీరు అల్లరిపెట్టకండి, మీరు శాంతముగా మాట్లాడండి'' అని చెప్పటం జరిగింది. కాని మీరు మమ్మల్ని ఇబ్బందిపెడితే ఎట్లా?

మేడమ్‌గారిని ఇబ్బందిపెట్టవద్దని అన్నారుగాని మిమ్మల్ని ఇబ్బందిపెట్టవద్దని అనలేదు. ఇబ్బందిపెట్టి అయినా నేను మొత్తం మాట్లాడుతాను, క్షమించండి.

ఛైర్మన్: రమణారెడ్డిగారు, సి.ఎం.గారి రిప్లై ఉంది.

శ్రీ టి. వెంకట రమణారెడ్డి: నేను ఈమధ్య నిజామాబాద్‌లో మాపార్టీ సూచనమేరకు తిరిగాను.

CHAIRMAN: You are asking for a clarification. You are not allowed to make a speech.

శ్రీ టి. వెంకట రమణారెడ్డి: నాగేందర్‌గారు ఏమి చెప్పారు సర్? వారు మాట్లాడుతూ దెబ్బతగిలితే క్లింటన్‌గారివద్దకు పోతున్నామని అంటున్నారు సర్.

CHAIRMAN: No arguments with me. You please close it.

శ్రీ డి. నాగేందర్: ఒక చిన్న క్లారిఫికేషన్ సర్.

CHAIRMAN: He has not criticised you. Ramana Reddygaru continue or close it.

శ్రీ డి. నాగేందర్: వారి మాటలు రికార్డ్‌లలోకి పోయాయి సర్. He has taken my name Sir.

శ్రీ టి. వెంకట రమణారెడ్డి: నాకు 'అన్న' అవుతాడు, వారు ఏమైనా అనవచ్చు.

శ్రీ డి. నాగేందర్: నేను క్లింటన్‌గారివద్దకు పోదామని అనలేదు. In what way Clinton is connected with this House. నేను కేంద్రప్రభుత్వంవద్దకు పోదామని అన్నాను. ఎందుకంటే ఈ తెలుగుదేశం దయాదాక్షిణ్యాలతో బి.జె.పి. ఉంది కాబట్టి అక్కడకు పోదామని చెప్పాను. ఇంతకుముందు ఇదేరకంగా వరదలు వస్తే రూ.75 కోట్లు ఇచ్చారు. ఇప్పుడు భారీయెత్తున నష్టం జరిగింది. కేంద్రప్రభుత్వం ఇవ్వకపోయినా ముఖ్యమంత్రిగారు రూ. 110 కోట్లు రిలీజ్‌చేశారు. నష్టం మొత్తం పూడ్చాలంటే సుమారు రూ.400 కోట్లు కావాలి.

ఛైర్మన్: మీరు మొత్తం ఇందాకే మాట్లాడారు.

శ్రీ టి. వెంకట రమణా రెడ్డి: దెబ్బతగిలితే అమెరికా వెళ్లి క్లింటన్‌గారిని అడుగుదామని అంటున్నారని చెప్పాను. బి.జె.పి. తరపున నిజామాబాద్‌కు నన్ను పంపించారు. మద్నూర్ మండలం మరియు బిచ్‌కొండ మండలాల్లో మేము తిరిగాము. అక్కడ అధికారులు సరైన అంచనాలు వేయటంలేదు. అక్కడి ప్రజల బాధలు చూడలేక నా సొంత నిధులనుండి 50 కుటుంబాలకు బట్టలు పంచాను. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే ఈరోజు ప్రభుత్వమే కాదు స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకురావాలి. ప్రతి ఒక్కదానికి ప్రభుత్వాలే ఆదుకోవాలనటం తప్పు, స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలి.

ప్రత్యేకించి నేను ముఖ్యమంత్రిగారికి చెబుతున్నాను, మీరు పూర్తి కాలం ముఖ్యమంత్రిగా ఉంటారు, బి.జె.పి. మీకు మద్ధతు తెలుపుతుంది, ఎట్టి పరిస్థితుల్లో మిమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు.

( ప్రతిపక్షం నుండి నవ్వులు )

అధ్యక్షా, కరీంనగర్‌కు రూ. 4 కోట్లు ఇచ్చారు. తక్షణమే మరొక రూ.6 కోట్ల నిధులు మంజూరుచేయాలి. కరువు తరువాత వరదలు వచ్చాయి. మంచి మనసుతో ఆలోచించి విద్యుత్ ఛార్జీలను ఆరు స్లాబ్‌లకు కుదిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. దీనిని ''వినాయకచవితి కానుక''గా వారు డిక్లేర్‌చేయాలని సభాముఖంగా తెలియచేస్తున్నాను. ఈ అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

جناب سجاد صاحب- شہر حیدر آباد میں سب سے زیادہ میرا حلقہ متاثر ہوا ہے- یہاں آج بھی پانی ٹھیرا ہوا ہے- ندیم کالونی،وراثت کالونی حکیم پیٹ وغیرہ میں بارش کا پانی ابھی جمع ہوا ہے- ان کی زندگی ابھی بھی خطرہ میں ہے- میں چیف منسٹر صاحب سے مطالبہ کرتا ہوں کہ میرے حلقہ میں جو بھی کام کرینگے وہ مستقل کام کرنے کی ضرورت ہے-غریب لوگ ان علاقوں میں رہتے ہیں ایسے غریب لوگوں کو کاروبار کرنے کیلئے مائنارٹیز فائنانس کارپوریشن کے ذریعہ 10 ,10 ہزار روپئے دیئے جائیں تاکہ وہ لوگ کاروبار کرکے اپنی زندگی گذار سکیں- مکانات تباہ ہوگئے ہیں- ملکاپورم میں ملٹری والے نالا نکالنے نہیں دے رہے ہیں- چیف منسٹر سٹی ایم ایل ایز کی ایک میٹنگ بلائیں- انچارج چیف منسٹر ئی-سیتارام صاحب بہت مدد کئے میں ان کا شکریہ ادا کرتا ہوں- میرے حلقہ میں بہت تباہ کاریاں ہوئی ہیں- یہاں کے روڈس اور ڈرینج سسٹم ہے وہ بالکل خراب ہوگئے ہیں- ریلیف کا انتظام نہیں کیا گیا- میں حکومت سے مطالبہ کرتا ہوں کہ ان مقامات پر فوری ریلیف دی جائے- کلکٹر حیدر آباد کو بھی اس تعلق سے توجہہ دلایا ہوں ریلیف دینے میں بھی دھندلیاں ہو رہی ہیں اس کی انکوائری کروائی جائے- ورگم چیرو کا نالہ بہت وسیع ہے وہاں پر ہماری ایک مسجد شہید ہوگئی حکومت جو چاہئے کہ دوبارہ تعمیر کریں اور چیف منسٹر صاحب سٹی ایم ایل ایز کی ایک میٹنگ بلائیں- September کے مہینہ میں بہت تباہ کاریاں ہوتی ہیں جس کی وجہہ سے میرا حلقہ دوبارہ تباہ و برباد ہونے کا خدشہ ہے- اسلئے یہاں پر مستقل طور پر کام کرنے کی ضرورت ہے-

శ్రీ పి. బ్రహ్మయ్య(రాజంపేట): అధ్యక్షా, మా జిల్లాలో పెన్నానది, కుందునదులు ఉధృతంగా పొంగి ఎన్నో గ్రామాలు నష్టపడగా ముఖ్యమంత్రిగారు వెంటనే ఆర్థిక సహాయం అందించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. నా నియోజకవర్గంలో ఒక పెక్యూలియర్ ప్రాబ్లం ఉంది కాబట్టి ఒక హెచ్చరికను ప్రభుత్వానికి మీ ద్వారా తెలియచేస్తున్నాను. సోమశిల ప్రాజెక్ట్‌వల్ల నా నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో బ్యాక్‌వాటర్స్ వచ్చి ఇబ్బందులు పడుతున్నాము. మొన్న వరదల్లో 310 కాంటూర్ వరకు సోమశిల ప్రాజెక్ట్ నీరు రావలసి ఉండగా 332 కాంటూర్‌లో ఉండే గ్రామాలలోకి కూడా నీరు వచ్చింది. ఫలితంగా ప్రజలు ఇబ్బందులుపడుతున్నారు. కాంటూర్ లెవెల్స్ సరిగా ఉన్నాయా, లేవా అనేది ముఖ్యమంత్రిగారు చెక్‌చేయించాలి. పైతట్టు ఉన్న గ్రామాల్లోకి కూడా నీరు వచ్చింది కాబట్టి ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

సోమశిలకు 7 నదులద్వారా నీరు వస్తుంది. మొన్న ఒక్క కుందునది నీరు మాత్రమే వచ్చింది. ఒక్క కుందునదిలోని నీరు వస్తేనే బద్వేలు, రాజంపేట ప్రాంతాల్లో పొలాల్లోకి, ఇళ్లల్లోకి నీరు ఇంత ఉధృతంగా వచ్చిందంటే మిగిలిన నదుల్లో నీరు కూడా వచ్చినట్లయితే పరిస్థితి ఏవిధంగా ఉంటుందోనని ప్రజలు భయపడుతున్నారు. చిత్తూరు, అనంతపురం జిల్లాల్లో వర్షాలు తక్కువగా ఉన్నందువల్ల చిత్రావతి, బాహుదా, మాండవి, శరావతి నదులు రాలేదు. సోమశిల ప్రాజెక్ట్ ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో కెపాసిటీ డిజైన్‌లో ఏదో తేడా ఉందని వార్తలు వచ్చిన తరువాత ప్రజలు చాలా భయపడ్డారు. ఎప్పుడో ఒక తత్వవేత్త ''నెల్లూరు నేల చూరం అవుతుంది, బద్వేలు బస్తీ అవుతుంది'' అని చెప్పిన నానుడి ఉంది. ఇది నిజమవుతుందేమోనని ప్రజలు భయపడుతున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని సోమశిల ప్రాజెక్ట్ గేట్లు తెరిపించాలి.

నా కాన్‌స్టిట్యుయెన్సీలో 30 గ్రామాలకు ముఖ్యమంత్రిగారు ఫండ్స్ రిలీజ చేసినప్పటికీ లోకల్‌గా సబ్‌కలెక్టర్‌గారు వాటిని ఇంకా డిస్బర్స్ చేయలేదు. అందువల్ల చాలామంది ఇబ్బందులుపడుతున్నారు. సోమశిల ప్రాజెక్ట్‌పై ఒక కన్నువేసి ఉంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సోమశిల బ్యాక్‌వాటర్‌వల్ల గోగవరం మండలంలోని చెరువు కూడా తెగిపోయింది. వరద రావటంవల్ల కాదు, బ్యాక్‌వాటర్‌వల్ల చెరువులు తెగిపోతున్నాయి. సోమశిల క్రింద సబ్‌మెర్జ్ అయిన గ్రామలకు సంబంధించినవారికి ఇళ్లు మంజూరుచేయాలని కోరుతున్నాను. సోమశిలపై శ్రద్ధ వహించాలి. గోగవరంలో ఒంటిమిట్ట సి.పి.డబ్ల్యు.డి. స్కీమ్ మునిగిపోయింది. 48 గ్రామాలకు మంచినీరు ఇచ్చే ఈ స్కీమ్ పూర్తిగా నీటిలో మునిగిపోయింది. బావులు కన్పించటంలేదు, మోటార్లు కన్పించటంలేదు. ఈ 48 గ్రామాలు ఫ్లోరైడ్ కంటెంట్ ఉన్న గ్రామాలు కాబట్టి ఆ ఒంటిమీట సి.పి.డబ్ల్యు.డి. స్కీమ్‌ను వెంటనే పునరుద్ధరించాలి. నీటిలో వచ్చిన పాములు, ముళ్లగబ్బలవల్లకూడా కొన్ని పశువులు చనిపోయాయి. వాటినుండి దుర్గధం వచ్చి అతిసార వ్యాధి రావటానికి కూడా అవకాశం ఉంది కాబట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

మ.12.50

శ్రీ పి. బాబూమోహన్(అందోల్): అధ్యక్షా, నా అందోల్ కాన్‌స్టిట్యుయెన్సీలోనే సింగూరు ప్రాజెక్ట్ ఉంది. దాని ద్వారానే హైదరాబాద్, సికింద్రాబాద్‌లకు మంచినీరు అందుతుంది. ప్రతి సంవత్సరం సింగూరు ప్రాజెక్ట్ నిండినప్పుడల్లా 7, 8 గ్రామాల్లోని పంటలన్నీ మునిగిపోతున్నాయి. ఈసారి కూడా వర్షాలకు సదాశివపేట మండలంలో 37 కుంటలు మునిగిపోయాయి. అలాగే ఏటిగడ్డసంఘం, కొల్కూరువంటి 7, 8 గ్రామాల్లో పంటలు మొత్తం మునిగిపోయాయి. కుల్కల్ మండలంలోని 4, 5 విలేజస్‌లో కుంటలు తెగిపోయాయి, పంటలు మునిగిపోయాయి. రేగోడు మండలంలోని ఖాదిరాబాద్ మొదలగు గ్రామాల్లో పంటలు మునిగిపోయాయి. వర్షం వచ్చిన ప్రతిసారి పైనుండి వచ్చి వరదలతో సింగూరు ప్రాజెక్ట్ నిండుతుంది కాబట్టి రైతులకు ఇటువంటి నష్టాలు కలుగుతున్నాయి. కొన్ని ముంపుకు గురైన ల్యాండ్స్‌కు కాంపెన్‌సేషన్ ఇవ్వలేదు. వాటిని గురించి గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు కోరగానే జి.ఓ. ఇష్యూచేశారు. కాని అధికారుల జాప్యంవల్ల అది జరగలేదు. నా కాన్‌స్టిట్యుయెన్సీలో చుట్టూ నీరు ఉన్నప్పటికీ కొంచెం నీటిని కూడా వ్యవసాయానికి వాడుకోవటంలేదు. చిన్నచిన్న కుంటలన్నీ తెగిపోయాయి కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారు వెంటనే అధికారులకు ఆదేశాలు ఇచ్చి తెగిపోయిన కుంటలు బాగుచేయించాలి, మునిగిపోయిన పంటలకు నష్టపరిహారం ఇప్పించాలి. ప్రతి సంవత్సరం ఇలాగే జరుగుతుంది కాబట్టి పంటల భీమా పథకాన్ని ఇక్కడ అమలుజరపాలి. సింగూరు ప్రాజెక్ట్‌కు అడ్‌జసెంట్‌గా ఉన్న విలేజస్‌లో కూడా పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టాలి. అప్పుడే నష్టపోతున్న రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. ఈ అవకాశం కల్పించినందుకు తమకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ బి. దుర్గాప్రసాదరావు(గూడూరు): అధ్యక్షా, ఈరోజు నెల్లూరు జిల్లాకు రూ.4 కోట్లు వరద సహాయక కార్యక్రమాల కొరకు కేటయించినందుకు ముఖ్యమంత్రిగారికి ముందు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. పెన్నా పొల్లుకట్లు, స్వర్ణముఖి

పొల్లుకట్లు సరైన విధంగా లేని కారణంగా వరద ఉధృతికి చాలా గ్రామాలు ముంపుకు గురయ్యాయి. పదేపదే మనవిచేస్తున్నప్పటికీ నెల్లూరు జిల్లాకు సంబంధించి పెన్నా పొల్లుకట్లు, స్వర్ణముఖి పొల్లుకట్లు రిపేర్‌కు నిధులు మంజూరు చేయటంలేదు, మాకు సరైన న్యాయం జరగటంలేదు. స్వర్ణముఖి వరదగట్లు ఏవిధంగా ఉన్నాయనే విషయాన్ని ముఖ్యమంత్రిగారు 1996లో ఫ్లడ్స్ వచ్చినప్పుడు హెలికాప్టర్‌ను ఆపి స్వయంగా పర్యవేక్షించినప్పుడు పబ్లిక్ అంతా వచ్చారు. గౌరవసభ్యులు గోపాలకృష్ణారెడ్డిగారు కూడా ఆరోజు ఉన్నారు. ఆనాటి నుండి ఈనాటివరకు ఎన్నో విజ్ఞప్తులు చేసినా సరైన మరమ్మత్తులు చేపట్టడంగాని, పొల్లుకట్ల బ్రీచెస్‌ను క్లోజ్‌చేయటంగాని చేయలేదు. స్వర్ణముఖి డౌన్ స్ట్రీమ్‌లో లేదనే విషయం ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. నెల్లూరు జిల్లాలో ఉన్న అనేక పంట కాలువలకు ఇటీవల వచ్చిన వరదలవల్ల బ్రీచెస్ ఏర్పడ్డాయి. వాటన్నింటికీ సత్వరం మరమ్మత్తులు చేయాలి. నెల్లూరు జిల్లాకు నవంబర్ నెలలో మరలా వరదలు రావటానికి అవకాశం ఉంది. అప్పుడు మరలా ఈ ప్రాంతం ముంపుకు గురయ్యే అవకాశం ఉంది. అయితే ముంపుకు గురైనప్పుడే సహాయక కార్యక్రమాలు చేపడతామనే పద్ధతిలో కాకుండా పెన్నా పొల్లుకట్లు, స్వర్ణముఖి పొల్లుకట్లుకు సత్వరమే మరమ్మత్తులు చేయాలి. మునిగిపోయిన గ్రామాలకు పునరావాస కార్యక్రమం చేపట్టాలి. ఐ.ఎ.వై. స్కీమ్‌లు ఎక్కువగా మంజూరుచేయాలి. మావద్ద రోడ్ల పరిస్థితి కూడా అధ్వాన్నంగా ఉంది. మా జిల్లానుండే హౌసింగ్ మినిస్టర్ ఉన్నాడు కాబట్టి మాకు ఇళ్ల కేటాయింపు విషయంలో వేరేవిధంగా చూడకుండా ముఖ్యమంత్రిగారు ప్రత్యేక దృష్టి సారించి మునిగిపోయిన ప్రాంతాల్లో, లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరికి మెరక ప్రాంతంలో పునరావాసం కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ కె. దయాకరరెడ్డి: స్పీకర్ సర్, రాష్ట్రంలో కురిసిన వర్షాలవల్ల వరదలు రావటంతో మా పరిస్థితి భిన్నంగా ఉంది. ఒక ప్రక్క నష్టం జరుగుతోంది, ప్రభుత్వం సహాయక కార్యక్రమాలు మరో ప్రక్క చేపడుతోంది. గత జులై 6, 7, 8 తేదీల్లో దాదాపు 210 మిల్లీమీటర్ల వర్షపాతం మావద్ద కురవటంవల్ల 39 చెరువులు పూర్తిగా, సుమారు 98 చెరువులు పాక్షికంగా డ్యామేజ్‌కావటం జరిగాయి. అవి ఇప్పటివరకు రిపెయిర్‌కు నోచుకోలేదని తమరి ద్వారా ముఖ్యమంత్రిగారికి తెలియచేస్తున్నాను. వర్షం పడగానే వెంటనే ముఖ్యమంత్రిగారు స్పందించి నష్టాన్ని అంచనా వేయటానికి సంబంధిత ఇరిగేషన్ మంత్రిగారిని, కె.ఇ. ప్రభాకర్‌గారిని హుటాహుటిన పంపించారు. వారు ఒక రోజంతా వర్షంలో నానుతూ కూడా తిరిగి నష్టాన్ని అంచనావేశారు. అయినప్పటికీ ఇప్పటివరకు చెరువులకు గండ్లు పూడ్చటంగాని, రిపెయిర్స్ చేయటంగాని జరగలేదు. దీనితోబాటు తరువాత కురిసిన వర్షాలవల్ల కూడా అక్కడ ఉన్న మక్కేలన్నీ పడిపోయి దెబ్బతిన్నాయి. వాటికి కూడా సహాయం అందలేదు. మహబూబ్‌నగర్ లేబర్ అంతా వచ్చి ఇక్కడ సహాయ కార్యక్రమాలు చేపట్టటంలో నిమగ్నమై ఉన్నారు. 45 రోజులుగా దెబ్బతిన్నవి మరమ్మత్తులకు నోచుకోకుండా ఉన్నాయని మీద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలోని కుంటలు, చెరువులు మరియు దెబ్బతిన్న మక్కేలన్నింటికీ రిపేర్స్ చేపట్టటానికి అవసరమైన శాంక్షన్స్ అన్నీ ఇవ్వాలి. మా జిల్లాలో వరదలు రాలేదు, వర్షాలు పడలేదన్న చిన్నచూపుతో ఉన్నట్లు కనపడుతోంది. 210 మిల్లీమీటర్ల వర్షం ఆరోజే కురిసింది. అప్పటినుండి వరుసగా వర్షం పడుతూనే ఉంది. దయచేసి ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని మీద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు(నందిగామ): నేషనల్ హైవే నంబర్.9లో జగ్గయ్యపేట ప్రాంతంలో ఉన్న షేర్‌మహ్మద్‌పేట వద్దకల ఒక కల్వర్ట్ కారణంగా ట్రాఫిక్ ఆగిపోవటంవల్ల మొన్న 36 గంటలు ప్రయాణీకులు చాలా ఇబ్బందులుపడ్డారు. అక్కడ కల్వర్ట్‌కు బదులు హైలెవెల్ బ్రిడ్జ్ ఒకటి నిర్మించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

మ. 1.00

అధ్యక్షా, నా నియోజక వర్గంలో 50వేల ఎకరాలలో రు.10కోట్ల పంట నష్టం జరిగింది. అందువల్ల మార్కెట్ యార్డుల ద్వారా రైతులకు విత్తనాలు ఇచ్చే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. లాంబ్ ఫామ్, డాక్ సెంటర్, అగ్రికల్చర్ యూనివర్సిటీల ద్వారా శాస్త్రజ్ఞులను గ్రామాలకు పంపించి, ఏ ఏ పంట ఎక్కడ వేయాలో సూచనలు ఇప్పిస్తే బాగుంటుందని తెలియచేస్తున్నాను. అదే విధంగా జెడ్పి రోడ్సు, ఆర్ అండ్ బి రోడ్సు, నేషనల్ హైవే రోడ్సు మొదలైన బస్సు తిరిగే రోడ్లన్నీ పాడై పోయాయి. వీటికి కూడా నిధులు మంజూరు చేయాలని కోరుకుంటున్నాను. ముఖ్యమంత్రిగారు కృష్ణా జిల్లాకు రు. 5కోట్లు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నా నియోజక వర్గంలో నల్ల వాగు మీద రెండు హై లెవెల్ బ్రిడ్జిలను నిర్మించవలసిందిగా కోరుకుంటున్నాను. మొన్న వచ్చిన వరదలకు పెళ్లి కూతురు ఒక ప్రక్క, పెళ్లి కొడుకు ఒక పక్క అయి, పెళ్లిళ్లు క్యాన్సిల్ అయిన పరిస్థితి ఉంది. అక్కడ హైలెవెల్ బ్రిడ్జెస్ వస్తే కాని నందిగామ, చందల పాడు మండలాలకు ఉపయోగం ఉండదు. మున్నేరు, కట్టలేరు, వైరా లకు కృష్ణా బ్యారేజి ద్వారా నీరు వచ్చినప్పటికి కూడా, లక్ష క్యూసెక్కుల నీరు వృదాగా సముద్రంలోకి పోతుంది. దీనిని ఉపయోగించుకునే విధంగా ఆలోచన చేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్.చంద్రమోహన్ రెడ్డి(సర్వేపల్లి): నెల్లూరు జిల్లాలో పెన్నానదికి వరదలు వచ్చాయి. ఆరుగురు చనిపోయారు. సోమశిల రిజర్వాయర్ డిశ్చార్జింగ్ కెపాసిటి ఏడు లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని తట్టుకునే విధంగా డిజైన్ చేయడం జరిగింది.ఈరోజు రెండు లక్షల అరవై వేల క్యూసెక్కుల నీరు ఓవర్ ఫ్లో అయింది. పెన్నకు రెండు లక్షల అరవైవేల క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరిగింది. అందువల్ల అనేక ప్రాంతాలు ముంపుకు గురికావడం జరిగింది. గతంలో హయ్యెస్టు ఫ్లడ్ లో మూడు లక్షల అరవై వేల క్యూసెక్కుల నీరు పెన్నలో వచ్చింది. అందువల్ల వేలాదిమంది ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి వచ్చింది. చాలామంది నిరాశ్రయులయ్యారు. చాలా గ్రామాలు మునిగిపోయాయి. ఏడు లక్షల క్యూసెక్కుల నీరు ఒకవేళ వస్తే, గౌరవసభ్యులు బ్రహ్మయ్యగారు చెప్పినట్లుగా, పెన్నకు ఇరువైపుల ఉన్న గ్రామాలు మునిగిపోయే ప్రమాదం ఉంది. రు. 2కోట్లతో లెఫ్ట్ సైడ్, రైట్ సైడ్ ఫ్లడ్ బ్యాంకులను జన్మభూమి ఫండ్సు ద్వారా స్ట్రెంతెన్ చేసుకున్నాము. మిగిలిన వాటికి వరల్డ్‌బ్యాంకుద్వారా కాని, నాబార్డుద్వారా కాని డబ్బులు ఇచ్చి పెన్న ఫ్లడ్ బ్యాంక్సును స్ట్రెంతెన్ చేసుకోవలసిన అవసరం ఉందని ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. సోమశిల రిజర్వాయర్ కెపాసిటి 78 టిఎమ్‌సిలు, కండలేరు కెపాసిటి 68 టిఎమ్‌సిలు మొత్తం కలిపి 146 టిఎమ్‌సిల కెపాసిటి ఉంది. భూమి సేకరణ పూర్తి కానందువల్ల , 38 టిఎమ్‌సి నీరు సోమశిలలో స్టోర్ చేసుకుంటున్నాము. కండలేరులో 15 టిఎమ్‌సిలు మొత్తం కలిపి 53 టిఎమ్‌సిలు . మిగిలిన 98 టిఎమ్‌సిల నీరు ఇలాంటి వరదలు వచ్చినపుడు సముద్రంలోకి వదులుతున్నాము. మొన్న వచ్చిన వరదల వల్ల 50 టిఎమ్‌సిల నీరు సముద్రంలోకి వదలివేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారు కేటాయించిన నిధులు కాకుండా, అడిషనల్ ఫండ్సు సోమశిల, ఫర్‌దర్ ల్యాండ్ అక్విజిషన్‌కు విడుదల చేయాలని కోరుతున్నాను. కండలేరు 60 టిఎమ్‌సిలు అయితే 15 టిఎమ్‌సిల నీటిని స్టోర్ చేస్తున్నాము. రెండు ఆల్టర్‌నేటివ్ రోడ్సు, ఆదురుపల్లి, పెంచెలకోన నుంచి రాపూర్ వరకు ఉండే రెండు రోడ్లు రు.15 కోట్లతో టెండర్ పిలుస్తామన్నారు. జాప్యం జరిగింది. అవి రెండూ వస్తే మాకు 53 టిఎమ్‌సిల నీరు స్టోర్ చేసే అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

గత రెండు సంవత్సరాలుగా కరువు వచ్చింది. ముఖ్యమంత్రిగారు చాలా చర్యలు తీసుకోవడం జరిగింది. నీరు-మీరులో పూడికతీత, క్లీన్ అండ్ గ్రీన్ ద్వారా కోట్లాది చెట్లు పెంచాము, వన సంరక్షణ సమితుల ద్వారా అడవులలో చెట్లు పెంచాము. దీని వల్ల ఉన్న నీరు కాపాడుకోవడం జరుగుతుంది.

ఈ రోజు మనకు కృష్ణా, గోదావరి, పెన్నాలలో డ్రె యిన్స్ ఉన్నాయి. డ్రెయిన్స్ అన్నీ వరల్డ్ బ్యాంకులో టేకప్ చేసి, వాటిని మరమ్మత్తు చేయాలి. అలాచేస్తే, వరదలు తగ్గుముఖం పట్టి ఆ ప్రాంతంలో వేలాది ఎకరాలు ముంపుకు గురికాకుండా పంటలు

చేతికి వచ్చే అవకాశం ఉంది. నాన్ డెల్టాలో డ్రెయిన్స్ కూడా ప్రభుత్వం కాన్‌సంట్రేట్ చేయవలసిన అవసరం ఉంది. ఈ రోజు కొత్త సమస్య వచ్చింది. కాలువలు ఏవిధంగా ఎంక్రోచ్ చేస్తున్నారో, కోస్తా ఆంధ్రలోని కొన్ని ప్రాంతాలలో రొయ్యల చెరువులు ఎఫ్‌టిఎల్ ట్యాంకులోపల కట్టలు పోయటం వల్ల,చెరువులలో నీరు స్టాక్ చేసుకునే పరిస్థితి లేకుండా ఉంది. అందువల్ల ఎసైండ్ ల్యాండ్స్, పట్టా ల్యాండ్స్ ఉన్నాయి. గవర్నమెంట్ ఇచ్చిన డైరెక్షన్ మీద అంటే ఫస్టు క్రాప్‌లో ఆ చెరువులో ఉండే వాటికి పైర్లు పెట్టకూడదు. సెకండ్ క్రాప్‌లో వరి పంట పెట్టడానికి గవర్నమెంట్ క్లియరెన్సు ఇచ్చింది. సంవత్సరమంతా సాగు చేసే రొయ్యల సాగుకు కట్టలు పోసే పరిస్థితి వచ్చింది. వెంటనే వాటిని నివారించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎస్. ఉదయభాను(జగ్గయ్యపేట)ః అధ్యక్షా, మొన్న జరిగిన వరద ప్రమాదాలలో కృష్ణా జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలో జిల్లా అంతటికీ మా ప్రాంతంలో 48 మి.మీ.ల వర్షపాతం నమోదు అయింది. అందువల్ల కృష్ణా జిల్లాలో మెట్ట ప్రాంతమైన మా ప్రాంతం అంతా కూడా అతలాకుతలమై, రైతులు వేసిన నారుమళ్లు నష్టపోయారు. చెరువులు పొంగి పొలాలన్నీ మేట వేశాయి. అందువల్ల ముఖ్యమంత్రిగారు ఇచ్చిన రు.5 కోట్లు, అత్యధికంగా నష్టపోయిన ప్రాంతాలకు ఖర్చు పెట్టేలాగా, జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రిగారు సరైన ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. విజయవాడ, హైదరాబాదు జాతీయ రహదారిలో షేక్ మహమ్మద్ పేట అనే గ్రామం మా నియోజక వర్గంలో ఉంది. వరదలు వచ్చినపుడు ఆ జాతీయ రహదారిమీద సుమారు రెండు రోజుల పాటు ట్రాఫిక్ ఆగిపోతుంది. అక్కడ ఒక కాజ్‌వే వేయడం చాలా అవసరం . మా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగారైన ఆర్ అండ్ బి మంత్రి, విజయరామారావుగారు కూడ చొరవ తీసుకొని, కాజ్‌వే నిర్మాణం చేస్తే, ఈ వరదలు వచ్చినపుడు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగదని మనవి చేస్తున్నాను. డామేజ్ అయిన ప్రాంతానికి నిధులు ఎక్కువగా ఖర్చు చేయడానికి కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె. కృష్ణమూర్తి(గురజాల)ః అధ్యక్షా, గుంటూరు జిల్లాలో పల్నాడు ప్రాంతం ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల చాలా నష్టపోయింది. పల్నాడు ప్రాంతంలో నష్టమే కాకుండా, గుంటూరు జిల్లాలో ప్రాణనష్టం జరిగిన 34 మందిలో 26మంది పల్నాడు ప్రాంతం వారు చనిపోవడం జరిగింది. ఈ ప్రాంతంలో ఉన్న నాగులేరు, నల్లమల అడవులు మరియు బొల్లపల్లి అడవుల వల్ల అత్యధిక వర్షాలు కురియటం వల్ల , వాగులు వంకలు పొర్లి భీభత్స వాతావరణం ఏర్పడింది. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు కారంపూడిని దర్శించడం జరిగింది. నాగులేరు పొంగి పొర్లటం వల్ల ఇరువైపుల ఉన్నటువంటి ప్రాంతాలలో ప్రాణ నష్టం, పంట నష్టం జరిగింది. కారంపూడి, దాచేపల్లి మండలాలలో వ్యాపార వర్గాలకు సంబందించిన కేంద్రాల ద్వారా నాగులేరు వెళ్లడం వల్ల వ్యాపార వర్గాలు నష్టపోవడం జరిగింది. అంతేకాకుండా, గురజాల నియోజక వర్గంలో దాదాపు 20 వేల ఎకరాల పంట నష్టపోవటం జరిగింది. నార్కెట్‌పల్లి , అద్దంకి కి సంబంధించిన నేషనల్ హైవేలో నిర్మించిన నాగులేరు వంతెన పూర్తిగా డామేజ్ అయి, నష్టపోయిన పరిస్థితి ఉంది. నాగులేరు ప్రాంతంలో నిర్మించిన వంతెన నిర్మాణం యొక్క డిజైన్ సరిగా లేకపోవటం వల్ల ఈ నష్టం జరిగింది. జాతీయ రహదారిపై ఉన్న నాగులేరు బ్రిడ్జికి సంబంధించి, భవిష్యత్తులో మరల ముంపుకు గురికాకుండా, కానాలతో ఉన్న డిజైన్‌ను , అవుట్‌ఫ్లో ఎక్కువ ఉండేట్లుగా చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ముఖ్యమంత్రిగారికి తెలియచేస్తున్నాను. పల్నాడు ప్రాంతంలో రోడ్లు అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి. దాచేపల్లిలో ఉన్న హైస్కూల్ 75 శాతం నష్టపోయింది.

(గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

మ.1.10

పలనాడు ప్రాంతంలో భీభత్సం వుంది కాబట్టి, ఎక్కువ నిధులు కేటాయించవలసిందిగా కోరుచున్నాను . గుంటూరులో మొత్తం 34 మంది చనిపోతే, 26 మంది ఇక్కడ చనిపోయారు . నేను మొన్న వెళ్లాను – సరైన అంచనాలు తయారు చేయలేదు . ముఖ్యమంత్రిగారికి ఈ విషయంలో ఒక మెమోరాండం సమర్పించడం జరిగింది . ఆ

ప్రాంతంలో జరిగిన ఆస్థినష్టం, ప్రాణనష్టం దానికి సంబంధించిన కాంపెన్‌సేషన్ ఇవ్వవలసిందిగా కోరుచున్నాను. రోడ్లు పుననిర్మించుకోవడానికి నిధులను కేటాయించవలసిందిగా కోరుచున్నాను. దాచెపల్లిలో స్కూలుకు సంబంధించిన బిల్డింగును పున:నిర్మించుకోవడానికి సహాయం చేయాలి. అలాగే, వ్యాపార వర్గాలకు తగిన నష్టపరిహారం ఇవ్వాల్సిందిగా కోరుచున్నాను. ఇళ్లు పడిపోయిన పేదవారికి పక్కా ఇళ్లు నిర్మాణం చేపట్టవలసిందిగా మీద్వారా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మెమొరాండం ఇవ్వడం జరిగింది – రీసర్వే చేయించి, వారికి తగిన నష్టపరిహారం చెల్లించవలసిందిగా కోరుతూ, నాకు అవకాశం ఇచ్చిన మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ పి. కిష్టారెడ్డి(నారాయణ్‌ఖేడ్):– నాకు అవకాశం ఇచ్చినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. ముఖ్యమంత్రిగారు వరద నష్టపరిహారం కింద రు. 5 కోట్లు విడుదల చేస్తామని చెప్పారు. చాలా సంతోషకరమైన విషయం. కాని, ప్రత్యేకంగా కోరేది ఏమిటంటె, మెదక్ జిల్లాలో చాలా నష్టం జరిగింది. రు. 5 కోట్లు ఇస్తామన్నారు – అది సరిపోదు. మెదక్ జిల్లా మొదటి వెనుకబడిన జిల్లా. ప్రత్యేకంగా, నారాయణ్‌ఖేడ్ చాలా వెనుకబడిన ప్రాంతం అక్కడ చాలా టాంక్సు తెగిపోయాయి. రోడ్సు కమ్యూనికేషన్ లేకుండా పోయింది. దాని వల్ల బస్సులకు రాకపోకలకు అంతారాయం కలిగింది. ఇప్పుడు, బాబూ మోహన్‌గారు చెప్పారు. మంజీరా నది కి మొత్తం బ్యాక్ వాటర్‌రావడం వల్ల నా కాన్‌స్టిట్యూయెన్సిలో 30 గ్రామాలకు ఎఫెక్టు అయింది. దాని వల్ల పం ట నష్టం జరిగింది. ప్రాణనష్టం ఎక్కువగా జరిగిపోయింది. కమ్యూనికేషన్స్ పోయాయి. ఇరిగేషన్‌కు సంబంధించిన కుంటలు, పంచాయతిరాజ్‌కు సంబంధించిన కుంటలు అన్ని బ్రీచ్ అయ్యాయి. దీని వల్ల చాలా పంటనష్టం జరిగింది. నివేదికలు తెప్పించుకుని తొందరగా నష్టపరిహాం ఇవ్వాలని తమద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుచున్నాను. వారికి తెలుసు అది వెనుకబడిన ప్రాంతం అని –

మేడమ్ స్పీకర్ :– కంక్లూడ్ చేయండి......

శ్రీ పి. కిష్టారెడ్డి:– క్లుప్తంగా చెపుతాను – బ్యాక్ వాటర్ వల్ల చాలామందికి నష్టం జరిగింది. వారికి, ఇంతవరకు కాంపెన్‌సేషన్ దొరకలేదు. కుంటలకు, రోడ్లకు చాలా నష్టం జరిగింది. దానికి సరిగా ఎస్టిమేట్ చేసి, రెస్టోర్ చేయాలని ముఖ్యమంత్రిగారిని కోరుచున్నాను.

శ్రీ డి. గోపాల్ (సూర్యాపేట్) :– అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. నల్లగొండ జిల్లాలో, సూర్యాపేట నియోజకవర్గంలో, ఒక ప్రక్క పాలేరు నది ప్రవహిస్తున్నది. మరో ప్రక్క మూసినది ప్రవహిస్తున్నిది. మొన్న పడిన భారీ వర్షాల వల్ల రెండు నదులు ఉప్పొంగి, ప్రక్క గ్రామాలు మునిగిపోయాయి. పాలేరు నదిపై గతంలో వంతెన మంజూరు అయింది. ఇంతవరకు కట్టకపోవడం వల్ల నాలుగు రోజుల నుంచి ఇటునుంచి అటు, అటునుంచి ఇటు పోకుండా ఇబ్బంధి కలిగింది. మా రోడ్లు అన్ని తెగిపోయాయి. ఆత్మకూరులో ఒక చెరువుకు గండి పడింది. కొన్ని వేల ఎకరాల లో పంట నష్టం అయింది. ప్రభుత్వం అంచనాను మంజూరుచేయడం జరిగింది. కాని ఇంతవరకు పేచేయలేదు. దయచేసి వెంటనే నియోజకవర్గంలో జరిగన నష్టానికి మంజూరు చేసిన నిధులు సరిపోవు – ఎక్కువగా నిధులు రిలీజ్‌చేయాలని మీద్వారా కోరుచున్నాను.

శ్రీ ఆర్. శ్రీనివాసు(మిర్యాలగుడ):–అధ్యక్షా, మొన్న జరిగిన భీభత్సం వల్ల మిర్యాలగూడెం నియోజకవర్గంలో చాలా పెద్ద ఎత్తున నష్టం జరిగింది. నేను నిరాహార దీక్షలో వున్నా కూడా ముఖ్యమంత్రిగారు అక్కడికి వస్తున్నారంటె, పోయాను. విద్యాధరరావుగారు కుడా వచ్చారు. అంతకు ముందు 10 కిలోల బియ్యం ఇవ్వాలని ఆర్‌డివొ

. కు ఆర్డర్ఇచ్చారు . అది సరిపోదు ఎక్కువ కావాలని, అడిగితే, 20 కిలోలు ముఖ్యమంత్రిగారు చేశారు . మీటింగులో నిధులు కావాలి, తప్పనిసరిగా మీరు ఇప్పించాలని అంటె ఇవ్వడానికి ప్రామిస్ చేశారు . కాని, నల్లగొండ జిల్లాకు రు . 8 కోట్లు శాంక్షన్ అయింది అని చెప్పారు . మిర్యాలగుడాలో వంతెన తెగి రహదారులు అధ్వాన్నంగా వున్నాయి . ప్రత్యేకంగా మిర్యాలగుడా నియోజకవర్గానికి ఎక్కువ నిధులు కేటాయించాలని కోరుచున్నాను . వరదలు రాగానే సహాయ కార్యక్రమాలు చేపట్టేదాంట్లో, అధికారులు ఫ్రాడ్ చేసి డబ్బులు తీసుకున్న సందర్భాలున్నాయి . ఎంఎల్‌ఏ కాన్‌స్టిట్యూయెన్సిలో పనుల మీద ఎంఎల్‌ఏ గారికి అజమాయిషి ఇవ్వాలని ముఖ్యమంత్రిగారిని కోరుచున్నాను . 5౦౦ ఇళ్లు ఇచ్చే కార్యక్రమం వుంటె, కాంగ్రెసు వారు అని దృష్టిలో పెట్టుకోకుండా వరద ప్రాంతాలలో ఎంఎల్‌ఏ లకు అదనంగా 500 ఇళ్లు ఎక్కువ ఇవ్వాలని ముఖ్యమంత్రిగాంని కోరుచున్నాను . నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు, ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు :- అధ్యక్షా, 10 రోజుల నుంచి దాదాపు 16 జిల్లాలలో భారి వర్షాలు పడడం వల్ల అన్ని నియోజకవర్గాలు దెబ్బతిన్నాయి . ముఖ్యమంత్రిగారు తక్షణమే స్పంధించి వరద బాధిత ప్రాంతాలలో ఎఫెక్టు అయిన మొత్తం జిల్లాలలో వీధి, వీధి తిరగడం జరిగింది . అక్కడ వున్న పునరావాస కార్యక్రమాలకు దాదాపు రు . 110 కోట్లు విడుదల చేసేనందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను . నల్లగొండ జిల్లాలో జూన్, జూలైలో పెద్ద ఎత్తున భారీ వర్షాలు పడడం వల్ల కొన్ని చెరువులు తెగడం జరిగింది . 8 కోట్లు ఇచ్చారు ఆత్మకూరుకు . జూన్ , జూలైలో తెగిన చెరువులకు తక్షణమే కలక్టరుగారు ఆదేశాలు ఇచ్చి పనులు చేపట్టడం జరిగింది . కాని రిలీఫ్ కమిషనరు నుంచి ఇప్పటివరకు మంజూరు కాలేదు . అంతేకాకుండా ఈరోజు ముఖ్యమంత్రిగారు మొన్న మర్యాలగూడెంలో, చలుకలూరు,చండూరు, మిర్యాలగుడా, తుంగతుర్తి, లో 13 మంది చనిపోవడం జరిగింది . ఇంతవరకు 11 మంది చనిపోయినట్లుగా నమోదు కావడం జరిగింది . వాస్తవంగా 13 మంది చనిపోవడం జరిగింది . అది ముఖ్యమంత్రిగారు గమనించాలని కోరుచున్నాను . మొత్తం 13 మందిని నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను .

శ్రీ ఎస్ . రఘురామిరెడ్డి(మైదుకూరు):- అధ్యక్షా, 23 , 24 తారీఖులలో, కర్నూలు జిల్లా నంద్యాల లో దాదాపు 8 ట్యాంకులు భారీ వర్షాల వల్ల బ్రీచ్ కావడం జౌరిగింది . దాని వల్ల కుందు నదికి, దాదాపు రాత్రి 12 గంటల ప్రాంతంలో వరద రావడం జరిగింది . ఈ వరదలో కొన్ని గ్రామాలు నీటిలో మునిగిపోయాయి . అక్కడ వున్న గడ్డివాములు కూడా కొట్టుకుపోయాయి . కడప జిల్లాలో 250 ట్రాన్సుఫార్మర్లు మునిగిపోయాయి . ఒక్క మైదుకూరు నియోజకవర్గంలో, ఒక సబ్‌స్టేషన్ కూడా నీటిలో మునిగిపోయింది . ఇవన్ని కూడా, తొందరగా రెస్టోర్ చేసి, ఆ గ్రామాలకు విద్యుచ్ఛక్తిని ఇవ్వాలని కోరుచున్నాను . దాదాగా పిడబ్లుఎస్ స్కీమ్స్ చాలావరకు నీటిలో మునిగిపోయాయి . అక్కడ మంచినీటి సమస్య ఏర్పడింది . వాటిని కూడా రక్షంచాలి . కెసి . కెనాల్ 34 చోట్ల బ్రీచ్ అయింది . దాదాపు 50 వేల ఎకరాలు ఆయకట్టు సేద్యం చేయడానికి వీలు లేదు . వెంటనే వాటిని పూడ్చుకోకపోతే రబీలో సేద్యం చేసే అవకాశం లేదు . కాబట్టి, వెంటనే కెసి . కెనాల్‌ను క్లోజ్‌చేసి 5౦ వేల ఎకరాల పంటను వేసుకోవడానికి అవకాశం కల్పించాలని కోరుతూ సెలవు తీసుసకుంటున్నాను .

మ.1.20

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, చాలా మంది సభ్యులు చాలా సూచనలు ఇవ్వడం కానీ, వారి ఆవేదన చెప్పడం కానీ అడిషినల్‌గా వారి నియోజక వర్గాలలోని డిమాండ్స్‌ను చెప్పడం కానీ జరిగింది. రాష్ట్రమంతా చూస్తే చాలా రిజర్వాయర్లలో వాటర్ వచ్చింది. మెజారిటీ రిజర్వాయర్లలో వాటర్ ఫుల్ అయింది. కానీ ఇప్పటికి కూడా శ్రీశైలం, నాగార్జునసాగర్‌లలో కాలేదు.

ఆ విధంగా టోటల్ కెపాసిటీ రావాలంటే 255 టి ఎం సిలు ఇంకా ఫుల్ కావాలి. ఆ విధంగా చూస్తే 75 వేల క్యూసెక్కుల వాటర్ వస్తున్నది. అంటే 7 టిఎంసి, 8 టిఎంసిలు మాత్రమే వస్తున్నది. క్యాచ్‌మెంట్ ఏరియాలలో వర్షాలు లేక శ్రీశైలం, నాగార్జునసాగర్‌లలో ఈ సమస్య ఉంది. గత సంవత్సరంతో కంపేర్ చేస్తే 184 టిఎంసి తక్కువగా ఉంటే, ఈ సారి 255 టిఎంసి తక్కువ. అంటే గత సంవత్సరం కంటే 70,80 టిఎంసిల వాటర్ తక్కువగా ఉంది. రఘువీరారెడ్డిగారు మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంట్ నుంచి ఫండ్స్ వచ్చాయా అని అడిగారు. ఇప్పటికి మాత్రం 157 మంది చనిపోయిన వారికి గాను రు. 50వేల చొప్పున రు.78,50,000 వచ్చింది. నిన్ననే ప్రధాన మంత్రిగారితో మాట్లాడాను. నితీష్ కుమార్ టీమ్ వచ్చింది. రిపోర్టు ఇచ్చారు. వెంటనే క్యాబినెట్ పెట్టుకుని, క్లియర్ చేస్తామని అన్నారు. వీలయినంత తొందరలో వస్తుందని ఆశిస్తున్నాము. డీటెయిల్స్ ఆఫ్ ఫండ్స్ గురించి చెప్పారు. ఎక్కడెక్కడ ఇచ్చామో చెప్పాము. పోయిన సంవత్సరం కరువు వల్ల మనకు కెలామిటీ ఫండ్ మొత్తం అయింది. దానిలో ఏమీ లేదు. అయినప్పటికీ వెయిట్ చెయ్యకుండా, మన పనులు ప్రారంభించాలని రు. 110 కోట్లు రిలీజ్ చేశాము. టిఆర్-27 అని అన్ని యాక్టివిటీస్ మళ్లీ రెవ్యూ చేసుకుని ఎప్పుడెప్పుడు ఏం చెయ్యాలో చేస్తామని మనవి చేస్తున్నాను. జీరో బేస్డ్ బడ్జెట్ పెట్టాము. ఏ విధంగా మీట్ కావాలి అని ఒక పద్ధతి ప్రకారం మనం పోయే అవకాశం ఉంటుంది కనుక దాని కోసం వెయిట్ చెయ్యకుండా, ముందుకు పోతాము.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి(మడకసిరి)ః జిల్లాలకు పంపామని అన్నారు. ఎక్కడకు పంపారు? జివొలు ఇస్తే మాకు సంతోషం .

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః రఘువీరారెడ్డిగారూ,

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః మీరే అన్నారు పంపామని.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః ఓ.కె. కరెక్ట్ చేసుకుంటాను. రఘువీరారెడ్డిగారి వద్ద ఒక ప్రాబ్లమ్ ఉంది. టెక్నికల్‌గా అంటారు. రు. 2,359 కోట్లు అంటే, ఒకసారి రు. 2,350 కోట్లు అన్నారని, ఒకసారి రు. 2,320 కోట్లు అన్నారని అంటారు. దానికీ, దీనికీ తేడా ఉంది తప్పుందని అంటారు. డబ్బు పంపుతామని అన్నాను. ఎప్పుడు పంపుతారు, ఎక్కడకు పంపుతారు, మా వద్దకు పంపుతారా అంటే ఏమనాలి? నేను అనేది రు. 110 కోట్లు శాంక్షన్ చేశాము. జి.వొ ఇష్యూ చేస్తున్నాము. టి ఆర్ 27 క్రింద ఇప్పటికే ఖర్చు చెయ్యాలని అనుకున్నాము. ఈ డబ్బు ఇస్తే, ఇండికేషన్ వస్తుంది, ప్రాజెక్టులు, రోడ్లు ఉన్న చోట దెబ్బతిన్న వాటికి ఖర్చు చేస్తారని అనుకున్నాము. అన్నీ ఒకేసారిగా ఖర్చు చెయ్యలేరు. అవసరం ఉన్న చోట రోడ్లు వంటివి క్లియర్ చేసుకుంటారు. మిగతావి ఎస్టిమేషన్స్ తయారుచేసుకుంటారు. ఒక అవగాహన కోసం వెంటనే శాంక్షన్ చేశాము తప్ప ఇప్పుడే పంపుతాము అన్నారు అంటూ వారు టెక్నికల్‌గా మాట్లాడితే చెప్పలేము. రు. 110 కోట్లు జిల్లావారీగా ఇండికేట్ చేశాము. ఈ డబ్బు అవైలబుల్‌గా ఉంది. జిల్లా కలెక్టర్లు ఖర్చు చేస్తే వెంటనే రిలీజ్ చేస్తాము. ఎస్టిమేట్స్ తయారుచేసుకుని ఎక్కడెక్కడ కావాలో ప్రయారిటీస్ పెట్టుకోవాలి. ఎం ఎల్ ఎలు చాలా డిమాండ్స్ చెప్పారు. కలెక్టర్లను అడుగుతున్నాము. ఎం .ఎల్.ఎలు చెప్పారు కనుక వరదలు లేని చోట కూడా ఖర్చు చెయ్యకండి, వరదలు వచ్చి, దెబ్బతిన్న చోట్ల రిపైర్స్ కోసం ఖర్చు చెయ్యాలి అని ఆదేశాలు ఇస్తున్నాము. చాలా మంది ఎం .ఎల్.ఎలు అడిగారు. అదే విధంగా ఖర్చు చేస్తారని తెలియచేసుకుంటున్నాను.

ఆహారం గురించి కొందరు మాట్లాడుతూ ఫుడ్ ప్యాకెట్స్ చెడిపోతున్నాయని అన్నారు. ఎక్కడుండి చూశారో కానీ కొన్ని చోట్ల జరిగి ఉండవచ్చు. ఎప్పటికప్పుడు పంపిణీ చెయ్యవలసి ఉంటుంది. హెలికాప్టర్లను పెట్టాము. ఎయిర్‌ఫోర్స్ ద్వారాను, నేరుగానూ కూడా ప్యాకెట్స్‌ను పంచాము. ఎక్కడ వంట చేసే అవకాశం ఉంటే అక్కడ వంటకు క్యాంప్స్ పెట్టమని చెప్పాము. రైస్

20 కిలోల చొప్పున టోటల్‌గా డిస్ట్రిబ్యూట్ చెయ్యాలని చెప్పాము. హైదరాబాదులో 3 ప్రదేశాలలో పెట్టాము. నేను సివిల్ సప్లయిస్ కమీషనర్‌గారికి చెప్పాము. హైదరాబాదు వరకు ఫెయిర్ ప్రైస్ షాప్స్‌కు ఆథరైజ్ చేశాము. మళ్లీ మళ్లీ డిస్ట్రిబ్యూషన్ అంటే, వారు తీసుకుపోవాలి, మళ్లీ తీసుకున్న వారు తీసుకుపోవాలి. ఎందుకని చెప్పి, అందరికీ కూపన్లను ఇవ్వమని చెప్పాము. వాటిని ఫెయిర్ ప్రైస్ షాప్స్‌లో ఇస్తే, వెంటనే ఇస్తారు. అన్ని చోట్ల కూపన్స్ ఇచ్చిన దగ్గర తగిన రేషన్ పెట్టమని చెప్పాము. పెడతారు. రామకృష్ణారెడ్డిగారు అడిగారు. ఇంకా ఎక్కువ డబ్బు కావాలన్నారు. కరీంనగర్‌కు ఎక్కువ కావాలన్నారు. అది అన్ని జిల్లాల నుంచి వచ్చిన డిమాండ్. ఇచ్చిన దానికి ధన్యవాదాలు చెబుతూ, ఇంకా కావాలి అన్నారు. సంతోషం . ప్రిలిమినరీగా ఇది ఖర్చు చేస్తున్నాము. ఇది అయిన తరువాత అవగాహన వస్తుంది. దీని మీద ఏం చెయ్యాలి అనేది ఆలోచిస్తాము. సెంట్రల్ అసిస్టెన్స్ గురించి ఒవైసీగారు, ఇంకా చాలా మంది అడిగారు. ఒవైసీగారు అన్నీ కావాలి అంటారు. రు. 9o కోట్లు కావాలని, రు. 20 కోట్లు వాటర్ వర్క్స్‌కి కావాలి, దూరదృష్టితో ఆలోచించి, డిసాస్టర్ మేనేజిమెంట్ చెయ్యాలనీ అన్నారు. హైదరాబాద్ ఎం .ఎల్.ఎలు కోరారు. తాము కూడా కమిటీలలో ఉంటామని అన్నారు. ఆ రకంగా వస్తే సంతోషమే. ఒక నిర్దిష్టమైన ప్లాన్ తయారుచేస్తున్నాము. అక్కడ మాత్రం కాంప్రమైజ్ అనేది ఉండదు. అందరినీ వెకేట్ చేయించడానికి సహకరిస్తే, పూర్తిగా వారి సహకారాన్ని తీసుకుంటాము. ఇంతకు ముందు రోడ్ల వెడల్పు కార్యక్రమంలో ఇదే హవుస్‌లో చూశాము. ప్రతిపక్షనాయకులు, అక్కడ గల సభ్యులు కావాలని ఎంత గొడవ చేశారో చూశాము. వారి నుంచే వచ్చింది. ఇక్కడ రాజకీయాలు వద్దు.

శ్రీ డి. నాగేందర్ః మేము చాలా ఎక్కువగా సహకరించాము. ముఖ్యమంత్రిగారు ఆ విధంగా అనరాదు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః నాగేందర్‌గారిని అనడం లేదు. అన్నిటికీ లేస్తే ఎట్లా? ఆ రోజున ప్రతిపక్షాల నుంచి వచ్చింది. ఎక్కడయితే నాలాల మీద ఇళ్లు కడితే, చెరువులలో కడితే వద్దంటే ఏమవుతుందోనని ఇబ్బంది పడి, వోట్లు పడతాయిలే అనుకుంటే ఇబ్బంది పడుతున్నాము. ప్రతిపక్షాలు ఉంటే ఇబ్బంది లేదు. అభ్యంతరం లేదు. ఎం .ఎల్.ఎలు ఉండవచ్చు. కానీ క్లియర్‌కట్‌గా చాలా వరకూ డీమార్క్ చేసి, ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో, నీరు పోవడం, ఎఫ్.ఆర్.ఎల్ కానీ ఫిక్స్ చేస్తాము. ఎవరికీ అన్యాయం చెయ్యాలని ప్రభుత్వానికి లేదు. అవసరమయితే రీహ్యాబిలిటేషన్ కోసం ఇళ్లు, షాప్స్ కట్టిస్తాము. కానీ వాళ్లు ఉన్న వద్దనే కావాలి అంటే కుదరదు. దీనికి సహకరిస్తామంటే, ఎం ఎల్ ఎలు ఉండవచ్చును. మా వల్ల ఈ పని కాదు అని వారు అనుకుంటే దూరంగా ఉండమనండి, ఈ పని మాత్రం అయిపోతుంది. మీరే ఆలోచించండి. రండి అని కోరుతున్నాను. ఇంకా పాపం నర్సింహులు గారు, అందరూ పాజిటివ్‌గా మాట్లాడినా, వారు మాత్రం డైజెస్ట్ చేసుకోలేకపోతున్నారు. చాలా బాధతో ఉన్నారు. మరిచిపోయి, పాజిటివ్‌గా ఉంటే మంచిది.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః ఆయన దెబ్బలు తిని ఉన్నారు. మరచిపోలేకుండా ఉన్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః దివాకర రెడ్డిగారు అయినా వారి ప్రక్కన కూర్చుని, కన్‌సోల్ చేసి, డైరెక్షన్ ఇస్తే, పాజిటివ్‌గా ఉంటారేమో? వారయినా ఆ పని చెయ్యాలి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః దెబ్బలు తిన్నారు అందుకే.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః దెబ్బల కంటే మైండ్ ఈజ్ ఇంపార్టెంట్.

శ్రీ డి. నాగేందర్ః మానసికంగా కూడా దెబ్బతిన్నారు.

శ్రీ జె. సి. దివాకర రెడ్డిః వారి చెయ్యి, ఈయన తలా పగలకొట్టించారుగా.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః నాగేందర్‌కి చాలా సార్లు చెప్పాను. ఎక్కువ మాట్లాడితే డేంజర్ అని. ' నాగేందర్ నీకు బ్రెయిన్ హ్యామరేజ్ ఏమయినా ఉందేమో, రెస్ట్ తీసుకో'అని 'అంటున్నాను.

మ. 1.30

శ్రీ డి. నాగేందర్:- మేడమ్ స్పీకర్, ఆ ఉద్దేశ్యంతోనే నన్ను కొట్టించారా సార్? నా మీద మీకు కక్ష ఉందా?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- నాగేందర్. కూర్చో. నీ మీద నాకు కక్ష ఏమి ఉంటుంది? కాకపోతే రెస్ట్ తీసుకోమంటున్నాను.

(సభలో నవ్వులు)

అధ్యక్షా అదే మాదిరిగా నర్సింహయ్య గారు మాట్లాడినప్పుడు ఒక విషయం చెప్పారు. కూపన్స్ అన్నీ ఇచ్చారు కానీ రైస్ డిస్ట్రిబ్యూషన్ చేయలేదు అన్నారు. ఇప్పుడే సివిల్ సప్లయ్స్ కమీషనర్ గారికి చెప్పాను. ఎక్కడైనా ఇన్‌ఫర్మేషన్ ఉంటే ఫలానా ఏరియాలో ఇవ్వగలిగితే ఇమీడియట్‌గా అక్కడ రైస్ పెట్టడానికి ప్రయత్నం చేస్తాము. ఇన్ ఫ్లో అండ్ ఔట్ ఫ్లో వాటర్ ఏదైతే చెరువులలోకి వస్తున్నదో అది సక్రమంగా ప్లాన్ చేయకుండా పోవడం, ఎన్‌క్రోచ్‌మెంట్ రావడం, దీని వల్ల దెబ్బ తింది అని చెప్పడం జరిగింది. అక్కడ కూడా వర్కవుట్ చేసి ఈ కమిటీలోస్పష్టంగా రిపోర్టులు వస్తాయి, దాని ప్రకారం ముందుకు పోదామని తెలియజేసుకుంటున్నాను.

అదే మాదిరిగా వరంగల్ దెబ్బ తింది, 13 సంవత్సరాల రజిత అనే అమ్మాయికి ఎక్స్ గ్రేషియా ఇవ్వమని దయాకర రావు గారు చెప్పారు. వరంగల్ జిల్లాలో టౌన్ కానీ , ఏటూరు నాగారం పరిసర ప్రాంతాలు గోదావరి వల్ల కొంత దెబ్బ తిన్నాయి. అవన్నిఏ విధంగా చేయాలో చేస్తామని తెలియజేసుకుంటున్నాను.

లక్ష్మణ్ గారు మాట్లాడుతూ మనం ఇచ్చే రిలీఫ్ చాలదు, బ్యాంక్ లోన్స్ ఇప్పించమన్నారు. ప్రతి ఒక్క సంవత్సరం రిలీఫ్ పెంచుతున్నాము. ఒకప్పుడు వస్తు సామగ్రికి కానీ, బట్టలకు రు. 100 లు, రు. 100 లు ఉంటే ఈ సంవత్సరం రు.250 లు, రు.250 లు చేసి రు.500 లు ఇస్తున్నాము. పార్షియల్‌గా ఇళ్లు పోతే రు.500 లు ఇచ్చాము. ఇది కాకుండా పర్మనెంట్ హౌసెస్ కట్టిస్తున్నాము. అదే కాకుండా పట్టణ ప్రాంతాలలో కానీ, పల్లె ప్రాంతాలలో కానీ ఎవరైతే ఇళ్లు కట్టుకుంటారో బ్యాంక్ లోన్స్ అరేంజ్ చేసుకోవడానికి అవకాశం ఉంది. ఆ విధంగా మీరు కనుక కోఆపరేట్ చేసి మొబిలైజ్ చేయగలిగితే బ్యాంక్ రుణాలు ఇప్పిస్తామని తెలియజేసుకుంటున్నాను.

డా. కె. లక్ష్మణ్:- పర్మినెంట్ హౌసెస్ అయ్యేవరకు రీహేబిలిటేషన్ సెంటర్స్ కంటిన్యూ చేయాలి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అక్కడికే వస్తున్నాను. ఏవైతే రీహేబిలిటేషన్ సెంటర్స్ ఉన్నాయో ఈ విషయం కూడా మేము ఆలోచన చేస్తున్నాము. కొన్ని క్యాంప్స్ కంటిన్యూ చేస్తున్నాము. కంటిన్యూ చేయడానికి నాకేమి అభ్యంతరం లేదు. అవసరం అయితే మీరు అందరూ ఒప్పుకుంటే కర్మన్‌ఘాట్‌లో రెండు వేల ఇళ్లు టెంపరరీగా కట్టినవి ఉన్నాయి. ఇక్కడ శాశ్వతంగా ఇళ్లు నిర్మించే వరకు కొంత టైం పడుతుంది కాబట్టి మీరు అంతా ప్రయత్నం చేస్తే వీరిని అందరినీ అక్కడ పెట్టి వారికి అందుబాటులో ఉండే విధంగా ఇళ్లు కన్‌స్ట్రక్ట్ చేద్దాము. ఇళ్లు కన్‌స్ట్రక్ట్ చేయడానికి 6 నెలలో, 8 నెలలో పడుతుంది కాబట్టి పర్మనెంట్ హౌసెస్ కంప్లీట్ చేసేవరకు వారిని అక్కడకు పంపిస్తాము. ఈ రెండు ఆల్టర్నేటివ్స్ మీరు చూడవలసిందిగా

మిమ్ములనుకోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- కర్మన్‌ఘాట్ అన్నారు. కర్మన్‌ఘాట్‌లో ఇళ్లు ఉన్నాయి. అవి ఆక్యుపై చేసుకోవచ్చు. దానిని అడ్వాంటేజ్‌గా చేసుకోవచ్చు. ఓపెన్ షెడ్స్ ఉన్నాయి. కానీ దానిలో బేసిక్ అమినిటీస్ లేవు. మళ్లీ వీరందరూ వచ్చి అక్కడ ఇబ్బంది పడతారు. బేసిక్ అమినిటీస్ సైమల్టేనియస్‌గా అరేంజ్ చేస్తే పర్మనెంట్‌గా ఇలాటి కెలామిటీస్ వచ్చినప్పుడు ఎప్పుడైనాషెడ్స్ ఇవ్వడానికి, దీనిని పర్మనెంట్ క్యాంపుగా చేసినా అభ్యంతరం లేదు. కానీ బేసిక్ అమినిటీస్ మీరు ప్రొవైడ్ చేయండి. మీరు వారిని పంపండి. ఇంకా ఏమేమి కావాలో మీ వాళ్లు వస్తే చూపిస్తాను. నేను చాలా సార్లు ఇదివరకు కూడా చూపించాను. ఇప్పుడు కూడా చూపిస్తాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- కర్మన్‌ఘాట్ అన్నారు. కర్మన్‌ఘాట్‌లో ఇళ్లు ఉన్నాయి. అవి ఆక్యుపై చేసుకోవచ్చు. దానిని అడ్వాంటేజ్‌గా చేసుకోవచ్చు. ఓపెన్ షెడ్స్ ఉన్నాయి. కానీ దానిలో బేసిక్ అమినిటీస్ లేవు. మళ్లీ వీరందరూ వచ్చి అక్కడ ఇబ్బంది పడతారు. బేసిక్ అమినిటీస్ సైమల్టేనియస్‌గా అరేంజ్ చేస్తే పర్మనెంట్‌గా ఇలాటి కెలామిటీస్ వచ్చినప్పుడు ఎప్పుడైనాషెడ్స్ ఇవ్వడానికి, దీనిని పర్మనెంట్ క్యాంపుగా చేసినా అభ్యంతరం లేదు. కానీ బేసిక్ అమినిటీస్ మీరు ప్రొవైడ్ చేయండి. మీరు వారిని పంపండి. ఇంకా ఏమేమి కావాలో మీ వాళ్లు వస్తే చూపిస్తాను. నేను చాలా సార్లు ఇదివరకు కూడా చూపించాను. ఇప్పుడు కూడా చూపిస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఇంద్రసేనా రెడ్డి గారు చెప్పినట్లు మేము ఆఫీసర్స్‌ను పంపిస్తాము. బేసిక్ అమినిటీస్ కోరుతున్నారు. అవన్నీ సమకూరుద్దాము. రాబోయే రోజులలో ఆ రెండు వేల షెడ్స్ ఉంటే ఎవరికైనా ఇళ్లు కట్టించవలసిన పరిస్థితి వచ్చినప్పుడు అక్కడ టెంపరరీగా పెట్టి అక్కడ నుంచి రీహేబిలిటేట్ చేయవచ్చు. ఇమీడియట్‌గా అధికారులను పంపించి బేసిక్ అమినిటీస్ అవన్నీ కూడా మేము ప్రొవైడ్ చేస్తామని మీకు తెలియజేసుకుంటున్నాను.

అదే మాదిరిగా హైదరాబాదులో కిరోసిన్ గురించి చెప్పారు. 5 లీటర్ల కిరోసిన్ కావాలి అన్నారు. హైదరాబాదులో పూర్తిగా ఇళ్లు దెబ్బ తిన్న వారు ఎవరైతే ఉన్నారో వారికి 5 లీటర్ల కిరోసిన్ అదనంగా ఇస్తారని కూడా తెలియజేస్తున్నాను. ఇది కాకుండా ఈ రోజు ఇంకో విషయం కూడా చెప్పారు. నేను చాలా స్పష్టంగా ఈ సభద్వారా అధికారులకు కానీ ఎవరికి కానీ తెలియజేస్తున్నాను. ఎవరైతే నాలాస్ అన్నీ మూసి రివర్ కానీ హుస్సేన్‌సాగర్ కానీ మట్టి ఫిలప్ చేయడానికి కానీ, ఇళ్లు కట్టడానికి కానీ లేనిపోని ప్రయత్నం చేస్తున్నారో, ఇల్లీగల్‌గా చేస్తున్నారో, వారిని అందరినీ హెచ్చరిస్తున్నాను. మళ్లీ అధికార యంత్రాంగానికి కూడా చెబుతున్నాను. ఎవరైనా సరే ఇళ్లు కడితే మళ్లీ పూడిక తీసి పూడ్చి లెవల్ చేస్తే మాత్రం చాలా కఠినంగా చర్యలు ఉంటాయి. అందుకని కమిటీ వేస్తున్నాము. ఆ కమిటీలో చాలా స్పష్టంగా చెప్పబోతున్నాము. ఆ ఏరియా ప్రొహిబిటెడ్ ఏరియా. కాబట్టి ఎవరు ఆక్యుపై చేసినా, ల్యాండ్ రిజిస్టర్ చేసినా, అనుమతించినా చాలా కఠినమైన చర్య ఉంటుంది. ఒక ప్రొహిబిటరీ బుక్ తయారు చేసి అందులో ఇవన్నీ కూడా పెడుతున్నాము. ఇమీడియట్‌గా మునిసిపల్ కార్పొరేషన్, హైదరాబాదు కలక్టర్‌కి ప్రత్యేకంగా ఆర్డర్సు ఇస్తున్నాము. ఎవరూ కూడా అక్కడ కట్టడానికి వీలు లేదు. ఎంక్వయిరి అయిపోయేవరకు ఏదైతే ఎన్యూమరేషన్ పూర్తి చేస్తున్నాము కాబట్టి ఈ కమిటీ రిపోర్టు ఇచ్చేవరకు ఎవరూ కట్టకూడదని కోరుతున్నాను. ఈ విధంగా చేసిన వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు మీరు కూడా ఇన్‌ఫర్మేషన్ తీసుకు రండి. తప్పకుండా యాక్షన్ తీసకుంటామని మీ అందరికీ తెలియజేసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- ఎక్కడైతే వెంటిలేషన్ కొరకు కానాలు నిర్మాణం చేశారో వాటిని ఆక్యుపై చేశారు, కబ్జా చేశారు అని ఇంతకు ముందు చెప్పిన తరువాత మేము కూలగొడతామని చెప్పిన తరువాత అధికారులు కూలగొట్టకుండా కూలగొట్టామని చెప్పి వాపస్ వచ్చారు. ఆరోజు నేను అసెంబ్లీలో లేను. మీరు సిద్ధంగా ఉంటే ఇప్పుడు అసెంబ్లీ అయిపోయిన తరువాత నేను

అక్కడికి తీసుకువెళతాను. కానాలు క్లియర్ చేశారా, లేదా అని నేను ఇప్పుడే ప్రూవ్ చేస్తాను. మన ఆఫీసర్స్ మిస్‌లీడ్ చేస్తున్నారు. కాబట్టి ఆఫీసర్స్ సమాచారం నమ్మవద్దు. మీరు వేరే ఏజెన్సీ పెట్టి ఎక్కడెక్కడైతే కానాలలో ఇళ్లు కట్టుకుని ఉన్నారో, కబ్జా చేశారో వాటిని క్లియర్ చేయడంలో విచక్ష లేకుండా చేయాలి. ఆఫీసర్స్ చెప్పారు కదా అని యాజిటీజ్‌గా యాక్సెప్ట్ చేస్తే హౌస్‌ను మిస్‌లీడ్ చేసినట్లు అవుతుంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఇంద్రసేనా రెడ్డి గారూ, మీ అందరి ముందూ ఈ రిపోర్టు పెట్టడం చర్చించడం, ప్రజలలో చర్చించడం ఇవన్నీ చేసిన తరువాతనే ఇంప్లిమెంట్ చేద్దాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- మేము వారం రోజుల క్రింద చెప్పినా కూడా క్లియర్ చేయలేదు. అది ఇంకా ఇప్పటికి కూడా అట్లాగే ఉంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రెండు రోజుల ముందు చెప్పిన మాట వాస్తవం. అసెంబ్లీలో బిజీగా ఉన్నందున నేను కాన్సన్‌ట్రేట్ చేయలేకపోయాను. ఈ రోజు నుంచీ దీనిపైన కాన్సన్‌ట్రేట్ చేస్తాను. అవసరం అయితే సిటీ ఎమ్.ఎల్.ఏ లను పిలవమని రెవిన్యూ మినిస్టరు గారికి చెబుతాను. మీ ఐడియాస్ ఇవ్వండి.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి:- నేను ఇప్పుడే చూపిస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- ఐ యామ్ వెరీ హేపీ. మీరు సహకరించి చేశారు. ధన్యవాదాలు. తప్పకుండా మీ సూచనలు తీసుకుంటాము. ఏదైతే మీరు ఐడియాస్ ఇచ్చారో దాని ప్రకారం పోదాము. వదిలిపెట్టే పరిస్థితి లేదు. చాలా ఫర్మ్‌గా ఉంటాము అని మరొకసారి తెలియజేసుకుంటున్నాను. 9 మునిసిపాలిటీలలో ఇక్కడ కూడా నాలలో నీళ్లు పోవడం లేదని ప్రదలు చెప్పారు. ఎక్కడా కూడా చెరువుల నుంచీ క్రిందకునీళ్లు పోవడం కానీ ఇవన్నీ చాలా ఉన్నాయి. ఇవన్నీ చాలా క్లియర్‌కట్‌గా ప్రొహిబిటరీ బుక్‌లో పెట్టి క్లియర్‌గా యాక్షన్ తీసుకుంటాము అని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను.

రామసుబ్బారెడ్డి గారు కుందూరు రివర్‌లో పెదముడియం, చిన ముడియం విలేజెస్ చాలా బాగా దెబ్బతిన్నాయని 3, 4 విలేజెస్ రీహేబిలిటేషన్ కావాలని చెప్పడం జరిగింది. అది కూడా నేను అధికారులకు నేను ఆదేశాలు ఇస్తాను. నరేంద్ర గారు పొన్నూరు, బాపట్ల, తెనాలి నల్లమడ డ్రైన్ అంతా దెబ్బ తింది అన్నారు. ప్రకాశంలో కూడా రామారావు చెప్పిన దాని వల్ల చీరాల, పరుచూరు దెబ్బ తిన్నాయని చెప్పారు. వాటిని ఏ విధంగా చేయాలో, ఎంత వాటర్ వస్తుందో, వాటర్ ఏ విధంగా డిస్‌ఛార్జ్ చేయాలో ఆలోచన చేస్తామని తెలియజేసుకుంటున్నాను. లక్ష్మణ్ గారు ఒక ప్రశ్న అడిగారు. లక్ష రూపాయలు ఇస్తామన్నారు. ఏ విధంగా అన్నారు. పి.ఎమ్ రిలీఫ్ నుంచి రు.50 వేలు వస్తుంది. రెండూ కలిపి ఇస్తున్నారా అని అడిగారు. ఇక్కడ అందరి స్పష్టత కోసం తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో అందరికి తెలియచెప్పడం కోసం చెబుతున్నాను. ఈరోజు ఏదైతే లక్ష రుపాయలు ఇస్తున్నామో ఈ లక్షా ఆపద్బంధు నుంచి బిపిఎల్ క్రింద ఉండే ప్రతి ఒక్కరికీ ఎలిజిబిలిటీ ఉంటే ఆ విధంగా వారికి లక్ష రూపాయలు వస్తుంది. అదే విధంగా పి.ఎమ్ రిలీఫ్ నుంచి రు. 50 వేలు అదనంగా ఇస్తున్నామని తెలియజేస్తున్నాను. అంటే బిపిఎల్ లో ఉండే వారికి లక్షా ప్లస్ రు.50 వేలు అంటే రు. 1.50 లక్షలు వస్తుందని తెలియజేసుకుంటున్నాను. అదే మాదిరిగా ఎ.పి.ఎల్ లో ఉంటే పి.ఎమ్ రిలీఫ్ నుంచీ రు.50 వేలు, సి.ఎమ్ రిలీఫ్ నుంచీ రు.50 వేలు వారికి లక్ష రూపాయలు ఇస్తున్నాము.

మ. 1-40

చిన్న పిల్లలు వున్న వారికి కూడా రు. 50 వేలు ఇస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. ఆ విధంగా మొత్తం కుటుంబంలో ఎంత మంది వుంటే అందరికి ఎలిజిబుల్ వుంటుంది. ఎంత మంది చనిపోతే అంతమందికి ఇస్తున్నాము. అదే మాదిరిగా ఇంకా కొంత మంది సభ్యులు మాట్లాడుతూ ఇన్‌పుట్స్ సబ్సిడీ గురించి చెప్పారు. పంటలు నష్టపోయిన వారికి కొంతవరకు అదనంగా ఆర్థిక సహాయం చేయగలిగితే వారు పంటలను రివైవ్ చేసుకుంటారని చెప్పడం జరిగింది. దీని పైన కూడా ప్రభుత్వం ఆలోచన చేసింది. పంటలు పూర్తిగా నష్టపోయిన వారు వేరే పంటలు వేసుకోవడం కోసం కొంతవరకు వారికి ఎరువులు ఇవన్నీ ఇస్తే అదనంగా కొంతవరకు పంట వచ్చే అవకాశం వుంటుంది. ఆ విధంగా అన్ని పంటలకు ఒకే స్ట్రాటజీ గాకుండా అనేక పంటలు పూర్తిగా నష్టపోయిన రెండవ పంటకు ఆర్థిక సహాయం చేసి, కొంతవరకు ఇన్‌పుట్స్ ఇవ్వగలిగితే రివైవ్ చేసుకుంటారు.అవన్నీ వర్క్అవుట్ చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. అదే మాదిరిగా వెస్ట్ గోదావరి జిల్లా విషయం ఎ.వి. సత్యనారాయణ మాట్లాడుతూ స్కూల్ బిల్డింగ్స్ కానీ, వెటర్నరీ సెంటర్స్ కానీ కూలిపోయాయని, మున్సిపాలిటీ దగ్గర డబ్బులు లేవు కాబట్టి చేయలేకపోయామని, అవి కూడా చేయాలని అన్నారు. రెండవ విషయం ఆర్ అండ్ బి రోడ్లు పూర్తిగా డ్యామేజ్ అయ్యాయని దానికి డబ్బులు కావాలని అడిగారు. రాష్ట్రంలో మొత్తం 4, 5 సంవత్సరాలుగా ఆర్ అండ్ బి రోడ్లు బాగా అభివృద్ధి చేశాము. కానీ ఈ సంవత్సరం అధిక వర్షాల వలన పూర్తిగా దెబ్బతినే పరిస్థితి వచ్చింది. అందుచేత భారీ ఎత్తున ఈ కార్యక్రమాలు చేపట్టడానికి ముందుకు పోతున్నామని తెలియజేసుకుంటున్నాను. చీరాలలో డ్రైనేజ్‌కి ఫ్లడ్ ప్రొటెక్షన్ వాల్స్ లేవని, డ్రైనేజ్ సిస్టం కోసం ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు ఇచ్చిందని, దానిపైన చర్యలు తీసుకోమని కోరారు. అది కూడా ఆలోచిస్తున్నామని తెలియజేసుకుంటున్నాను.

సుద్దాల దేవయ్యగారు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో రోడ్లు పూర్తిగా కొట్టుకుపోయాయని, ఇంకా ఎక్కువ డబ్బులు కావాలని కోరారు. అదే మాదిరిగా పార్థసారధిరెడ్డిగారు పాణ్యం నియోజక వర్గంలో చాలా గ్రామాలు దెబ్బతిన్నాయని, ఈ రోజు ఆపద్భందువు నుంచి డిలే అవుతున్నదని, ఇమీడియట్‌గా డబ్బులు ఇప్పించాలని అన్నారు. ముందు అడ్వాన్స్ ఇచ్చి తరువాత ఆపద్బంధువు ద్వారా వచ్చే డబ్బులలో గవర్నమెంట్ రికవరీ చేసుకుంటామని తెలియజేసుకుంటున్నాను. శ్రీమతి శోభా నాగిరెడ్డిగారు , రఘురామిరెడ్డి గారు కె.సి.కెనాల్‌కు బ్రీచెస్ వచ్చాయి, ఇప్పుడు రెండవ పంట వేసుకోవాలి, ఈ బ్రీచెస్ పని ఆలస్యం అయితే పంట అంతా పోతుందని వారు చెప్పారు. నేను ఇప్పుడే మంత్రిగారికి, సెక్రటరీగారికి చెబుతాను. 10 రోజుల నుంచి 12 రోజుల లోపల మాగ్జిమం 12 రోజుల లోపల ఈ బ్రీచెస్ అన్నీ క్లోజ్ చేయమని ఆదేశాలు ఇస్తాము. తప్పకుండా అవుతాయని ఆశిస్తున్నాను. అదే మాదిరిగా శ్రీమతి శోభానాగిరెడ్డిగారు ఒక మంచి సూచన ఇచ్చారు. ఈ ఇచ్చిన డబ్బులను ఎక్కడెక్కడ ఏ, ఏ పనులకు ఖర్చు పెడుతున్నారు, అనే విషయాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని, పేపర్లలో కానీ, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా కానీ తెలియజేస్తే సద్వినియోగం అయ్యే అవకాశాలు వుంటాయని చెప్పారు. అది కూడా పరిశీలన చేస్తున్నాము. ఆ విధంగా కలెక్టర్లందరికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి , ఎంత డబ్బులు వచ్చింది, దేని, దేనికి ఖర్చు పెట్టారనేది వారు పబ్లిసిటీ ఇస్తారని తెలియజేసుకుంటున్నాను.

శ్రీనివాసయాదవ్‌గారు మాట్లాడుతూ వారి ఏరియాలో చాలా వరకు నష్టాలు వచ్చాయని రాబోయే రోజులలో ఒక పథకం ప్రకారం యాక్షన్ ప్లాన్ తయారు చేస్తే నష్టాలు తగ్గే అవకాశాలు వున్నాయని చెప్పడం జరిగింది. వారుఅందరు శాసన సభ్యులకు అప్పీల్ చేస్తూ హైదరాబాదులో వుండే చెరువులను కానీ, నాళాలపైన కానీ వుండే ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్‌ను తొలగించడం కోసం అందరు సహకరించాలని అన్నారు. వారు కూడా సహకరిస్తామని చెప్పారు. హైదరాబాద్‌లోనే కాదు ఇంకా అనేక ప్రాంతాలలో కూడా ఇల్లీగల్ కన్‌స్ట్రక్షన్స్ విషయం చూడవలసిన అవసరం వున్నది. మొత్తం రోడ్లన్నీ కూడా ఒక ఉద్యమస్ఫూర్తితో వెడల్పు చేశాము. అదే మాదిరిగా ఎన్‌క్రోచ్‌మెంట్స్ క్లియర్ చేయవలసిన అవసరం వున్నది .దానికి అందరు సహకరించాలని కోరుతున్నాను. కొన్ని రేషన్‌షాపులలోరైస్ అవేలబులిటీ లేదని అన్నారు. ఈ రోజే అక్కడ అందుబాటులో పెడతామని తెలియజేసుకుంటున్నాను.

కొత్తగూడెం శాసన సభ్యులు మాట్లాడుతూ బ్రీచెస్ ఎక్కువగా వున్నాయని , డబ్బులు లేకుండా జె.ఆర్.వై. ఫండ్స్ నుంచి చేయమన్నారని చెప్పారు. ఆ విధంగా గాకుండా తగిన నిధులు ప్రొవైడ్ చేసి ఆ పనులు పూర్తి చేయమని చెప్పాము. నేను ఈ రోజే భద్రాచలం వెడుతున్నాను. ఇప్పుడు పది కోట్ల రూపాయలు ఖమ్మ జిల్లాకు ఇచ్చాము. ఈ డబ్బులు ఖర్చు పెడతారని తెలియజేసుకుంటున్నాను.

కూచినపూడి శాసన సభ్యులు రమణగారు వారి నియోజక వర్గం అంతా నీరు ఎక్కువగా వస్తున్నది కాబట్టి ఎన్నో ఇబ్బందులు వున్నాయని చెప్పడం జరిగింది. వెంకట్రామిరెడ్డిగారు మాట్లాడుతూ వాలంటరీ ఆర్గనైజేషన్ ఇన్వాల్వ్ చేయమని, అదే విధంగా కరీంనగర్ జిల్లాకు ఎక్కువ డబ్బులు కావాలని కోరడం జరిగింది. ఈరోజు రాష్ట్రంలో వరదల వలన జరిగిన నష్టాన్ని ఇంటర్‌నెట్‌లో పెట్టాము. ప్రపంచంలో ఎవరన్నా డబ్బులు డొనేట్ చేయాలన్నా, ఏ విధంగా చేయాలనే ప్రొసీజర్ అంతా పెట్టాము. వాలంటరీ ఆర్గనైజర్స్ కానీ, ఎన్.జి.ఓ.లు అప్రోచ్ అవుతున్నారు. ఎవరన్నా విల్లింగ్‌గా రాగలిగితే వారిని కూడా ముందుకు రమ్మంటున్నాము. నిన్న రెడ్ క్రాస్ వారు వచ్చారు . డి.ఎఫ్.ఆర్.డి కూడా ముందుకు వచ్చింది. హైదరాబాద్‌లో పునరావాసం కోసం, ఇలా వేరియస్ యాక్టివిటీస్ చేయడం కోసం ముందుకు రావడం జరిగింది. ఒక ప్రాజెక్టురిపోర్టు కూడా తయారు చేస్తున్నాము.

అదే మాదిరిగా సజ్జాద్‌గారు మాట్లాడుతూ వాటర్ స్టాగ్నేషన్ వున్నదని అన్నారు. పర్మనెంట్ మెజర్స్ తీసుకోవలసిన అవసరం వున్నదని , నష్టపోయిన వారికి ఇచ్చిన ఆర్థిక సహాయమే గాకుండా రుణాలు ఇప్పిస్తే బాగుంటుందని , అదే మాదిరిగా కొన్ని నాలాలను మిలిటరీ వాళ్లు క్లోజ్ చేసినందున వారితో మీటింగు పెడితే ఈ సమస్యకు పరిష్కారం వుంటుంది. దుర్గమ్మ చెరువుకు కూడా డ్యామేజ్ జరిగింది. చెరువులను, నాలాలను కబ్జా చేసి దేవాలయాలు లేకపోతే మసీదులు కడుతున్నారు. ఈ రోజు అందరు ఆలోచించవలసిన రెండు, మూడు ఇష్యూలు వున్నాయి. హుస్సేన్‌సాగర్ నుంచి నీరు క్రిందకు పోతున్నది. మన పెద్దవాళ్లు అన్నీ ఆలోచించే బ్రహ్మాండంగా 24 గంటలు 24 సెంటీమీటర్ల వర్షం పడినా ఆ నీరు పోవడానికి వెంట్స్ కట్టారు. ఆ రోజు అధికారులను పంపించాను. నేను కూడా పర్సనల్‌గా వెళ్లాను. ఆ నీరు బయటికి పోవడానికి వీలు లేకుండా రెండు వెంట్స్ పూర్తిగా క్లోజ్ చేసి ఇళ్లు, షాపులు కట్టుకున్నారు. ప్రక్కన చిన్న మసీదు కట్టారు. అదే మాదిరిగా హుస్సేన్ సాగర్ నుంచి పైకి పోతే మంచి నీరు వచ్చే ప్రాంతంలో దేవాలయం కట్టారు. దీనితో నీరంతా ఇళ్లలోకి వచ్చింది. కావాలంటే వేరే ప్రదేశాలలో దేవాలయాలను, మసీదులను కట్టుకోమన్నాము. నీరు వచ్చే ప్రాంతాలలో కడితే మాత్రం ఇళ్లన్నీ మునిగిపోతాయి. ఈ విషయంలో దయచేసి అందరు సహకరించవలసినదిగా కోరుతున్నాను. దుర్గమ్మ చెరువు బ్రీచ్ అయింది. దాని కోసం 500 మంది పని చేస్తున్నారు

బ్రహ్మయ్యగారు మాట్లాడుతూ కుందు నదికి వరద వచ్చినందున సోమశిల ప్రాజెక్టుకు ప్రాబ్లం వచ్చిందని , సోమశిలలో నీరు పోలేక పోతున్నదని అన్నారు. అదే మాదిరిగా చంద్రమోహన్‌రెడ్డిగారు కూడా చెప్పారు. సోమశిల 78 టిఎంసి ఒకెపాసిటీ వున్నది. కండలేరు 68 టిఎంసి కెపాసిటీ వున్నది. అదే మాదిరిగా ఈ రోజు 33 టిఎంసి మాత్రమే సోమశిలలో పెట్టగలిగాము. 15 టిఎంసి నీరు మాత్రం కండలేరులో పెట్టగలుగుతున్నాము.డబ్బులు ఖర్చు పెట్టి మొత్తంగా అక్కడున్న వారికి పునరావాసం కానీ, రోడ్స్ కానీ వేయగలిగితే మంచిది. 93 టిఎంసి నీటిని కూడా అదనంగా పెట్టుకునే అవకాశం వుంటుంది. ఈ సంవత్సరం రెండు లక్షల క్యూసెక్స్ అంటే 20 టిఎంసి నీరు ఒక్క రోజులో పోయింది. దీని వలన క్రింద వున్న గ్రామాలకు ముంపు వచ్చింది.పెన్నా నది వలన కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది. కండలేరు ప్రాజెక్టుకు ఖర్చు పెట్టడానికి నాబార్డునుంచి రూ.14కోట్లు అడిగాము, ఇమ్మీడియేట్‌గా వస్తుంది, ఎబిఐపి నుంచి కూడా డబ్బులు వచ్చాయి. ఆ డబ్బులు ఖర్చుపెట్టి ల్యాండ్ అక్విజిషన్ కంప్లీట్ చేయగలిగితే చాలావరకు సమస్య పరిష్కారం అవుతుందని తెలియజేసుకుంటున్నాను. బ్రహ్మయ్య గారు ఇంకా కొన్ని సమస్యల గురించి మాట్లాడుతూ, కాంటూరు ఫిక్షేషన్‌లో కొన్ని ఇబ్బందులు వచ్చాయని చెప్పారు. దాని వల్ల కూడా కొన్ని సమస్యలు

వస్తున్నాయి. ఇపుడు ముంపు వచ్చిందని చెబుతున్నారు. అవన్నీ రీఎక్జామిన్ చేయమని చెప్పాము, కంప్లీట్ చేయడానికి ప్రయత్నం చేస్తాం . ఒంటిమిట్ట దగ్గర సిపిడబ్ల్యు మంచినీటి రిజర్వాయర్ పెన్నా నదిలో మునిగిపోయిందని, దాని వల్ల 38 గ్రామాలు ఇబ్బందులకు గురయ్యాయని చెప్పారు. అదే మాదిరిగా ఓబులవారిపల్లెలో 11 కిలోమీటర్ల రోడ్డు నీటిలో కొట్టుకపోయిందని, ఆవిధంగా 18 గ్రామాలకు రోడ్లు లేకుండా పోయాయని చెప్పారు, వీటిని పరిశీలిస్తున్నాం, ఇమ్మీడియేట్‌గా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేసుకుంటున్నాను.

మ.1.50

బాబూ మోహన్‌గారు మాట్లాడుతూ సింగూరు రిజర్వాయర్‌లో నీరు రావడం వల్ల సబ్‌మెర్షన్ వచ్చిందని, అందువల్ల ల్యాండ్ కాంపెన్‌జేషన్ యివ్వాలనీ కోరారు. ఇది మంచి సమయం . ఎక్కడెక్కడ సబ్‌మెర్షన్స్ వచ్చాయో, అక్కడంతా ఫుల్ రిజర్వాయర్ లెవెల్ పెట్టాము కాబట్టి ఒక స్పష్టమైన అవగాహన వస్తుంది. అటువంటి ప్లేసెస్ తీసుకొని ల్యాండ్ ఆక్విజిషన్ కాంపెన్‌జేషన్ పే చేస్తామనే విషయం తెలియజేసుకుంటున్నాను. దుర్గాప్రసాద్ గారు మాట్లాడుతూ స్వర్ణముఖి నదిలో ఫ్లడ్ బ్యాంక్ కావాలని కోరారు. దయాకరరెడ్డి, ఉమామహేశ్వరరావు ఇరిగేషన్ ప్రాజెక్టు కావాలని కోరారు. కొంతమంది సజెషన్స్ యిచ్చారు. ఏవయితే ట్యాంక్స్ వున్నాయో, ఆ ట్యాంక్స్ అన్నింటికి సంబంధించి యఫ్‌టియల్‌లో ఆక్వా కల్చర్ చేస్తున్నందున లేనిపోని బ్లాకేజెస్ వస్తున్నాయని చెప్పారు . వాటికి సంబంధించి చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను. గురజాల ఎంఎల్‌ఏ ఇంకా కొందరు మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో విపరీతంగా వర్షాలు వచ్చినట్లుగా చెప్పారు. అక్కడ చిన్న చిన్న కల్‌వర్ట్స్ వున్నాయి . ఒకేసారి వాగులు పొంగడంవల్ల నీరు విపరీతంగా రావడం, ఎంత నీరు ప్రవహిస్తోందో తెలియక వాహనదారులు దాటడం వల్ల వారి వాహనాలు కొట్టుకు పోయే పరిస్థితి రావడం జరిగినట్లు చెప్పారు. నాగులేరు నుండి, నల్లమడ నుండి వచ్చే నీటి వల్ల ఈ ప్రమాదాలకు గురి కావడం జరిగింది. హైదరాబాదులో 24 సెంటీమీటర్ల వర్షం కురవగా గుంటూరు, పల్నాడు ఏరియాల్లో ఒకేరోజు 24 గంటల నుండి 36 గంటల కాలంలో 29 నుండి 36 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. నంద్యాలలో 50 సెంటీమీటర్ల వర్షపాతం 48 గంటల్లో నమోదయింది. కృష్ణారెడ్డిగారు, నారాయణ్‌ఖేడ్ ఎంఎల్‌ఏ మాట్లాడుతూ తమకు ఎక్కువ డబ్బు కావాలని, చాలా ట్యాంకు్లు బ్రీచ్ అయినాయని, ట్యాంక్స్‌కు సంబంధించి ఎస్టిమేషన్స్ చేయాలని అన్నారు. గండ్లు పడిన వాటికి రింగ్ బండ్స్ వేసి రిపెయిర్స్ యిప్పుడు చేయడమా లేక రెండు, మూడు నెలల కాలంలో ఎస్టిమేట్స్ వేసుకొని , అవసరమయితే టెండర్స్ పిలిచి వచ్చే జనవరిలో వర్క్ ఎన్‌ట్రస్ట్ చేయడమా అనేది ఆలోచిస్తున్నాము. జనవరిలో వర్క్ ఎన్‌ట్రస్ట్ చేస్తే రాబోయే వర్షాకాలం లోపల పనులు పూర్తవుతాయనే ఆలోచన చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. గోపాల్ గారు సూర్యాపేట్ నియోజకవర్గం, శ్రీనివాసులు గారు మిర్యాలగూడా నియోజకవర్గం గురించి మాట్లాడారు. మిర్యాలగూడా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ తనుది పెద్ద నియోజకవర్గం కనుక ఎక్కువ డబ్బు కేటాయించాలని కోరారు. కాన్‌స్టిట్యుయెన్సీని బట్టి కాకుండా జరిగిన నష్టాన్ని బట్టి ఏమేమి చేయాలో చేస్తున్నాము. నల్గొండకు రు. 8 కోట్లు యిచ్చాము. సూర్యాపేట, మిర్యాలగూడా ఎక్కువ డ్యామేజ్ అయినందున ఆ రకంగా ఎక్కువ యిచ్చామని తెలియజేసుకుంటున్నాను. తుంగతుర్తి ఎంఎల్‌ఏ వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ 13 మంది చనిపోతే 11 మంది చనిపోయినట్లు గా చెప్పామని అన్నారు. దాన్ని కరెక్టు చేసుకోవలసిందిగా కోరుతున్నాను. రఘురాంరెడ్డిగారు కెసి కెనాల్ బ్రీచెస్ గురించి , పవర్ రిస్టోరేషన్ గురించి, పిడబ్ల్యుయస్ స్కీమ్స్ గురించి మాట్లాడారు. వీలైనంత త్వరలో కంప్లీట్ చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు యిస్తాను. శ్రీరామభద్రయ్య గారు చెరువులు, కుంటలు తెగిపోయాయని, రోడ్లు పాడయ్యాయని, వాటన్నింటినీ పూర్తి చేయవలసిందిగా కోరారు. వీటన్నింటికి సంబంధించి కలెక్టర్స్‌కు ఆదేశాలు యిస్తాము. కంప్లీట్ చేయడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేసుకుంటున్నాను. రఘువీరారెడ్డి గారు మాట్లాడుతూ రెండు స్టేట్‌మెంట్స్ యిచ్చానని అన్నారు. ఎంతమందికి ఫుడ్ ప్యాకెట్స్ యిచ్చిందీ తెలుపవలసిందిగా వారు కోరారు. రాష్ట్రం అంతటా ఎయిర్ లిఫ్ట్ చేసి యిచ్చిన ఫుడ్ ప్యాకెట్స్ 19754 అని చెప్పాము. ఈరోజు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను 30 వేలు ఇందిరా ఆవాస్ యోజన క్రింద ఇళ్లు కావాలని అడిగాము. అవి వస్తే యివ్వడానికి అవకాశం వుంటుంధని తెలియజేసుకుంటున్నాను. అంతే కాకుండా ఇంతకుమునుపు డ్రౌట్ కోసం రు. 77 కోట్లు మార్చ్‌లో రావడం జరిగింది. మనం రు. 388 కోట్లు ఖర్చు చేశాము. ఈ

సంవత్సరం కూడా లిబరల్‌గా యివ్వండని అడిగాము. మనం డబ్బు వచ్చేవరకు వెయిట్ చేయకుండా పనులు చేపట్టి ముందుకు పోతున్నామని తెలియజేసుకుంటున్నాను.

చనిపోయిన షీప్, పశువులకు సంబంధించి యిన్సూరెన్స్ వుంటే యిన్సూరెన్స్ క్లెయిమ్ చేస్తున్నాము. ఇన్సూరెన్సు లేకపోతే సబ్సిడీ కానీ, డిఆర్‌డిఏ క్రింద లోన్ కానీ యిప్పించి రిహాబిలిటేట్ చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. సభ్యులు అడిగిన విషయాలు పేరుపేరునా చెప్పాను. మీ నియోజకవర్గాలకు సమాచారం కావలసిన అవసరం వుంది. ప్రభుత్వం చేసే పనులు చెప్పడమే కాకుండా , మీరు చెప్పిన విషయాలకు సంబంధించి జిల్లా అడ్మినిస్ట్రేషన్‌కు సమాచారం పాస్ ఆన్ చేయడానికి కూడా అవకాశం వుంటుందని అన్నీ చెప్పడం జరిగింది. మీరు మీమీ నియోజకవర్గాల్లో మూడు రోజులు వుంటున్నారు. ఆ మూడు రోజులుతిరిగి వఅదనంగా సమాచారం యివ్వగలుగుతే వీటన్నింటిని బేస్ చేసుకొని ఏవిధంగా సమర్థవంతంగా వరదలను ఎదుర్కోగలమో ఆలోచించి ఆ విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేసుకుంటున్నాను. ఈఅవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. సి. దివాకరరెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు వరద ప్రాంతాలను గురించి మాట్లాడారు. అనంతపురం జిల్లాకు వరద రాలేదు కానీ డ్యామేజెస్ చాలా జరిగాయి . వాటిని రెస్టోర్ చేయవలసిన అవసరం వుంది. ఇటువంటి జిల్లాలకు వెంటనే అదనంగా సహాయం చేస్తారా? హెవీ రెయిన్స్ వల్ల రోడ్స్, కమ్యూనికేషన్స్ బాగా దెబ్బతిన్నాయి. చాలా ప్రాంతాలకు మోటరబుల్ కాని పరిస్థితి వుంది. ఇప్పుడు యిచ్చిన సహాయంతోబాటు వాటికి కూడా కొంత సహాయం చేస్తారా?

శ్రీ డి. నాగేందర్: మేడం స్పీకర్, మేము ముఖ్యమంత్రిగారికి చాలా వేల్యుబుల్ సజషన్స్ యిచ్చాము. ఫ్లడ్స్‌ను నేషనల్ కెలామిటీగా గుర్తించడానికి అందరం కలిసి ఆలోచిద్దామని చెప్పాను. ఇక వారి యిష్టం . ఫుడ్ ప్యాకెట్స్ గురించి ముఖ్యమంత్రిగారు విశదంగా చెప్పారు. ఆర్ అండ్ బి మంత్రిగారి ఏరియా అయిన మారుతి నగర్‌లో ఇంతవరకు రిలీఫ్ మెజర్స్ ప్రాపర్‌గా తీసుకోలేదు. నా నియోజకవర్గంలోని సీతారాంబాగ్‌లో యిద్దరు చిన్నపిల్లలు చనిపోతే యింతవరకు ఎటువంటిసహాయం చేయలేదు. మొదటినుండి కూడా అనేక పర్యాయాలు రెయిజ్ చేశాము. హైదరాబాదు సిటీ లోని డ్రైన్స్, పైప్‌లైన్స్ చాలా అధ్వాన్నంగా వున్నాయి. నిజాం కాలంలో వేసినవి వున్నందున మార్చవలసిందిగా చాలా పర్యాయాలు చెప్పాము. సిల్ట్ పేరుతో గత సంవత్సరం మునిసిపల్ కార్పొరేషన్ వారు రు. 6 లక్షలు ఖర్చు చేశారు. తీసిన సిల్ట్ అక్కడే వేస్తారు. వర్షం వస్తే సిల్ట్ అదే డ్రైన్స్‌లోకి పోతుంది. జంటనగరాలకు వర్షం వస్తే హైదరాబాదులో వున్న ఆల్ రోడ్స్ క్లోజ్ అవుతాయి. సెక్రటేరియట్ ముందు ఎల్‌ఐసి రోడ్డు మూసుకుపోతుంది. ప్రతిసారి ఈ సమస్యలు రిపీట్ అవుతూ వుంటాయి.

డా. ఆర్. రవీంద్రనాథ రెడ్డి: అధ్యక్షా, ఫ్లడ్ ఎఫెక్టెడ్ జిల్లాల వారు రిపోర్టులు యిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు స్పందిస్తున్నారు. తుఫాను రెసిడ్యూ వల్ల ఎఫెక్ట్ అయింది, వర్షాల వల్ల పూర్తిగా ఎఫెక్ట్ అయింది మహబూబ్‌నగర్ జిల్లాలోని అలంపూర్ తాలూకా. ఎడతెగని వానల వల్ల చాలా ఎఫెక్ట్ అయింది. కర్నూల్ జిల్లా మేఘాల వల్ల కూడా మాకు వర్షాలు పడుతూవుంటాయి. ఈమధ్య మూడు రోజులుగా పడ్డ వర్షాల వల్ల చాలా ట్రాన్స్‌ఫార్మర్లు కాలి పనికిరాకుండా పోయాయి. రోడ్స్ పనికిరాకుండా పోయాయి. కత్తెర పంట వేసుకున్న వారికి పంట నష్టం జరిగింది . కత్తెర పంట అంటే మూడవ పంట . తడిసిన ధాన్యం కొనడానికి ఎవరూ సిద్ధంగా లేనందున ప్రభుత్వం తరఫున ధాన్యం కొనుగోలు కొరకు చ ర్యలు తీసుకుంటారా? నేషనల్ కెలామిటీగా మార్చడం కోసం యిప్పుడున్న నార్మ్స్ మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా? డ్రౌట్ వర్క్స్ కంప్లీట్ చేశాము. కానీ డ్రౌట్ ఫండ్స్ కొన్ని జిల్లాలకు రిలీజ్ కాలేదు . పేమెంట్స్ జరగలేదు. డ్రౌట్ పనులు పూర్తి కాకుండా, పేమెంట్స్ పూర్తి కాకుండా , వరదలు, తుఫానులు వచ్చి నష్టం రావడం జరిగింది. వాటి విషయంలో ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పాలి.

جناب سید سجاد- جناب اسپیکر صاحبہ میں آپ کے ذریعہ چیف منسٹر صاحب کی توجہہ مبذول کروانا چاہتا ہوں کہ میرے حلقہ میں غریب کاروباری لوگ رہتے ہیں- ان لوگوں کو بھی کافی نقصان ہوا ہے- اسلئے میں چیف منسٹر صاحب سے خواہش کرتا ہوں 10, 10 ہزار روپیئے مائنارٹیز کارپوریشن سے لون دلائیں تاکہ وہ لوگ اپنا دھندا و کاروبار کر لے سکیں- میرے حلقہ کو فلڈ (Flood) سے متاثرہ علاقہ قرار دیا جائے- میرے حلقہ میں روڈس (Roads) اور ڈرینج سسٹم بالکل خراب ہو گیا- دوسرے کہ سپٹمبر کے مہینہ میں زیادہ تباہی آتی ہے- اسلئے Precaution کے طور پر کام کرنا ہوگا- میں چیف منسٹر صاحب سے خواہش کرتا ہوں شہر حیدرآباد کے ایم -ایل -ایز کی ایک میٹنگ طلب کریں تو بہتر ہوگا-

**మ.2.00**

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, పెద్దలు ముఖ్యమంత్రిగారు నన్ను నెగిటివ్‌గా ఆలోచించవద్దని అంటున్నారు. అయితే మరో ప్రక్క పత్రికలను మాత్రం పాజిటివ్‌గా ఆలోచించమని అంటున్నారు . దానికి ధన్యవాదాలు .

నేను ముఖ్యమంత్రిగారికి విన్నవించుకొనే ప్రధాన సమస్య ఏమిటంటే, మూసీ నదిని సుందర నందనవనంగా తయారుచేస్తామనే కార్యక్రమాన్ని ఆపు చేస్తారా? లేదా? ఎందుకంటే దానిని పూడ్చడం వల్ల వరద నీరు పారకుండా, ఇబ్బంది కల్గుతున్నది. మరొక విషయం ఏమిటంటే, ముషీరాబాద్ వద్ద అంబేద్కర్‌నగర్, సుభాష్ చంద్రబోసు నగర్, దామోదరం సంజీవయ్య నగర్, అరుంధతీనగర్, బాగ్ లింగంపల్లి దగ్గర శ్రీ సూర్యనగర్, ఫీవర్ హాస్పిటల్ దగ్గర రత్నానగర్, సత్యానగర్ వద్ద వరదల వల్ల చాల నష్టం వచ్చింది. సరే, సహాయక కార్యక్రమాల్లో తిన్న వాడికి, తిన్న పొట్టకు తెలుసు, తీసుకున్న వాడికి తెలుసు, దాని గురించి ఇప్పుడేమి మాట్లాడను. అయితే ఈ ఏరియాల్లో త్రాగే నీరు అంతా కలుషితమై చాల ఇబ్బందిగా ఉంది . దాని వల్ల చాల డిసీజేస్ స్ప్రెడ్ అవుతున్నాయి. దయచేసి వెంటనే స్టెప్స్ తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే అవన్నీ స్లమ్ ఏరియాలు అని మీకు బాగా తెలుసు. చివరగా, నల్గొండ జిల్లా నక్రె కల్ దగ్గర రోడ్లు అన్నీ బాగా పాడయ్యాయి ఈ వరదల వల్ల . కాబట్టి కనీసం బస్సులు తిరిగే రోడ్లను అయినా సరే మరమ్మతు చేయించడానికి అమౌంట్ రిలీజ్ చేయమని చెప్పి మీరు కలెక్టరుగారికి స్పెసిఫిక్‌గా డైరక్షన్స్ ఇవ్వండి. రోడ్లు చెడిపోయినందువల్ల ఇప్పటికే ఆర్.టి.సి. వాళ్లు బస్సులను తిప్పడం లేదు. దాని వల్ల ప్రయాణీకులకు చాల ఇబ్బంది కల్గుతున్నది.

శ్రీ ఎన్. ఆంజనేయులు: అధ్యక్షా, నిజామాబాద్ జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల 5 వేల ఎకరాల్లో పంట మునిగిపోయింది. అయిదు రోజులుగా 5 అడుగుల నీరు నిలబడిపోయింది. ప్రతి సంవత్సరం సింగూరు ప్రాజెక్టు నుండి నీటిని వదులుతుండటం వల్ల కూడ అక్కడి భూములు సబ్‌మర్జ్ అవుతున్నాయి. కాబట్టి అటువంటి భూముల్ని మీరు అక్వయిర్ చేసుకొంటారా? లేకపోతే, భూములు ముంపుకు గురి కాకుండా శాశ్వత నివారణ చర్యలు చేపడతారా?

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: ఏదైనా ఉంటే నాకు వ్రాసి పంపండి. నేను చూసుకొంటాను . ఇప్పటికే రెండు గంటలయింది . నేను ఇప్పటికే భద్రాచలం వెళ్లవలసి ఉంది. కాబట్టి దయచేసి నాకు పంపండి, నేను అటెండ్ అవుతాను.

డా.జి. చిన్నారెడ్డి(వనపర్తి): అధ్యక్షా, మొన్న కురిసిన వర్షాల వల్ల కోతకు వచ్చిన ధాన్యం మొలకలెత్తి, డిస్‌కలరేషన్ అయిపోయింది .దానిని ఎవరూ కొనడం లేదు. కాబట్టి సపోర్ట్ ప్రైజ్ ఏదైనా ఇస్తారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఇంతకు మునుపు దివాకర్‌రెడ్డిగారు మాట్లాడుతూ, అనంతపురం జిల్లా రోడ్ల గురించి చెప్పారు. ముందుగా ఫ్లడ్స్ వచ్చిన 16 జిల్లాల మీద కాన్‌సన్‌ట్రేషన్ చేస్తున్నాం . అట్లాగే కొన్ని జిల్లాల్లో ఎక్కడయితే భారీ వర్షాలు వల్ల రోడ్లు దెబ్బ తిన్నాయో వాటిని కూడ ప్రత్యేకంగా తీసుకొంటామని తెలియచేసుకొంటున్నాను. దివాకర్‌రెడ్డిగారు ,ఈ గవర్నమెంట్‌లో ఏ పనులు కావు అనుకొంటున్నారా?

శ్రీ జె.సి దివాకర్‌రెడ్డి: ముఖ్యమంత్రిగారు ...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: వినండి నేను చెప్పేది. అధ్యక్షా, 2 లక్షల టన్నుల వేరుశనగ విత్తనాలను కొని ఒక్క అనంతపురం జిల్లాకే ఇచ్చాం . దాని వల్ల ఈ సంవత్సరం అక్కడ బంపర్ క్రాప్ వచ్చింది. మన రాష్ట్రంలో దొరక్కపోతే పక్క రాష్ట్రాల నుండి కూడ ప్రొక్యూర్ చేసి ఇస్తే , కనీసం ధన్యవాదాలు కూ డ చెప్పకపోగా, 24 గంటలూ విమర్శలు తప్ప ఇంకొకటి లేదు.

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి: అధ్యక్షా, విమర్శ కాదు . మేము ఏదైన ప్రశ్న వేస్తే, ముఖ్యమంత్రిగారి నుండి పాజిటివ్‌గా ఆన్సర్ వస్తుందనే ఆశతోనే అడుగుతాం కాని మరొకటి కాదు . ఈవేళ మాకు వరదలు లేకపోయినా, వర్షాలు బాగా పడ్డాయి. పంటలు కూడ బాగా పండటానికి అవకాశం కల్గింది. దానితోపాటు మీరు కూడ కొంత సహకరించినందుకు మీకు థ్యాంక్స్ చెప్పుకొంటున్నాను. థ్యాంక్స్ చెప్పకూడదని కాదు . లాస్ట్ ఇయర్ పంట పూర్తిగా నాశనం అయిపోయింది. వాటిల్లో కనీసం కాయ కూడ లేని పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం ఏదీ చేయలేదని అనను . ప్రభుత్వం కూడ సహాయం చేసింది. దానిని మేము కాదనడం లేదు.అయితే నేను అడిగేది రోడ్సు గురించి. రోడ్సు చాల అధ్వాన పరిస్థితుల్లో ఉన్నాయి ఈ వర్షాల వల్ల . దీని వల్ల ట్రాన్స్‌పోర్టు దెబ్బతింటున్నది. కాబట్టి వెంటనే రోడ్లకు మరమ్మతులు జరిపించండి . ఏదో బ్రహ్మాండమైన రోడ్స్ కావాలని అడగడం లేదు . మా అనంతపురం జిల్లాకు ప్రత్యేకంగా కమ్యూనికేషన్ సిస్టమ్ కోసం నాలుగైదు కోట్ల రూపాయాలు కేటాయించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు: అధ్యక్షా, దివాకర్‌రెడ్డిగారికి బాగా గుర్తు ఉండి ఉంటుంది. ఇన్‌పుట్స్ సబ్సిడీ క్రింద 62 కోట్ల రూపాయాలు ఇచ్చి, కర్ణాటక వంటి పొరుగు రాష్ట్రాల్లో మంచి వేరుశనగ విత్తనం కిలోకు రూ.16.50 ఉంటే, అప్పుడు ఇక్కడ అది 15 రూ .లు ఉన్నప్పటికీ, కొని, జిల్లాల్లో ఎలాగైనా సరే ఈ సంవత్సరం మంచి వేరుశనగ దిగుబడి రావాలనే ఉద్దేశ్యంతో , అదనంగా మనుష్యులను పెట్టి, వార్ ఫుటింగ్ మీద వేరే రాష్ట్రాల నుంచి ప్రొక్యూర్ చేసి ఇచ్చాం . ఈ సంవత్సరం అనంతపురం జిల్లాలో వేరుశనగ పంట మంచి దిగుబడిని ఇవ్వబోతున్నది. చాల సంతోషం . కనీసం ఒక మంచి పని అయినా చేశారని చెప్పి దివాకర్‌రెడ్డిగారు అన్నారు. వారు చెప్పిన రోడ్స్ విషయమై నేను డిపార్టుమెంటల్‌గా గ్రాంటుు ఇచ్చి ఆరు, ఏడు జిల్లాల్లో , ఎక్కడయితే రోడ్సు ఈ ఫ్లడ్స్ వల్ల దెబ్బతిన్నాయో, వాటిని సెపరేటగా డీల్ చేస్తాను. తప్పకుండా చర్యలు తీసుకొంటాను అని మీకు హామీ ఇస్తున్నాను.

అదే మాదిరిగా నాగేందర్‌గారు మాట్లాడుతూ, అంతకుముందు చెప్పిన డ్రెయిన్స్, పైప్‌లైన్స్ గురించే చెప్పారు. దాని పైన కూడ యాక్షన్ తీసుకొంటాను. అదే మాదిరిగా రవీంద్రనాథ్‌రెడ్డిగారు మహబూబ్‌నగర్ జిల్లా ఆలంపూర్ లో ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోయాయని, అదే మాదిరిగా చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ, తడిసిన ధాన్యాన్ని ఎవరూ కొనడం లేదని చెప్పారు. నిన్ననే ప్రతిపక్ష సభ్యులు చెప్పారు. పంట దిగుబడి సరిగ్గా రాలేదన్నారు. పోయిన సంవత్సరం మన రాష్ట్రంలో 688 మండలాల్లో తీవ్రమైన కరవు వచ్చినప్పటికీ, అగ్రికల్చరల్ ప్రొడ్యూస్ బ్రహ్మాండంగా వచ్చి, 132 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాల దిగుబడి వచ్చింది . దాంతో ఈ రోజున రైస్‌ను ఎవరూ కొనని పరిస్థితి వచ్చింది. ....

డా. జి .చిన్నారెడ్డి: 132 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచామని చెపుతున్నారు. పోయిన సంవత్సరం మీ టార్గెట్ ఎంత? అది చెప్పకుండా, 132 లక్షల టన్నుల దిగుబడిని మీ అచీవ్‌మెంట్‌గా చెప్పుకుంటే ఎట్లా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఈ సంవత్సరం 688 మండలాల్లో కరవు రాగా, 400 కోట్ల రూపాయలను కరవు సహాయక పనుల్లో ఖర్చు పెట్టి , 132 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాల్ని పండించడం ఒక రికార్డు అని మీకు తెలియచేసుకొంటున్నాను.

మ. 2.10

చిన్నారెడ్డి గారూ, అగ్రికల్చర్‌లో మీరు స్పెషలైజేషను చేశారు. మీరు కూడా అప్రీషియేట్ చేసే పరిస్థితిలో లేరంటే నేనేం చెప్పలేను. ఎక్కడా లేని రికార్డు ప్రొడక్షను వచ్చింది. వాస్తవాన్ని విస్మరించలేరు. ఇవన్నీ ఫిగర్సు.

ఆలంపూరు ఎమ్మెల్యే గారు చెప్పినట్లు ఈ సంవత్సరం మొత్తం అన్ని ఎక్స్‌పోర్ట్సు లిబరలైజు చేయమన్నాం . ఎంతైనా పంపించమన్నాం . ఇంటర్ డిస్ట్రిక్ట్ మూవ్‌మెంటు ఫ్రీ చేయమన్నాం . వేరే రాష్ట్రాలకు చేశాం . కేంద్రంతో కొట్లాడి, 54 లక్షల టన్నుల మొత్తం ప్రొక్యూర్‌మెంటు ఎఫ్‌సిఐ కి ఇచ్చాం. 55 లక్షల టన్నులు ఇప్పటికే అయింది. 5 లక్షల టన్నులు అడిగాము. ఒరిజినల్‌గా 10 లక్షల టన్నులు అడిగాము. ఈ సంవత్సరం బంపర్ క్రాపు వచ్చే అవకాశం ఉంది. అప్పటి నుండి ప్రాబ్లెమ్సు వస్తాయి. ఆ ఉద్దేశంతోనే ఈ ప్రయత్నం చేస్తున్నాము.

అదే మాదిరిగా నేషనల్ కెలామిటీస్ గురించి అడిగేరు. నారమ్ము విషయం అడిగేరు. దేశం అంతా చూస్తే కొత్తగా 11వ ఫైనాన్సు కమిషన్‌లో కొన్ని ప్రతిపాదనలు పెట్టారు. ఈ ప్రతిపాదనల ప్రకారం రాష్ట్రం బేర్ చేయగలిగితే రాష్ట్రం చేస్తుంది. రాష్ట్రం చేయలేకపోతే కేంద్రమూ, రాష్ట్రమూ కలిసి చేస్తాయి. ఇంకా పెద్దగా ఉంటే నేషనల్ కెలామిటీగా డిక్లేర్ చేసి, ఇప్పటికే దీనికి రూ.500 కోట్లు పెట్టారు. అదీ కాకుండా కేంద్ర ప్రభుత్వానికి వచ్చే వనరులులో సర్‌ఛార్జికి ప్రొవిజన్ పెట్టి టాక్సేషన్ పెట్టి, నేషనల్ కెలామిటీస్‌కి పెట్టమన్నారు.

కరువు గురించి చాలా వరకు క్లియర్ చేశాము. ఎక్కడైనా ఉంటే కనుక్కుంటాను. ఈ సంవత్సరం కరువు పనులు పూర్తి అయ్యేలోపున మళ్లీ మనకు వరదలు వచ్చాయి. ఈ పనులకు పోయాము. హౌసులో చూస్తే, అందరూ అడిగేరు డబ్బులు పెంచండని. కరువు గురించి మీరంతా పోరాడేరు. వరదల కోసం డబ్బు అడిగేరు. కాని ఎవరూ కూడా ప్రభుత్వానికి డబ్బు వచ్చే మార్గాలు మాత్రం చెప్పడం లేదు. మీరేం చేస్తారో మాకు అనవసరం, మేము చెప్పిన పనులు మాత్రం చేయాలంటున్నారు. ఈ రెండు విషయాలూ బేరీజు వేసుకుంటే బాగుంటుంది.

సజ్జాద్ గారు మైనారిటీలలో వ్యాపారం చేసుకునే వారికి రూ.10 వేలు లోన్ ఇస్తే బాగుంటుందన్నారు. మైనారిటీ ఫైనాన్సు కార్పొరేషను నుంచి ఎవరైతే పూర్తిగా నష్టపోయారో వారికి ఋణాలు ఇస్తారు. మా నియోజకవర్గాన్ని ఫ్లడ్ ఎఫెక్టెడ్ గా డిక్లేర్ చేయమన్నారు. ఎక్కడైతే వర్షాలు పడ్డాయో అవన్నీ వరద ప్రాంతాలుగా డిక్లేర్ చేశాము. మంత్రి సీతారామ్ గారూ, మీరూ కలిసి బాగా తిరిగేరు. తప్పకుండా చూస్తాము.

అదే మాదిరిగా మూసీ నది " నందనవనం " గురించి నరసింహయ్య గారు అడిగేరు. నందనవనం కట్టడం వల్ల కాదు, ఆ ప్రాంతం అంతా ఇల్లీగల్‌గా కన్‌స్ట్రక్షన్సు వచ్చి, వ్యవసాయం చేసి, ఇళ్లు కట్టడం వల్ల నీరు పోవడం లేదు. దీనిని కూడా ఎక్స్‌పర్టు కమిటీకి రిఫర్ చేసి వారి సజెషన్సు తీసుకుంటాము.

అదే మాదిరిగా వాటర్ పొల్యూషను అన్నారు. ఎక్కడా కలుషితమైన నీరు లేదనే అనుకుంటున్నాము. ఎక్కడైనా ఉంటే చెప్పండి, తప్పకుండా చర్యలు తీసుకోమని ఆదేశాలు ఇస్తాను.

ఆంజనేయులు గారు వారి నియోజకవర్గం ఎల్లారెడ్డిలోని నాగిరెడ్డిపేట్ మండలంలో నిజాంసాగరు బ్యాక్‌వాటర్ వల్ల 5 వేల ఎకరాలు ముంపుకు గురవుతున్నాయని, దానికి శాశ్వత పరిష్కారం చూడాలని కోరారు. దానిని కన్సిడర్ చేస్తాము. ఏ విధంగా చేయాలో ఆ విధంగా ఆదేశాలిస్తాము.

పశ్చిమ గోదావరి జిల్లాలో ఎర్రకాలువ గాని, కొవ్వాడ కాలువ గాని, బాబాజీరావు నియోజకవర్గంలో గాని, తాడేపల్లిగూడెం నియోజకవర్గం, ఉంగుటూరు నియోజకవర్గాలలో ఎర్రకాలువ వచ్చే అవకాశం ఉంది. ట్యాంక్ రిజర్వాయరు కట్టారు గాని, కాలువలు తవ్వితే 30 వేల ఎకరాల అదనపు ఆయకట్టు వచ్చే అవకాశం ఉంది. ఇటువంటి సమస్యలున్నాయి. అదే విధంగా ఎర్రకాలువలో వచ్చే నీరు సముద్రంలోకి పోయే విధంగా కాలువ వెడల్పు చేయడం గాని, రైల్వే ట్రాక్‌కు వెంట్సు కట్టడం గాని -- ఇటువంటి సమస్యలున్నాయి. నిన్ననే స్వయంగా చూశాను. వీటిని తప్పకుండా పరిష్కారం చేస్తాను.

ప్రతి సంవత్సరం కొల్లేరు ముంపుకు గురవుతూవుంది. దానికి తగు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. ముంపుకు గురి కాకుండా చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తోంది.

మీరంతా జిల్లాలకు వెడుతున్నారు. వచ్చి మళ్లీ ఫీడ్‌బ్యాక్ ఇవ్వండి. ఏ విధంగా చేయాలో ఆ విధంగా చేస్తాము.

## ప్రకటన

## కార్య క్రమ సలహా సమితి నిర్ణయము గురించి

MADAM SPEAKER: I am to announce to the House that as per the decision of the Business Advisory Committee, there will be no sitting on Saturday, the 2nd September, 2000.

Now, the House is adjourned to meet again at 8.30 AM on Monday, the 4th September, 2000.

(The House then adjourned at 2-15 PM to meet again at 8.30 AM on Monday, the 4th September, 2000.)

***